www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

మంగళవారం 29 ఏప్రిల్ 2025
సంపుటి :06 సంచిక : 329 , పేజీలు : 12 వెల:రూ.5/-
తెలుగు దినపత్రిక
TELANGANA, ANDHRA PRADESH



## కొత్తగా నియమితులైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు గారిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 28:
కొత్తగా నియమితులైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు గారిని హైదరాబాద్ లోని వారి కార్యాలయంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువా 3 లో..




## ఆనాటి ధరణితో రైతుకు కష్టాలకు.. ఈనాటి భూభారతితో రైతుకు సుఖాలు..

- భూభారతితో రైతులకు భూ భద్రత...
- ఇందిరమ్మ ప్రభుత్వంలో 5 లక్షల 45 వేల భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం..
- గిరిజన ప్రాంతాలలో భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ..
- భూ సమస్యల పరిష్కారానికి రైతుల వద్దకే అధికారులు...
- రాష్ట్రంలోని 28 జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా ఒక్క మండలాన్ని ఎంపిక..
- అశ్వరావుపేట భూ భారతి అవగాహన సదస్సులో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.

అశ్వరావుపేట వెలుతురు ఏప్రిల్ 28:
ఆనాటి ధరణి తో రైతులకు ఏర్పడిన కష్టాలకు ఈనాటి భూభారతితో రైతులకు సుఖాలు చేకూరుతాయని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి చట్టం- 2025 లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట శ్రీశ్రీ ఫంక్షన్ హాల్ నందు సోమవారం నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ గిరిజన ప్రాంతంలో గిరిజనులు గిరిజన ఇతరులు తరతరాలుగా అన్నదమ్ములుగా, అక్క చెల్లెలుగా జీవిస్తున్న ఈ ప్రాంతంలో ఈ మాయదారి ధరణి వచ్చిన వారు శత్రువులుగా చేసుకునే విధంగా ఆనాటి చట్టంలో లుసుగులు కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు, కష్టాలు పడ్డమాట వాస్తవం 2 లో..

## నేను సిఎం అయిన రెండోరోజే గుండెపగిలిన కెసిఆర్



- అక్కసు వెళ్లగక్కేలా కెసిఆర్ ఎల్కతుర్తి ప్రసంగం
- బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు
- ఎమ్మెల్యేలదే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత
- నమ్ముకున్న వారికే పదువులు వస్తాయి
- జానారెడ్డి నివాసంలో సిఎం రేవంత్ చర్చలు

హైదరాబాద్,ఏప్రిల్28( వెలుతురు): తాను సీఎం అయినా రెండో రోజే కేసీఆర్ గుండె పగిలిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో గులాబీ బాస్ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రసంగంలో పసలేదని.. ప్రభుత్వంపై ఆయన అక్కసంతా వెళ్లగక్కారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఎన్ని చెప్పినా.. బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారన్నారు. కేసీఆర్ ప్రసంగంలో స్పష్టతే లేదన్నారు. మా పిల్లలనే అసెంబ్లీలో ఎదుర్కొలేక పోతున్నారని కేసీఆర్ అంటున్నారు.. వాళ్ళు పిల్లలు అని తెలిశాక మరీ అసెంబ్లీకి ఎందుకు పంపిస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. మేం కక్ష సాధింపు చర్యలకు దిగమని.. తాను ఇంకో 20 ఏండ్లు రాజకీయాల్లో ఉంటానని తెలిపారు. కేటీఆర్ కేసు అయినా.. ఫోన్ ట్యాపింగ్ కేసు అయినా చట్టపరంగానే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ మాదిరిగా చట్టానికి వ్యతిరేకంగా కేసులు పెట్టి జైల్లో వేయించమన్నారు. బీఆర్ఎస్ నేతల అరెస్టులపై డిమాండ్లు వస్తున్నాయని.. కానీ 2 లో..

## గ్రూప్-1 స్టేపై టీజీపీఎస్సీ అప్పీల్

హైదరాబాద్,ఏప్రిల్28( వెలుతురు):
గ్రూప్-1 అభ్యర్థుల నియామకంపై హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో అంశంపై టీజీపీఎస్సీ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రూప్-1 పరీక్షపై టీజీపీఎస్సీ అప్పీల్ దాఖలు చేసింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై సవాల్ చేసింది. ఈ పిటిషన్‌పై మంగళవారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరగనుంది. హైకోర్టు ఉత్తర్వులతో తెలంగాణలో 2 లో..

## లోకాయుక్త,ఉపలోకాయుక్తల ప్రమాణం

- రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్



2 లో..



## పెయింటింగ్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన సిఎం రేవంత్

హైదరాబాద్ ,ఏప్రిల్28( వెలుతురు):
హైదరాబాద్ కావూరి హిల్స్ లో చిత్రకారుడు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెయింటింగ్ ఎగ్జిబిషన్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మాదాపూర్ ఆర్ట్ గ్యాలరీలో చిత్రకారుడు నవీన్ రెడ్డి గీసిన చిత్రాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. మే 4వ తేదీ వరకు ఈ చిత్ర ప్రదర్శన సాగుతుందని నిర్వాహకులు తెలిపారు. కృష్ణతత్తంపై నవీన్ రెడ్డి వేసిన చిత్రాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యూఎస్ కాన్సుల్ జనరల్ జెనిఫర్, మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ సభ అట్టర్ ఫ్లాప్

- కేసీఆర్ స్పీచ్ కొండంత రాగం తోసి, దిక్కు మాలిన పాట పాడినట్టుగా ఉంది
- తెలంగాణ ప్రజలు కేసీఆర్ మాటలు నమ్మే పరిస్థితుల్లో లేరు
- కేంద్ర నిధులపై కేసీఆర్ చర్చకొస్తారా..?
- గాడిదకు గడ్డి వేసి బర్రెలకు పాలు పిండినట్టుగా ఉంది కేసీఆర్ వ్యవహారం
- అధికారం కోల్పోయిన తరువాత కేసీఆర్ కు మావోయిస్ట్ లు గుర్తొచ్చారా..?
- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 28:
ఎల్కతుర్తిలో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ కొండంత రాగం తీసి దిక్కుమాలిన పాట పాడినట్లుగా ఉంది. రూ.150కోట్లు ఖర్చు పెట్టి, కేసిఆర్ గారు నెలరోజులుగా ఫామ్ హౌజులో జిల్లాల వారీగా బీఆర్ఎస్ నేతలతో మీటింగులు పెట్టి అదేపనిగా కసరత్తు చేస్తే లక్ష మంది కూడా రాకపోవడంతో బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్ అయింది. ఈ సభతో తేలిపోయింది ఇక తెలంగాణలో బీఆర్ఎస్ కథ ఒడిశిన ముచ్చటే అని. ఇలాంటివి వంద సభలు పెట్టినా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జనం బీఆర్ఎస్ కు ఓటు వేయరని ఎల్కతుర్తి సభతో ఎరుకవుతోంది. తెలంగాణకు కేంద్రంలోని మోదీజీ సర్కారు ఏమీ ఇవ్వలేదని ప్రతి సందర్భంలో మాట్లాడడం బీఆర్ఎస్, కాంగ్రెస్ ముఖ్య నేతలకు ఫ్యాషనై పోయింది. 2 లో..

## సిఎస్‌గా రామకృష్ణారావు నియామకం

- సిఎం రేవంత్‌ను కలిసిన కొత్త సిఎస్
- హెచ్ఆర్‌డి వైస్ ఛైర్‌పర్సన్‌గా శాంతికుమారి



హైదరాబాద్, ఏప్రిల్28(వెలుతురు):
తెలంగాణ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావును నియమించింది. 2 లో..

## పద్మభూష్ణ అందుకున్న బాలకృష్ణ

- రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా స్వీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్28 ( వెలుతురు):



ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పద్మ భూషణ్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనకు 2 లో..

## బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్

- ఎక్కడా కానరాని మహిళలు
- కెసిఆర్ వ్యాఖ్యలపై చర్చకు సిద్ధం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

2 లో..


హైదరాబాద్, ఏప్రిల్28 (వెలుతురు):
బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని.. తెలంగాణ ఫస్ట్ అండ్ చివరి విలన్ కేసీఆర్ అని టీపీసీసీ



## కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట

- నలుగురు ముష్కరులు నక్కిన స్థావరాల గుర్తింపు
- దొరికినట్లే దొరికి తప్పించుకుంటున్న ఉగ్రవాదులు
- ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలు లేపేస్తున్న పాక్

శ్రీనగర్,ఏప్రిల్28( వెలుతురు):
ఓ వైపు పహల్గాం ఉగ్రవాదుల కోసం భద్రతా దళాల వేట ముమ్మరంగా సాగుతోంది. మరోవైపు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలను, పాక్ తరలిస్తోందని సమాచారం అందుతోంది. ఇక పహల్గామ్ నిందితుల్లో ఇప్పటికే ఆ నలుగురి లొకేషన్లను నాలుగుసార్లు ట్రాక్ చేయగా.. వారు త్రుటిలో తప్పించుకొన్నారు. ఒకసారి భద్రతా దళాలు.. ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కూడా చోటుచేసుకొన్నాయి. దక్షిణ కశ్మీర్లోని అడవుల్లో దళాలు పలు సందర్భాల్లో వారికి అత్యంత దగ్గరగా వచ్చాయని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక పేర్కొంది. ముఖ్యంగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ఎప్పటికప్పుడు వారి లొకేషన్లను గుర్తిస్తున్నారు. వారు మా కనుచూపు మేరలోకి వచ్చినా.. కాల్పులు జరిపి తప్పించుకొంటున్నారు. ఇక్కడ అడవులు అత్యంత చిక్కగా ఉన్నాయి. మనకు కనిపిస్తున్నా.. ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. వారిని పట్టుకొని తీరతాం. కొన్ని రోజులు మాత్రమే మిగిలిఉందని ఓ సైనిక అధికారి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులను తొలుత అనంతనాగ్‌లోని పహల్గాం తెహస్లీ వద్ద గుర్తించారు. కానీ, దళాలు అక్కడికి చేరేలోపు వారు చిక్కటి అడవుల్లోకి పారిపోయారు. ఆ తర్వాత కుల్గాం అడవుల్లో వారి కదలికలు కనిపించాయి. అక్కడికి చేరుకొన్న భద్రతా దళాలపై కాల్పులు జరిపి పారిపోయారు. అనంతరం తిరిగి త్రాల్ కొండల్లో వారు ఉన్నట్లు- 8 లో..



## ఐటి గురించి మాట్లాడితే ఆశ్చర్య పోయారు

- ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటర్స్ రాబోతున్నాయి
- విల్ కాలేజీ క్యాంపస్‌లో చంద్రబాబు ప్రసంగం

అమరావతి,ఏప్రిల్28( వెలుతురు):
తాను ఐటి గురించి మాట్లాడితే అంతా ఆశ్చర్య పోయారని, ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటర్స్ రాబోతున్నాయని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. హైదరాబాద్‌లో 14 నెలల్లోనే గతంలో హైటెక్ సిటీ పూర్తి చేసినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. భవిష్యత్ అంతా ఐటీదేనని అప్పట్లో తల్లిదండ్రులకు పిలుపునిచ్చామని చెప్పారు. స్టార్టప్ కంపెనీల కోసం వి-లాంచ్ పాడ్ 2025ని చంద్రబాబు ఆవిష్కరించారు. అమరావతిలోని విట్ వర్సిటీలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. 'ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు ఉంటారు. అందులో అగ్రస్థానంలో తెలుగువారు ఉంటారన్నారు. మే 2న ప్రధానమంత్రి మోదీ అమరావతికి వస్తున్నారు. ప్రధాని చేతుల మీదుగా అమరావతి పునఃప్రారంభం కాబోతోంది. అప్పట్లో ఐటీని 8 లో..



(మొదటి పేజీ తరువాయి..)

## ఆనాటి ధరణితో రైతుకు కష్టాలకు.. ఈనాటి భూభారతితో రైతుకు సుఖాలు..

అన్నారు. దానివల్ల గత ఎన్నికల్లో ఆనాటి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణమే ప్రజల సమస్యల పరిష్కారానికి, పేదవాడి కన్నీరు తుడిచే విధంగా ప్రజలందరికీ ఉపయోగపడే నిజమైన చట్టాన్ని ఈ భూభారతిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతులమీదుగా ప్రజలకు అంకితం చేసామన్నారు. గత ప్రభుత్వం అర్ధరాత్రి దొరవారి కుటుంబ సభ్యులు మరియు అనుచరులకు ఉపయోగపడే విధంగా ధరణి చట్టాన్ని రూపొందిస్తే ఈనాటి ఇందిరమ్మ ప్రభుత్వం తరతరాలుగా తాతలు, ముత్తాతలు నుంచి ఏ భూమి నైతే సాగు చేసుకుంటూ ఉన్న భూమి ధరణి కారణంగా పాసుబుక్ లో నమోదు కాకపోతే కార్డు కార్డులో ఎక్కించండి అంటూ అధికారుల చుట్టూ తిరిగిన ఆనాటి ధరణిలో అవకాశం కల్పించలేదని, ఈనాటి భూభారతిలో సామాన్య రైతులకు అటువంటి ఇబ్బందులు లేకుండా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగానే ఎమ్మార్వో, ఆర్డీవో, అడిషనల్ కలెక్టర్, కలెక్టర్ మరియు సీసీఎల్ఏ స్థాయిల్లో పరిష్కరించడానికి అవకాశం కల్పించామన్నారు. రైతు బంధు కోసం ఆనాటి ప్రభుత్వం 2020 నా ధరణి చట్టం తీసుకువచ్చి భూమి కొనుక్కొని ఆ భూమి రిజిస్ట్రేషన్ చేస్తే మరికొన్ని డబ్బులు ఖర్చు చేసి మీరందరూ ఆన్లైన్లో అప్లై చేసుకుంటే తప్పకుండా వాళ్లకి పట్టా ఇస్తామని ఆనాటి ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది కానీ దరఖాస్తు చేసుకున్న 9 లక్షల 26 వేల మంది రైతులు దరఖాస్తులకు ఎటువంటి పరిష్కారం చూపలేదు అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 5,లక్షల 45 వేల దరఖాస్తులను పరిష్కారం చేసాం అన్నారు . భూ సమస్యల కోసం రైతులు అధికారుల చుట్టూ తిరగనవసరం లేకుండా తాసిల్దార్లు ప్రతి గ్రామంలో రెవెన్యూ సభలు నిర్వహించడం ద్వారా దరఖాస్తులను సేకరించి వాటి పరిష్కరిస్తామన్నారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా నాలుగు మండలాల్లో వచ్చిన దరఖాస్తులను జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి పరిష్కారాలు చూపుతామన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా మే రెండవ తేదీ నుండి హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 15 నాటికి పరిష్కరిస్తామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుజాతనగర్ మండలంను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. గిరిజన ప్రాంతంలో 170 చట్టం వలన తరతరాలుగా కొన్ని ఇబ్బందులు ఉన్నమాట వాస్తవం అన్నారు. గిరిజన ప్రాంతంలో భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. పోయే కొద్ది రోజుల్లోనే ఆ కమిటీ గిరిజన ప్రాంతాల్లో భూ సమస్యల శాశ్వత పరిష్కారం చూపుతుందన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గంలో 911, 152 సర్వే నెంబర్లు లో ఇబ్బందులు ఉన్నాయని గత రివ్యూ మీటింగ్ లో స్థానిక శాసనసభ్యులు తమ దృష్టికి తీసుకొచ్చారని, వాటిని పరిష్కరించామని, అవి త్వరలోనే ప్రజలకు అందుతాయని మంత్రి తెలిపారు. గతంలో భూ సర్వే చేయాలంటే మూడు నుంచి నాలుగు నెలలు పట్టేదని, రైతులకు ఇబ్బంది తప్పకుండా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ట్రైనింగ్ ఇచ్చిన ప్రైవేట్ లైసెన్సు గల సర్వేయర్లను తీసుకుని అతి త్వరలోనే రాష్ట్రంలో భూ సర్వే చేపడతామన్నారు. గత ప్రభుత్వం వారి స్వప్రయోజన కోసం వీఆర్ఏ,వీఆర్వో వ్యవస్థను రద్దు చేసిందని, వారిలో అర్హులైన వారిని ఎంపిక చేసి రాష్ట్రవ్యాప్తంగా 10956 రెవెన్యూ గ్రామాలలో ఈ ఇందిరమ్మ ప్రభుత్వం రైతులకు అందుబాటులో ఉండే విధంగా రెవెన్యూ అధికారులను నియమిస్తుందని అన్నారు. ఒక చట్టాన్ని చేస్తే ప్రభుత్వం ఆ రాష్ట్రంలోనే ఉండే ప్రజలు ఆ చట్టాన్ని చూసి ఆనందపడి సంతోషించాలని, ఆ విధంగా ప్రజలు మెచ్చే, నచ్చే చట్టం భూభారతి అన్నారు. ధరణి లాంటి చట్టాల వల్ల ఏ పాపము పుణ్యమో తెలియని సామాన్య రైతన్నలకు కొద్దికొద్దిగా భూములు ఉన్న రైతులు ఎంతో అభద్రత కలిగి నిద్రలేని రాత్రులు ఎన్ని కష్టాలు అనుభవించారు ప్రత్యక్షంగా ఇక్కడ ఉన్న రైతులే చెప్పారు అన్నారు. ఈనాటి ప్రభుత్వం రూపొందించిన భూభారతి చట్టం ద్వారా రైతులందరికీ పూర్తి భద్రత కల్పిస్తున్నామన్నారు.

## గ్రూప్-1 స్టేపై టీజీపీఎస్సీ అప్పీల్

గ్రూప్ 1న నియామకాలు సందిగ్ధంలో పడ్డాయి. గ్రూప్1 పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. 19మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఒక నిరుద్యోగ అభ్యర్థి పరీక్షల్లో అక్రమాలపై హైకోర్టును ఆశ్రయించారు. రెండు సెంటర్లలో పరీక్షలు రాసిన వారే ఎక్కువగా ఎంపిక కావడంపై 20మంది అభ్యర్థులు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ గ్రూప్ 1 పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు అర్హత సాధించిన అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరపాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఆదేశించింది. వారికి నియామక పత్రాలను మాత్రం తుది తీర్పు తర్వాత అందించాలని ఆదేశించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై టీ-జీపీఎస్సీ ఈ నిర్ణయం తీసుకుంది.

## లోకాయుక్త,ఉపలోకాయుక్తల ప్రమాణం

హైదరాబాద్,ఏప్రిల్28( వెలుతురు):

హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో లోకాయుక్త , ఉపలోకాయుక్తల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. లోకాయుక్తగా జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి , ఉపలోకాయుక్తగా బి.ఎస్.జగ్జీవన్ కుమార్ సోమవారం నాడు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ముఖ్యమైన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , పలువురు ప్రముఖులు హాజరయ్యారు.జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి ,బి.ఎస్.జగ్జీవన్ కుమార్లు తమ విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తిస్తూ, రాష్ట్రంలో అవినీతిని నిరోధించడానికి కృషి చేస్తారని ఈ సందర్భంగా హాజరైన వారు ఆశాభావం వ్యక్తం చేశారు. వీరి నియామకం రాష్ట్ర పాలనలో మరింత పారదర్శకత , జవాబుదారీతనాన్ని పెంచుతుందని భావిస్తున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంలో ఒక ముఖ్యమైన ఘట్టంగా పరిగణించబ డుతోంది. లోకాయుక్త , ఉపలోకాయుక్తల నియామకంతో ప్రజలు తమ సమస్యలను, అవినీతికి సంబంధించిన ఫిర్యాదులను నిష్పక్షపాతంగా విచారించే ఒక ఉన్నత స్థాయి వేదికను ఆశించవచ్చు.

## సిఎస్‌గా రామకృష్ణారావు నియామకం

ప్రస్తుత సీఎస్ శాంతికుమారి ఈ నెల 30 పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కొత్త సీఎస్ నియామకంపై గత కొంత కాలంగా ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేసింది. సీనియారిటీ- జాబితా ప్రకారం.. రామకృష్ణారావుతోపాటు-ఆరుగురు అధికారులు రేసులో నిలిచారు. వారందరి పేర్లను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం సమర్థత, అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రామకృష్ణారావును సీఎస్‌గా నియమించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆయనను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ క్రమంలో రామకృష్ణారావు సోమవారం సిఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సిఎం ఆయనను అభినందించారు. ఇదిలావుంటే పదవీవిరమణ చేస్తున్న సీఎస్ శాంతి కుమారికి కీలక బాధ్యత అప్పగించారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సం(ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ) వైస్ ఛైర్‌పర్సన్ గా శాంతి కుమారి పేరును ప్రభుత్వం ప్రకటించింది. సీఎస్ పదవి విరమణ తర్వాత.. ఆమె ఈ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించింది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది.

## పద్మభూష్ణ అందుకున్న బాలకృష్ణ

పురస్కారం అందజేశారు. రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల వేడుక జరిగింది. గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలు ప్రకటించిన సంగతి తెలిసిందే.2025 సంవత్సరానికి గాను పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. సోమవారం పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అట్టహాసంగా జరిగింది. భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా పలు రంగాల్లో విశేష కృషిని అందించిన కళాకారులు అవార్డులను అందుకున్నారు.ఈ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమ నుండి హీరో నందమూరి బాలకృష్ణకి కేంద్రం పద్మ భూషణ్ అవార్డును అందుకున్నారు. తెలుగుదనం ఉట్టిపడేలా పంచె కట్టులో బాలకృష్ణ'పద్మ' అవార్డుల ప్రదానోత్సవానికి హాజరయ్యారు. దిల్లీలోని మాన్‌సింగ్ రోడ్డు నుంచి రాష్ట్రపతి భవన్‌కు కుటుంబంతో కలిసి ఆయన బయలుదేరిన దృశ్యాలు నెట్టింట వైరల్ అయ్యాయి. తండ్రి అడుగు జాడల్లో ప్రయాణించి నటుడిగా ప్రశంసలు దక్కించుకున్నారు బాలకృష్ణ. గతేడాది 50 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. పౌరాణికం, జానపదం, సాంఘికం, సైన్స్ ఫిక్షన్, బయోపిక్.. ఇలా అన్ని జానర్లను టచ్ చేసిన ఏ-కై-క అగ్ర నటు-డిగా ఆయన తెలుగు ప్రేక్షకుల మది దోచుకున్నారు. క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్‌గా ఎంతో మందికి ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఆయనకు 'పద్మభూషణ్' పురస్కారాన్ని ప్రకటించింది.

# నేను సీఎం అయిన రెండోరోజే గుండెపగిలిన కెసిఆర్

చట్టప్రకారమే నడుచుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర పథకాల ప్లానింగ్ కే సరిపోయిందని.. ఇకపై పథకాల గ్రౌండింగ్ పై ఫోకస్ పెడతామని చెప్పారు. కేసీఆర్ మాదిరిగా లాంఛింగ్.. క్లోజింగ్ స్కీములు ఉండవని.. ఏదైనా ఒక పథకం ప్రారంభిస్తే అర్హులకు అందేవరకు పని చేస్తానని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పింది చేస్తాడు అనే నమ్మకం కలిగేలా పని చేస్తానని పేర్కొన్నారు. ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేసీఆర్ ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ప్రసంగం అక్కసుతో కూడుకున్నదని ఆరోపించారు.'కేసీఆర్ ఖజానాను ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారు. భారాసను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారు. ఆయన ప్రసంగంలో స్పష్టత లేదు. రాహుల్‌గాంధీకి, నాకు గ్యాప్ ఉందనడం అవాస్తవం. రాహుల్‌కు, నాకు ఉన్న అనుబంధం ప్రపంచానికి చెప్పనవసరం లేదు. అవసరాలను బట్టి కేసీఆర్, మోదీ మాటలు మారుస్తున్నారు. దేశానికి ఇందిరాగాంధీ లాంటి ప్రధాని కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి. ఎమ్మెల్యేలు వెళ్తేనే.. ప్రజల్లోకి పథకాలు వెళ్తాయి. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయి. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని రేవంత్ హెచ్చరించారు. కేసీఆర్ సభకు అవసరమైనన్ని బస్సులు సమకూర్చినప్పటికీ, గతంలో ఖమ్మంలో రాహుల్ గాంధీ సభకు బస్సులు ఇవ్వకపోవడం మోసపూరిత చర్య అని మండిపడ్డారు.ఫోన్ ట్యాపింగ్ కేసుల గురించి రేవంత్ మాట్లాడుతూ.. చట్టం మేరకే చర్యలు తీసుకుంటామని, కేసీఆర్ లాగా నేను చట్టాన్ని అతిక్రమించను అని ఆయన అన్నారు. కేటీఆర్ మీద ఉన్న కేసులు కూడా చట్ట ప్రకారమే సాగిస్తామని స్పష్టం చేశారు. కాగా, అసెంబ్లీ సమావేశాల్లో తాను చేసిన వ్యాఖ్యలే కేసీఆర్ సభలో పునరావృతం చేశారని విమర్శించారు. కొంత మంది అధికారుల పని తీరు తెలిసినా, అవసరంగా ఉన్న కారణంగా వారి సేవలను కొనసాగించాల్సి వస్తోందన్నారు. కలెక్టర్ల మార్పు వేరే విషయమని, అవసరమైన మార్పులు చేసుకుంటామని వివరించారు. నన్ను నమ్ముకున్న వారిని నేను ఎప్పటికీ మర్చిపోనని, నన్ను నమ్మిన వారిలో ఒకరైన దయాకర్‌కు ఎమ్మెల్సీ పదవి వచ్చిందని చెప్పారు. ఓపికగా ఉన్న వారికే తన నుండి బాధ్యతలు వస్తాయని, బయటకి వెళ్లి విమర్శలు చేస్తే తనపై బాధ్యత ఉండదని అన్నారు. ఈ సందర్భంగా మావోయిస్టుల అంశంపై జానారెడ్డితో చర్చ జరిగినట్లు చెప్పారు. గతంలో మావోయిస్టులతో చర్చలు నిర్వహించిన అనుభవం జానారెడ్డి, కేకేలకు దగ్గర ఉందని, ఇప్పుడు కూడా అదే విధంగా వ్యవహరించేందుకు అధిష్టానం నిర్ణయాన్ని ఎదురుచూస్తున్నామని వెల్లడించారు. పార్టీ హైకమాండ్ కు సమాచారం ఇచ్చి, పీస్ కమిటీ రిక్వెస్ట్ పంపిస్తామని తెలిపారు. జానారెడ్డితో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. మావోయిస్టులతో చర్చల కోసం శాంతి కమిటీ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా సీఎం అన్నారు. మావోయిస్టుల అంశంపై జానారెడ్డి, కే కేశవరావు పార్టీలో చర్చిస్తారని తెలిపారు.

# కేసీఆర్ సభ అట్టర్ ఫ్లాప్

- మావోయిస్ట్ లను వెనకేసుకు రావడం సరైన పద్ధతా..?
- ఓటు బ్యాంకు కోసమే కేసీఆర్ కు మావోయిస్ట్ లు గుర్తొచ్చారా..?
- కేసీఆర్ హాయంలో ఎన్కౌంటర్స్ జరగలేదా..?
- మావోయిస్ట్ లను సమర్థించడం అంటే సమాజం ఒప్పుకోదు
- మళ్ళీ అధికారంలోకి వస్తామని కేసీఆర్ పగటి కలలు కంటున్నారు
- కేసీఆర్ మోడల్ దోపిడి మోడల్, నియంతృత్వ మోడల్, నిర్బంధ మోడల్, అవినీతి మోడల్, కుటుంబ మోడల్, ఫెయిల్యూర్ మోడల్.
- తెలంగాణలో కుటుంబ పాలనలను చూసి ప్రజలు అసహించుకుంటున్నారు
- 10 ఏళ్లలో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి, నాశనం చేశారు
- కాళేశ్వరం పేరుతో దోపిడీ జరిగింది, ఆర్థిక విధ్వంసం జరిగింది
- ఆది ఎత్తిపోతల ప్రాజెక్ట్ కాదు, తిప్పి పోతల ప్రాజెక్ట్
- కాళేశ్వరంపై NDSA ఇచ్చిన రిపోర్ట్ పై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు
- కాళేశ్వరం లొకేషన్ మార్పు బ్లెండర్ మిస్టేక్ అని NDSA స్పష్టంగా చెబుతుంది
- కేసీఆర్ చేసిన ఆర్థిక విధ్వంసంతో అప్పులు పెరిగి రాష్ట్ర ప్రజలపై గుది బండగా మారింది
- బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీకి తోక పార్టీగా పనిచేస్తోంది
- చెన్నై వేదికగా కాంగ్రెస్, బీఆర్ఎస్ కు చీకటి ఒప్పందం కుదిరింది
- కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే అన్న దానికి నిన్నటి సభ తేట తెల్లం చేసింది
- కేసీఆర్ అక్రమాలు సీబీఐ కి అప్పజెప్పాలని డిమాండ్ చేస్తున్నాం
- కాంగ్రెస్ కు వెన్నంటే ఉండి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నది
- మావోయిస్ట్ ల గురించి కాంగ్రెస్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉంది
- మావోయిస్టులను అనేక సార్లు, అనేక విధాలుగా ఎన్కౌంటర్ చేసి చంపిన చరిత్ర కాంగ్రెస్ కుంది
- కేసిఆర్ వల్లే తెలంగాణ తెర్లయింది. తెలంగాణ విధ్వంసంలో మొదటి విలన్ బీఆర్ఎస్.

తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదని కేసిఆర్ మాట్లాడారు. మరి బీబీనగర్ ఏయిమ్స్ ఇచ్చింది కేంద్రంలోని మోదీ సర్కారు కాదా. రాష్ట్రంలోని నేషనల్ హైవేస్, రైల్వేల అభివృద్ధి, రీజినల్ రింగ్ రోడ్డు వంటి అభివృద్ధి కార్యక్రమాలు కేసిఆర్ గారికి కనిపిస్తలేవా. 11 ఏళ్ల మోదీ సర్కారు తెలంగాణకు ఏడాదికి లక్ష కోట్ల చొప్పున ఇప్పటి వరకు 11 లక్షల కోట్ల అభివృద్ధి పనులు, నిధులు ఇచ్చింది.

ఎల్కతుర్తి సభలో కేసిఆర్ గారు చెప్పిన ... గాడిదకు గడ్డి వేసి బర్రెకు పాలు పిండితే ఎట్లా సామెతను ఆయనకే గుర్తు చేస్తున్న. రాష్ట్రంలో బిజెపికి అధికారం కట్టబెడితే తెలంగాణను అభివృద్ధి చేసి చూపిస్తాం. మరి గాడిదలకు గడ్డి వేసి బర్రెను పాలు ఇవ్వాలనడం ఏంటి కేసిఆర్ గారు. ఈ విషయం ప్రజలకు బాగా అర్థమైంది కానీ, మీకే అర్థం కావడం లేదు.

ఛత్తీస్ గఢ్ లో మావోయిస్టులు చేసిన దశాబ్దాలుగా హింసకు పాల్పడుతున్నారు. కేసిఆర్ హయాంలో కూడా తెలంగాణలో ఎన్ కౌంటర్లు జరిగాయి. ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదు. తుపాకి గొట్టం ద్వారానే రాజ్యాధికారం అనే నినాదంతో సమాంతర ప్రభుత్వాలను నడుపుతాము, ఎన్నికైన ప్రభుత్వాలను పడగొడతామనే మావోయిస్టుల సిద్దాంతాన్ని ప్రజాస్వామిక వాదులు ఎవరూ హర్షించరు. ఒక మాజీ ముఖ్యమంత్రిగా మీరు మావోయిస్టులకు ఇవ్వాల్సిన పిలుపు ఏమిటంటే హింసను విడనాడి జనజీవన స్రవంతిలో కలిసిపొమ్మని.

మావోయిస్టులతో చర్చలు జరపాలని సూచిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2004లో కాంగ్రెసు సర్కారులో బీఆర్ఎస్ భాగస్వామిగా ఉన్నపుడు మావోయిస్టులతో చర్చలు జరిగాయి కదా, ఏమైంది మరి ఆ తర్వాత మావోయిస్టులు ఎందుకు ఆయుధాలను విడనాడి ప్రజాస్వామిక పంథాకు మారలేదు. మావోయిస్టులకు అసలు ప్రజాస్వామ్యంపై నమ్మకమే లేదు. పదేళ్లు సీఎంగా పనిచేసిన కేసిఆర్ గారు, మావోయిస్టులతో ఎందుకని చర్చలు జరపలేదు. అపుడు గుర్తుకు రాలేదా, అధికారం పోయాక ఇపుడే గుర్తుకు వచ్చిందా.

తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని కేసిఆర్ పగటి కలలు కంటున్నారు. బీఆర్ఎస్ తొమ్మిదన్నరేళ్ల పాలనలో అమలు చేసిన మోడల్ పూర్తిగా ఫెయిల్యూరు మోడల్. అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడింది. బీఆర్ఎస్ టెస్టెడ్ వెపన్. అది పనిచేయదని జనం నిర్ధారించుకున్నారు. ఇక మళ్లీ తెలంగాణ జనం బీఆర్ఎస్ కు ఓటేసి తమ జీవితాలను దుర్భరం చేసే తప్పిదానికి పాల్పడరు. బీఆర్ఎస్ మోడల్ విధ్వంసక మోడల్, బీఆర్ఎస్ ది దోపిడీ మోడల్. అవినీతి, అరాచకం, అప్రజాస్వామికం, నిర్భంధం, నియంతృత్వం, ఏకపక్షం, కుటుంబ పాలన వంటి ధోరణులను జనం సహించరని 2023 అసెంబ్లీ, 2024 లోకసభ ఎన్నికల్లో రుజువైంది. తెలంగాణలో కుటుంబ పాలనకు జనం ఘోరీ కట్టారు. ఇక ఆ కుటుంబ పార్టీకి కాలం చెల్లినట్టే.

తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అప్పుల ఊబిలో కూరుకుపోయింది. రెవెన్యూ మిగులు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత కేసిఆర్ దే. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నపుడున్న అప్పు రూ.73వేల కోట్లు అయితే, తొమ్మిదిన్నరేళ్ల తర్వాత బీఆర్ఎస్ అసమర్థ పాలనతో రుణాలు రూ.ఎనిమిది లక్షల కోట్లను దాటింది. రూ.లక్ష కోట్లకు పైగా అప్పు చేసిన కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ పిల్లరు కుంగి పోయింది. మేడిగడ్డతో పాటు సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు యదాతథంగా పనికిరావని తాజాగా NDSA నివేదిక ఇచ్చింది. అంటే రూ.లక్ష కోట్లు ఖర్చు చేసినా ఎలాంటి ప్రయోజనం లేకపోవడమనేది ముమ్మాటికీ ఆర్థిక నేరమే. మరి ఇంతటి తప్పిదంపై కేసిఆర్ ఎల్కతుర్తి సభలో ఎందుకని మాట్లాడలేదు. దీనిపై కేసిఆర్ తెలంగాణ ప్రజలకు సంజాయిషీ ఇవ్వాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.లక్ష కోట్లు ఖర్చు పెడితే, అందులో కాస్ట్ బెనిఫిట్ రేషియో ఆశాజనకంగా లేదని, అసలు ఇది ఎత్తిపోతల పథకం కాదు, తిప్పిపోతల పథకం అంటూ మొదట్లోనే నిపుణులు విమర్శించారు. ఇక రూ.45 వేల కోట్ల వ్యయంతో చేపట్టిన మిషన్ భగీరథ ప్రాజెక్టు కూడా కాస్ట్ బెనిఫిట్ రేషియో లేదు. మిషన్ భగీరథ నీళ్లను ప్రజలు తాగడానికి వాడడం లేదు. మరి ఈ ప్రాజెక్టులు సాధించిన విజయాలేంటో కేసిఆర్ కే తెలియాలి.

మిషన్ భగీరథ ప్రాజెక్టు లేకముందు ప్రజలు మంచినీళ్లే తాగలేదన్నట్టుగా కేసిఆర్ బీరాలు పలికడం ఆయన అజ్ఞానానికి నిదర్శనం. ఇలా బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ల పాలనలో కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు వంటి వివిధ కార్పోరేషన్ల పేరుమీద తీసుకున్న రుణాల వల్ల రాష్ట్రం నేడు అప్పుల ఊబిలో కూరుకుపోయింది. 10 శాతానికి మించి వడ్డీ రేట్లతో బీఆర్ఎస్ పాలనలో చేసిన అప్పులు అన్నీ కలిపి మొత్తం రూ.8,19,151 కోట్లు. తెలంగాణను అప్పుల్లో ముంచిన పాపంలో మొదటి విలన్ బీఆర్ఎస్.

ధరణి పోర్టల్ వంటి అరాచక విధానం ద్వారా లక్షలాది ప్రభుత్వం ఎకరాలను కాజేసిన దోపిడీ పాలన బీఆర్ఎస్ ది. బీఆర్ఎస్ రెండో దఫా పాలనలో లక్ష రూపాయల రుణమాఫీ చేయలేక ఎగ్గొట్టిన రైతు ద్రోహి కేసిఆర్. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలన తెలంగాణ ప్రజలకు ఓ పీడకల. అలాంటి అవినీతి, అరాచక, అప్రజాస్వామిక, నిర్భంధ, నియంతృత్వ, ఏకపక్ష, కుటుంబ పాలనను తెలంగాణ ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ కోరుకోరు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ కు డిపాజిట్లు గల్లంతు అయ్యాయి. ఆ దుస్థితి నుంచి బీఆర్ఎస్ కోలుకోవడం సాధ్యమయ్యే పని కాదు. బీఆర్ఎస్ క్రమేణ కాలగర్భంలో కలిసిపోవడం ఖాయం. లోకసభ ఎన్నికల్లో బిజెపికి ఎనిమిది సీట్లు ఇచ్చిన తెలంగాణ ప్రజలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కట్టబెట్టడం ఖాయం. పదేళ్లు బీఆర్ఎస్ ను చూసారు. మార్పు తెస్తామంటే నమ్మి కాంగ్రెసుకు మరో అవకాశం ఇచ్చి మోసపోయిన తెలంగాణ ప్రజలు వచ్చే సారి మాత్రం ప్రలోభాలకు, మాయ మాటలకు లొంగకుండా కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు గట్టి గుణపాఠం చెబుతారు. బిజెపికి అవకాశమిస్తారు.

రేవంత్ రెడ్డి సర్కారు పడగొట్టబోమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్లు అధికారంలో ఉండాలని కోరుకుంటామంటూ ఎల్కతుర్తి సభలో కేసిఆర్ చేసిన ప్రకటన వెనక మతలబు వేరే ఉందనిపిస్తోంది. కేసిఆర్ హయాంలో జరిగిన అవినీతిపై విచారణలు జరపకుంటా రేవంత్ సర్కారు రక్షణగా నిలుస్తుంది. అందుకు ప్రతిగా కాంగ్రెస్ సర్కారుకు కేసిఆర్ కొమ్ము కాస్తారు. అందుకే గ్రాడ్యుయేట్స్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ చేయకుండా కాంగ్రెస్ కు పరోక్షంగా మద్దతు ఇచ్చింది. తాజాగా హైదరాబాద్ లోకల్ బాడీ కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎం.ఐ.ఎం.కు కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్దతుగా నిలిచాయి. ఈ దోస్తానా వల్లే కేసిఆర్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి, అక్రమాలపై కాంగ్రెస్ సర్కారు చూసిచూడనట్టుగా వ్యవహరిస్తోంది. ఇది ఈ రెండు పార్టీల మధ్య ఉన్న మ్యాచ్ ఫిక్సింగ్. చెన్నయ్ వేదికగా జరిగిన ఒప్పందం. బీఆర్ఎస్ పాలనలో 11 శాతం వడ్డీ రేటుకు కూడా రుణాలు తీసుకున్న సందర్భాలు ఉన్నాయని 2024 డిసెంబరులో జరిగిన అసెంబ్లీ సెషన్సులో సీఎం రేవంత్ రెడ్డి గారే చెప్పారు. మరి ఇంత భారీ వడ్డీ రేట్లతో అప్పులు చేస్తే వేరే దేశాల్లో అయితే ఉరి తీసేవారని కూడా సీఎం రేవంత్ రెడ్డి గారు కామెంట్ చేసారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉండగా కూడా పిసిసి చీఫ్ గా రేవంత్ రెడ్డి గారు భారీ వడ్డీ రేట్లతో బీఆర్ఎస్ సర్కారు అప్పులు చేయడం వెనక ఉన్న అసలు మతలబు అవినీతి అని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ ముఖ్యనేతలు చేసిన అవినీతిని కక్కించి, ఆ నిధులతో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని మాట్లాడారు. రాహుల్ గాంధీ గారితోనూ మాట్లాడించారు. మరి బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి పేరుతో జరిగిన ఆర్థిక విధ్వంసంలో అవినీతి పాలు ఎంతో కాంగ్రెస్ సర్కారు నిగ్గు తేల్చలేకపోయింది. బీఆర్ఎస్ ఆర్థిక తప్పిదాలను కాంగ్రెస్ సర్కారు కొమ్ముకాయడం వెనక వేరే మతలబు ఉందని, ఏదో సెటిల్మెంట్లు జరుగుతున్నట్టు అనుమానాలున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. కేసిఆర్ ప్రభుత్వ హాయంలో జరిగిన అక్రమాలకు ఆయన కుటుంబాన్ని వేయి సంవత్సరాలు జైల్లో పెట్టాల్సి ఉంటుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి గారు. మరి ఏమైంది ఒక్క కేసు కూడా నమోదు చేయలేదు. ఒక్క రోజు కూడా జైల్లో పెట్టలేదు ఎందుకని, ఎవరు అడ్డుపడుతున్నారు. ఏంటీ మ్యాచ్ ఫిక్సింగ్. రాహుల్ గాంధీ ఏమైనా అడ్డుపడుతున్నారా ... అందుకే కాళేశ్వరంలో వేల కోట్ల అవినీతి, మిషన్ భగీరథ, విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో అవినీతి, ఫార్ములా ఈ - కారు రేసింగ్, ఫోన్ ట్యాపింగ్, ధరణి అక్రమాలపై ఇప్పటి వరకు గత ప్రభుత్వ పెద్దలపై ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. కేసిఆర్ అరెస్టు కాకుండా కాపాడుతున్నది సిఎం రేవంత్ రెడ్డినే. కేసిఆర్ తో ఆయన చేస్తున్నదంతా డూప్ ఫైటింగే. లేదంటే కేసిఆర్ ఎప్పుడో అరెస్టయ్యేవారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్

అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన,15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చర్చకు సిద్ధమన్నారు. రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. టైం, వేదిక మీరే డిసైడ్ చేయండి.. చర్చకు ఎక్కడికి రమ్మన్నా వస్తా? ఫాం హౌస్ దాటి వచ్చే దమ్ముందా కేసీఆర్? అంటూ సవాల్ విసిరారు. రజతోత్సవ సభలో జనాల కంటే విస్కీలు ఎక్కువ ఉన్నాయని.. సభలో అసలు మహిళలే కనిపించడం లేదన్నారు. వరంగల్ సభలో కేసీఆర్ ప్రసంగంలో పసలేదు.. ఆయన శకం ముగిసిందని వ్యాఖ్యానించారు. దేశం కోసం ఆస్తులు, ప్రాణాలు త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని.. నకిలీ గాంధీలు అనడం కేసీఆర్ దుస్సాహసానికి పరాకాష్ట అని మండిపడ్డారు.. కేసీఆర్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. బీజేపీ - బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ అనడానికి నిదర్శనం బీజేపీపై కేసీఆర్ రెండు నిమిషాల ప్రసంగమని ఆరోపించారు. బీజేపీపై కేసీఆర్ విమర్శలు నెమలి పింఛంతో కొట్టినట్లు-ఉందని.. బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ, వక్ఫ్ చట్టంపై కేసీఆర్ ఎందుకు నోరు మెదపలేదని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ కుట్రపన్ని కాంగ్రెస్ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ బిక్షతో ముఖ్యమంత్రి అయ్యావు అంటూ కేసీఆర్‌ను విమర్శించారు. గాంధీ కుటుంబం పెట్టిన రాజకీయ భిక్షతో దొంగ పాస్ పోర్టుల బిజినెస్ చేసుకునే మీ కుటుంబం లక్షల కోట్లకు పడగలెత్తారు. తిన్నింటి వాసాలు లెక్కపెట్టడం కేసీఆర్ కి వెన్నతో పెట్టిన విద్య. పదేళ్లలో మీరు 60 వేల ఉద్యోగాలు ఇస్తే. మేము ఏడాదిలో 60 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని చూసి కేసీఆర్ కి గుండెల్లో గుబులు మొదలైంది. కేటీఆర్, హరీష్ రావు, కవిత ఆడుతున్న మూడు ముక్కల ఆటతో కేసీఆర్‌కి మతి భ్రమించిందని బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు.



## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించనున్న కే. రామకృష్ణారావు గారిని కలిసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇచ్చోడ మాజీ జడ్పిటిసి అశోక్ ముస్తాపూరే



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 28:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పదవీ బాధ్యతలు స్వీకరించనున్న కే. రామకృష్ణారావు గారిని సోమవారం సాయంత్రం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అశోక్ ముస్తాపురే పాత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు 2000 సంవత్సరం నుంచి 2002 వరకు. ఆదిలాబాద్ జిల్లాలో జిల్లా కలెక్టర్గా విధులు నిర్వహించారు కే రామకృష్ణారావు గారు రాష్ట్ర రాజధానికి అతి దూరంలో ఉన్న గిరిజన జిల్లా అయన ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించిన రోజులను గుర్తు చేశారు. మరొక్కసారి అభివృద్ధి చేసే అవకాశం రావడంతో శ్రీ కే రామకృష్ణారావు గారిని ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి చేయవలసిందిగా కోరడం జరిగింది.

# గిరిజన కళలపై వేసవి శిబిరం ప్రారంభం

- కళలపై అవగాహన పెంచుకోవాలన్న అధికారులు

**హైదరాబాద్,ఏప్రిల్28( వెలుతురు):**
హైదరాబాద్ లోని మాసాబ్ ట్యాంక్ లో ఉన్న గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థలో గిరిజన కళలపై పాఠశాల విద్యార్థుల కోసం వేసవి శిబిరం ప్రారంభమైంది. మే 7వ తేదీ వరకు కొనసాగనున్న ఈ శిబిరాన్ని గిరిజన గురుకుల సంస్థల కార్యదర్శి సీతాలక్ష్మి ప్రారంభించారు. ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ... ఈ వేసవి కాలంలో ఇంట్లో ఉంటూ సెల్ ఫోన్లు వాడుతూ ఉండడం వల్ల ఆరోగ్యం, మనసు రెండూ చెడిపోతాయని, కాబట్టి హైదరాబాద్ ప్రాంతవాసులకు కూడ అందుబాటులోకి వచ్చిన ఈ గిరిజన కళా వేసవి శిబిరాన్ని అరుదైన అవకాశంగా తీసుకొని గిరిజన కళలు, సంస్కృతిపై అవగాహన, సాధికారత పెంచుకోవాలని హితవు పలికారు. ఇలా తొలిసారి గిరిజన కళలపై హైదరాబాద్ లో వేసవి శిబిరాన్ని ఏర్పాటు- చేస్తున్న గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థను అభినందించారు. కార్యక్రమంలో మరో అతిథిగా పాల్గొన్న గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు సర్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ... తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే గిరిజన కళలను అభివృద్ధిపరుచుకున్నామన్నారు. గిరిజన సహకార సంస్థ జనరల్ మేనేజర్ సీతారామ్ సంస్థ మార్కెట్లోకి తెచ్చిన గిరిజన ఆహారం ప్రత్యేక విలువల గురించి చెప్పి విద్యార్థులకు, తల్లిదండ్రులకు అందజేశారు. గిరిజన పరిశోధన సంస్థ సంచాలకులు డా. వి. సముజ్వల రానున్న ఎనిమిది రోజులలో విద్యార్థులు ఏయే కళలను నేర్చుకోనున్నారో వివరించారు. తెలంగాణ గిరిజన సంస్కృతి, కళల ప్రాధాన్యం, వాటిని ఎలా నేర్చుకోవాలో వివరిస్తూ గిరిజన మ్యూజియం క్యురేటర్ డా. ద్యావనపల్లి సత్యనారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో ఇంజనీర్ హేమలత, ఆర్గనైజర్స్, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొత్తగా నియమితులైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు గారిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్



తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఆదిలాబాద్ కలెక్టర్ గా పనిచేసిన రోజులను గుర్తు చేసుకున్నారు. వరదల సమయంలో ద్విచక్రవాహనంపై తిరిగి జిల్లా ప్రజల్లో ఎంతో ధైర్యం నింపారని ఎమ్మెల్యే పాత రోజులను గుర్తు చేశారు. తాను సర్పంచ్ గా ఉన్నపుడు కలెక్టర్ గా పనిచేసిన రామకృష్ణరావు సేవలను కొనియాడారు. జిల్లాలో పనిచేసిన వ్యక్తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావడం ఎంతో గర్వంగా ఉందని చెప్పారు వీరితోపాటు ముస్తాపూర్ అశోక్ ఉన్నారు

## కెసిఆర్ రాచరిక మనస్తత్వం ఇంకా మారలేదు.

# అహంభావంతో మాట్లాడుతున్నారు..

### మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి 11 లక్షల కోట్ల రూపాయలు ఇచ్చింది..

### 11 పైసలు ఇవ్వలేదని కెసిఆర్ మాట్లాడడం విడ్డూరం.. అవగాహన రాహిత్యం..

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు...

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 28:**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు గారు మాట్లాడిన ముఖ్యాంశాలు:
ఎల్కతుర్తి లో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది, ప్రజలు కేసీఆర్‌ను అధికారం నుండి దూరం చేసి, ఫాంహౌస్ కే పరిమితం చేసినా, ఆయన ఇంకా రాచరిక మనస్తత్వాన్ని వదిలిపెట్టలేకపోయారనీ ,అదే అహంభావంతో మాట్లాడుతున్నారని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ఘాటుగా విమర్శించారు. సోమవారం రోజున భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. కేసీఆర్ 11 సంవత్సరాల పాటు భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలో ఉండి, 11 పైసలు కూడా ఇవ్వలేదని సోయిలేకుండా, అవగాహనారాహిత్యంతో మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి రూ. 11 లక్షల కోట్ల నిధులు కేటాయించింది. కేంద్రమంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఈ వివరాలను లెక్కలతో సహా ప్రచురించి, రాష్ట్ర ప్రభుత్వానికి, వివిధ అధికారులకు మరియు జర్నలిస్టులకు పంపించడం జరిగింది. తెలంగాణకు 11 పైసలు కూడా ఇవ్వలేదని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు ఆయన కట్టుబడి ఉంటారా? కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కేటాయించిన నిధులను సాక్ష్యంతో రుజువు చేస్తే, కేసీఆర్ తన పొరపాటును అంగీకరించి, ముక్కు నేలకు రాసి క్షమాపణ చెబుతారా? కేసీఆర్ దీని గురించి సమాధానం చెప్పాలి. మహాలక్ష్మి పథకం గురించి ప్రస్తావిస్తూ, కేసీఆర్ ఆడపిల్లలను అవమానపరచి మాట్లాడారు. ఆడపిల్లలు మహాలక్ష్మి స్వరూపాలు. తెలంగాణ యాసతో మాట్లాడటం మాత్రమే కాదు, మహిళలను గౌరవించాలని కేసీఆర్ ప్రధానంగా గుర్తుపెట్టుకోవాలి. కేసీఆర్ ఒక మాట వాస్తవంగా చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో ప్రస్తుతం తెలంగాణకు విలన్ నెం. 1 కాంగ్రెస్ పార్టీ అని.... కాని పదేళ్లు పాలించిన టీఆర్ఎస్ విలన్ నెం.2



గా మిగిలింది. తెలంగాణకు విలన్ నెం. 1 కాంగ్రెస్, నెం. 2 బీఆర్ఎస్ అని ప్రజలు చెబుతున్నారు. కేసీఆర్ కగార్ ఆపరేషన్ గురించి మాట్లాడుతూ.. నక్సలైట్లను చర్చలకు పిలవాలని చెప్పుతున్నారు. అయితే, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నక్సలిజాన్ని సామాజిక సమస్యగా ఎందుకు గుర్తించలేదు? కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నక్సలైట్ల పక్షాన మాట్లాడి, వారి జెండాలను భుజానికెత్తుకోవడం ఒక అలవాటుగా మారిపోయింది. కానీ బిజెపికి దేశంలో శాంతిభద్రతలే ముఖ్యమైనవి. ఎటువంటి హింసనైనా వ్యతిరేకించి, దానిని అడ్డుకుంటాం. కేసీఆర్ రజతోత్సవ సభ ఉద్దేశం... టీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల ప్రస్థానమా..? లేదా బీఆర్ఎస్ ప్రస్థానమా? బీఆర్ఎస్ రజతోత్సవ సభలో అసలు తెలంగాణ ఆత్మను ఎందుకు ఆవిష్కరించలేదు? తెలంగాణ అమరవీరులను ఎందుకు స్మరించుకోలేదు? కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొ. జయశంకర్ గార్లను కనీసం స్మరించుకోలేదు ఎందుకు? తెలంగాణ ఉద్యమ చరిత్రను, అమరవీరుల త్యాగాల గురించి ఏమాత్రం చెప్పలేదు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ మాత్రం ఫక్తు రాజకీయ సభగా మారింది. ఇది తెలంగాణ ప్రజలను అవమానించడం తప్ప మరొకటి కాదు. నిన్నటి బీఆర్ఎస్ సభలో ఎస్సీ, ఎస్టీ నాయకులెవ్వరూ మాట్లాడలేదు. కేవలం కేసీఆర్ విమర్శలు చేసేందుకే, పరనింద మోపడానికే తప్ప ప్రజలకు ఏం ఒరగబెట్టింది లేదు. ఇది కేసీఆర్ భాషలో చెప్పాలంటే... 'భభ్రాజమానం భజగోవిందం'. తెలంగాణ రాష్ట్రాన్ని శాస్త్రీయంగా విభజన చేయలేదని మేం మాట్లాడినప్పటికీ, మేమెప్పటికీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించలేదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు వ్యతిరేకంగా నరేంద్ర మోదీ గారు లేదా బిజెపి ఎప్పుడూ మాట్లాడలేదు. కేసీఆర్ కేవలం కంటగింపుగా మాట్లాడుతున్నారు. బిజెపి ప్రభుత్వం మూడు రాష్ట్రాలను ఏర్పాటు చేసింది. ఎక్కడా ఒక్క రక్తపుబొట్టు కూడా రాలకుండా, రక్తపాతం లేకుండా రాష్ట్రాలను ఏర్పాటు చేసింది. అన్ని రాష్ట్రాలకు సమానంగా, ఒక ప్రాతిపదికగా బడ్జెట్ ను పెంచి ఇస్తున్నది తప్పితే ఏ రాష్ట్రానికి తక్కువ బడ్జెట్ కేటాయించలేదు. బహిరంగ సభ ప్రచారం ఫ్లెక్సీల్లో తండ్రీకొడుకుల ఆర్భాటం తప్ప, హరీష్ రావు పని అయిపోయినట్లుగానే కనపడింది. గత ఏడాది కాలంగా ప్రతిపక్ష పార్టీ నాయకుడిగా ఏనాడు ప్రజాసమస్యలపై మాట్లాడలేదు. కేవలం ఫాంహస్ కే పరిమితమైయ్యాడు. ఈరోజు 'ఉద్యమిస్తాన'ని చెప్తుండటం విడ్డూరంగా ఉంది. కేసీఆర్ చెబుతున్న మాటలు ప్రజలను అవమానపరిచే విధంగానే ఉన్నాయి. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం సందర్భంగా కేసీఆర్ కనీసం ఆ పార్టీ ఆఫీసు లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేయలేదు. 25 ఏండ్ల రజతోత్సవ సభ కాదు.. అయ్యాకొడుకుల అధికార దాహానికి పరాకాష్ట సభ. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేవలం డప్పుల మోత, ఆర్భాటం తప్పితే... అమరవీరుల ఆత్మను ఎక్కడా ఆవిష్కరించలేదు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం రూ. 200 కోట్లు ఖర్చుపెట్టింది. కాని ప్రజలకు ఇచ్చిన సందేశం ఏమీలేదు. శుష్కవాగ్దానాలు మాత్రమే. పార్లమెంటు ఎన్నికల ముందు.. ప్రతి జిల్లా లేదా పార్లమెంటు నియోజకవర్గానికి బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ భారీ బహిరంగ పెట్టి ఆర్భాటం చేశారు. కాని, రెండు సీట్లు మినహాయించి అన్ని సీట్లలో డిపాజిట్లు గల్లంతయ్యాయి. అన్ని సీట్లలో బీఆర్ఎస్ ఓడిపోయింది. బీఆర్ఎస్ రజతోత్సవ సభ కూడా అదే కోవలో జరిగింది. దీంతో తెలంగాణ ప్రజలకు, సమాజానికి ఒరిగిందేమీ లేదు. పదేళ్ల పాలనలో తెలంగాణను మొత్తం లూఠీ చేసి, అప్పుల ఊబిలోకి నెట్టి.. గొప్పలు చెప్పుకునే ప్రయత్నం చేస్తే తెలంగాణ సమాజం నమ్మదు.

# రాష్ట్రంలో రైతులు, ప్రజలకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా

### హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగపూర్ లో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్






**హనుమకొండ వెలుతురు ఏప్రిల్ 28:**
రాష్ట్రంలో రైతులు, ప్రజలకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందిస్తున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగపూర్ శివారులో 33/11 కె వి నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి ల సమక్షంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ భూమిపూజ చేసిన అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మెరుగైన విద్యుత్ సేవలను అందించాలనే ఉద్దేశంతో విద్యుత్ ఉపకేంద్రం నిర్మిస్తున్నట్లు తెలిపారు. రూ. 2.14 కోట్ల వ్యయంతో విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్రంలో నిరంతర విద్యుత్ సరఫరాకు అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నివాసాలకు, వ్యవసాయానికి అందించే విద్యుత్ సరఫరాలో ఎక్కడ కూడా ఇబ్బందులు లేవన్నారు. అప్రకటిత విద్యుత్తు కోతలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో ఏవైన పనులు ఉన్నట్లయితే దాని పరిధిలో కొంతసేపు మాత్రమే విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. ఎక్కడైనా అవసరాలు ఉన్నప్పుడు సమయం తీసుకుని పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు చేపడతారని తెలిపారు. ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరాకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతని ఇస్తుందన్నారు. 14 నెలలుగా అనేక ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నప్పటికీ నిరంతరంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో మెరుగైన విద్యుత్ సేవలను అందిస్తుండగా రాజకీయంగా విమర్శలు చేస్తున్నారని, అది సరైనది కాదన్నారు. విద్యుత్ ఉప కేంద్రానికి భూములు ఇచ్చిన రైతులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ధాన్యం కొనుగోలు సమయంలో తాలు పేరుతో కటింగ్ పెట్టే వారిని, ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేకుండా అది కూడా చాలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ గట్ల నర్సింగాపూర్ లో విద్యుత్ ఉపకేంద్రం రావడం వల్ల చుట్టుపక్కల ప్రాంతాలకు మెరుగైన విద్యుత్ సేవలు అందుతాయన్నారు. గట్ల నర్సింగాపూర్ గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించేందుకు వస్తానని అన్నారు. ఈ సందర్భంగా టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. విద్యుత్ అంతరాయం ఉండదన్నారు. అన్ని విద్యుత్ కేంద్రాలను ఆటోమేషన్ చేస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన కరెంటును ఇవ్వడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. లాస్ట్ విద్యుత్తు సరఫరా లో మెరుగైన సేవలను అందిస్తు న్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ ఉప కేంద్రానికి భూములు ఇచ్చిన రైతులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉపకేంద్రానికి భూములు ఇచ్చిన రైతులతో పాటు విద్యుత్ శాఖ అధికారులకు రైతులకు మంత్రి చేతుల మీదుగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, స్థానిక తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, విద్యుత్ శాఖ అధికారులతో పాటు స్థానిక రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇచ్చిన సోనియాను

# దేవత అనలేదా

- తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని ఎలా అంటారు
- అక్రమంగా పదిలక్షల కోట్లు సంపాదించినకెసిఆర్
- కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు ఉత్తమ్,కెమటిరెడ్డి

**నల్గొండ,ఏప్రిల్28( వెలుతురు):**
తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ నే విమర్శిస్తావా అని కేసీఆర్ తీరును మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కమార్ రెడ్డిలు ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్లలో 10 వేల అబద్దాలు ఆడారని వారు విర్శించారు. ఏ మోహం పెట్టుకుని కాంగ్రెస్ ను విమర్శిస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ దేవత అని కేసీఆర్ గతంలో అనలేదా అని ప్రశ్నించారు. సోనియా కాళ్లు మొక్కిన వ్యక్తి కేసీఆర్ అని కోమటిరెడ్డి అన్నారు. పదేండ్లలో కేసీఆర్ అక్రమంగా 10 లక్షల కోట్లు సంపాదించారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో అవినీతికి పాల్పడిన అధికారులు కొందరు జైల్లో ఉంటే మరి కొందరు అమెరికాలో ఉన్నారని విమర్శించారు. తాము అబద్దాలు చెప్పి ఉంటే ఎప్పుడో అధికారం లోకి వచ్చే వాళ్లమన్నారు. మేం తల్చుకుంటే బీఆర్ఎస్ కంటే తలదన్నే మీటింగ్ పెట్టగలమన్నారు. తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని కేసీఆర్ అనలేదా అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. ఇప్పుడు ఆయనే.. తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని దారుణంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఇచ్చినప్పుడు కుటుంబ సమేతంగా వెళ్లి సోనియాగాంధీ ఆశీస్సులు తీసుకోలేదా? హైదరాబాద్‌తో కూడిన తెలంగాణను సోనియాగాంధీ ఇచ్చారని అసెంబ్లీలో కేసీఆర్ అనలేదా? ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం క్రమక్రమంగా నెరవేరుస్తోంది. కేసీఆర్ పదేళ్ల అధికారంలో ఉండి రూ.10వేల కోట్లు- దోచుకుతిన్నారు. ధరణి పోర్టల్ తీసుకొచ్చి వేల ఎకరాలు ఆక్రమించుకున్నారు. మంత్రులు, అధికారుల ఫోన్లు ట్యాపింగ్ చేయించి.. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. పదేళ్ళ



పాలించిన కేసీఆర్.. ఉద్యోగులకు సరిగా జీతాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. మరో దశాబ్దం నల్గొండ కాంగ్రెస్ దేనన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. అభివృద్ధి విషయంలో తాము ఎక్కడా రాజీపడబోమన్నారు. నల్గొండకు రూ. 700 కోట్లతో రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామనిచెప్పారు ఉత్తమ్. కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లా కంచుకోట అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. భవిష్యత్‌లోనూ కాంగ్రెస్‌ను సమర్థంగా నడిపించే నేతలు ఈ జిల్లాలో ఉన్నారని చెప్పారు. నల్గొండ కలెక్టరేట్‌లో అదనపు బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నల్గొండ పట్టణాన్ని మంత్రి కోమటిరెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని కితాబిచ్చారు. గత భారాస ప్రభుత్వం నల్గొండ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. డిండి, ఏదుల ప్రాజెక్టులను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను పదేళ్లపాటు- కేసీఆర్ పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ పని ప్రారంభించిన కొన్ని రోజులకే దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగింది. ఇప్పటికైనా ఎస్-ఎల్‌బీసీని పూర్తి చేసి తీరుతాం. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు నల్గొండ జిల్లా నాయకులం ముక్తకంఠంతో మద్దతు తెలుపుతున్నాం. ప్రాజెక్టులకు భూసేకరణ విషయంలో ప్రజలు సహకరించాలి. రైతులను ఒప్పించిన తర్వాతే ప్రాజెక్టులకు భూసేకరణ చేస్తాం. డిండి ఎత్తిపోతల పథకాన్ని సంస్థాన్‌నారాయణపురం, చౌటు-ప్పల్ వరకు పొడిగిస్తాం. పూడిక వల్ల ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు నీటినిల్వ సామర్థం తగ్గింది. ఎస్ఆర్ఎస్పీ ఫేజ్-2 పనులను పూర్తి చేస్తే.. ఉమ్మడి నల్గొండ జిల్లాకు నీటి సమస్య తీరుతుంది. సాగునీటి రంగంలో రూ.1.81 లక్షల ఖర్చు చేసి, భారాస నేతలు జేబులు నింపుకొన్నారు. భారాస నేతల కమిషన్ల కక్కుర్తి వల్లే, రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసిన కాళేశ్వరం నాణ్యత లోపించి మూడేళ్లలోనే కూలిపోయింది. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి.. అప్పులు చేసి కాళేశ్వరం పేరిట రూ. లక్ష కోట్లు- ఖర్చు చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలు పనికిరావని ఎన్‌డీఎస్ఏ చెప్పింది. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని ఒప్పుకొని రాష్ట్రానికి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కానీ, తెలంగాణకే 500 టీఎంసీలు కేటాయించాలని ఈ ప్రభుత్వం పోరాడుతోందని ఉత్తమ్ అన్నారు.

## సంపాదకీయం..

# పన్నుల విధానంతో ధరల స్వారీ !

దేశంలో ఆహార ధరల పెరుగుదల అంతకంతకూ ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల వంటనూనెల ధరలు మరింత ప్రియంగా మారాయి. ఆహారధాన్యాలు ఇబ్బడిముబ్బడిగా పండుతున్నా ప్రజలకు మాత్రం చౌకగా దక్కడం లేదు. పేదవారి పట్ల పార్టీలు వేరైనా పాలకులంతా మొసలి కన్నీరు కారుస్తోంది. కాకమ్మ కబుర్లు చెప్పి కాలం వెళ్లదీస్తున్నాయి. అధికారం కోసం నానాగా గడ్డీ కరుస్తున్నాయి. దేశంలో అన్ని వస్తువుల,సేవల ధరలూ పెరిగిపోతూ వుంటే, దాని ప్రభావాన్ని తట్టుకుని భరించే స్థితిలో సామాన్య ప్రజలు లేరు. ప్రభుత్వాలు తాము పెంచుతున్న ధరలు కావచ్చు..జిఎస్టీ కావచ్చు..గ్యాస్ కావచ్చు సామాన్యులకు భారం పడదన్న ధోరణిలో ఉన్నారు. నిజానికి ఏ వస్తువు అయినా ధరలు వెచ్చించి సామా న్యులు కొనాల్సిందే. ఏకీకృత పన్ను విధానం పేరుతో తీసుకుని వచ్చిన జిఎస్టీ ఇప్పుడు సామాన్యులకు గుదిబండగా మారింది. పాన్, ఆధార్ లింక్ కూడా సామాన్య, మధ్య తరగతి ప్రజలకు భారంగా మారనుంది. దీనికితోడు కనీసం వేయి రూపాయల ఛార్జీ వడ్డిస్తున్నారు. దీనికితోడు తాజాగా యూపిఐ చెల్లింపులపై ట్యాక్స్ విధించే ఆలోచన దుర్మార్గం కాక మరోటి కాదు. అప్పుడెప్పుడో జుట్టు పన్ను కూడా విధించారు. ఇప్పనుడు అదే తరహాలో పన్నులేని పని, వస్తువు, సేవలు లేకుండా పోయాయి. పన్నుల రూపంల ప్రజలు ఇల్లు గుల్ల చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. దీనికి తోడు ఇప్పుడు ధరలు సవారీ చేస్తున్నాయి. బంగారం, వెండి ధరలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నాయి. ఇవి ప్రభుత్వ అజమాయిషీ లేని జాబితాలో చేరాయి. వారి ఆదాయాలు పెరగకుండా ధరల పెరుగుదల ను భరించే స్థితిలో ప్రజలు ఉన్నారా లేరా..అన్నది కూడా పాలకులు ఆలోచన చేయడం లేదు. శ్రామిక వర్గ ఆదాయాలు పెరిగే ధరలకు అనుగుణంగా పెరగగకుంటే ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడం ప్రభుత్వానికి సాధ్యం కాదు. శ్రామిక ప్రజల ఆదాయాలు పెరగవని తెలుసు. పెరగడం లేదని కూడా తెలుసు. భారమంతా శ్రామిక వర్గమే అంతిమంగా భరించాల్సి వస్తుందని కూడా పాలకులు తెలుసు. తెలిసి కూడా పెట్రో,గ్యాస్, జిఎస్టీ ధరల పెరుగుదలకు అడ్డూఅదుపు లేకుండా చేస్తున్నారు. ఇక సామాన్యుల ఇంటికలను ఛిద్రం చేసేసారు. సామాన్యులు సొంతంగా ఇల్లు కల్లుకునే పరిస్థితి లేదు. మరోపక్క అంతర్జాతీయ చమురు ధరలు పెరిగిన ప్రతిసారీ, దేశీయంగా పెట్రో ధరలను పెంచి తీరాలన్న సూత్రం ఏదీ లేదు. కానీ అలా పెంచడం వల్ల ఆదాయం పెంచుకోవాలని ప్రభుత్వం చూస్తోంది. పెట్రోల్ అన్నది ఇప్పుడు కేంద్రానికి ఆదాయవనరుగా మారింది. పెట్రో ధరల పెంపు అనేది ప్రభుత్వం అనుసరించే ద్రవ్య వ్యూహం బట్టి ఉంటుంది. ఈ ద్రవ్య వ్యూహాన్ని ప్రభుత్వం ఎప్పటి కప్పుడు మార్చుకునే వీలున్నా అందుకు కేంద్రం సిద్దంగా లేదు. పెట్రో ధరలను తమకు ఇష్టం లేకున్నా పెంచవలసి వస్తోందని వాపోవడం దొంగనాటకం కాక మరోటికాదు. పెట్రో ఉత్పత్తుల ధరలో దాదాపు సగం భాగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే పన్నులకే పోతుంది. ఈ పన్నులకి, అంతర్జాతీయ చమురు ధరలకి సంబంధం లేదు. అయినా ఆ పన్నులను పెంచుకుంటూ దోచుకుంటున్నారు. రాజకీయ నాయకుల జీతభత్యాలపై మాట్లాడడం లేదు. అనవసర ఖర్చులపై మాట్లాడడం లేదు. తన వంతు అదనంగా ప్రజల మీద కేంద్రంలోని మోడీ ప్రభుత్వం భారాన్ని మోపుతూనే పోతోంది. రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని కొంత వరకూ అర్థం చేసుకోవచ్చు. వాటి పరిధిలో పరిమితమైన ఆదాయ వనరులే ఉన్నాయి. ముఖ్యంగా జి.ఎస్.టి విధానం వచ్చాక రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలు బాగా తగ్గిపోయాయి. పెట్రో ఉత్పత్తులు జిఎస్టి పరిధి లోకి రావు. అందుకే ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతు పెట్రో ఉత్పత్తుల మీద పన్నులు వసూలు చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యక్ష పన్నులు విధించే అధికారం లేనందువలన వాటికి వేరే దారి లేదు. కాని కేంద్ర ప్రభుత్వం వేరు. వేర్వేరు మార్గాల్లో అదనపు ఆదాయాన్ని సమకూర్చుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. కాని కావాలనే అది ఆ మార్గాలను ఉపయోగించడంలేదు. సంపన్నులమీద ప్రత్యక్ష పన్నులు విధించవచ్చు. ఆ సంపన్నుల పట్ల పక్షపాత వైఖరితో ప్రభుత్వం ఉంది కాబట్టి ఆ ప్రత్యామ్నాయాన్ని అది ఆలోచించడం లేదు. సంపన్న వర్గాలే పెట్రో ఉత్పత్తులను ఎక్కువగా ఉపయోగిస్తాయి గనుక పెట్రో ఉత్పత్తుల మీద ధరలు పెరిగితే వారిమీదే భారం ఎక్కువగా పడుతుందని ఎవరైనా భావిస్తే అది చాలా పొరపాటు. పెట్రో ఉత్పత్తులలో సామాన్య ప్రజలు నేరుగానే వినియోగిస్తారు. ఇందుకు ఉదాహరణ వంట గ్యాస్. ఇక పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగితే రవాణా చార్జీలు అనివార్యంగా పెరుగుతుంటాయి. దానితోబాటు వినిమయ వస్తువుల ధరలన్నీ పెరుగు తాయి. వాటిలో ఆహార ధాన్యాలతో సహా చాలా వస్తువులను ప్రజలే ఎక్కువగా వినియోగిస్తారు. ఇక సంపన్నులు పెట్రో ఉత్పత్తులను వినియోగించి ఉత్పత్తి చేసే వివిధ రకాల సరుకుల రేట్లను పెంచి అమ్ముతారు. ఆ విధంగా కూడా అంతిమంగా వినియోగదారుల పైనే భారం అంతా పడుతుంది. పెట్రో ఉత్పత్తుల వినియోగాన్ని తగ్గించాలని సామాన్య ప్రజలు మాత్రమే కోరుకుంటారు. ఎందుకంటే వారే నేరుగా బాధ్యలు కనుక. వినిమయం తగ్గితే మార్కెట్‌లో మాంద్యం మరింత పెరుగుతుంది. అది మరింత ఎక్కువ గా నిరుద్యోగానికి దారి తీస్తుంది. ఆ విధంగా ఒక వైపు ద్రవ్యోల్బణం, మరోవైపు మాంద్యం ఆర్థికంగా దెబ్బ తీస్తుంది. ప్రభుత్వం పెట్రో ఉత్పత్తుల పంపిణీని నియంత్రించి రేషనింగ్ విధానాన్ని అమలు చేయడం ద్వారా కొంత కంట్రోల్ చేయవచ్చు. నిజాయితీ ఉంటే ప్రత్యామ్నాయ ద్రవ్య విధానాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధపడాలి. అదికూడా ప్రజలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయించాలి. అప్పుడే ప్రజలపై భారం పడదు. నిజానికి ప్రజల నుంచి డబ్బులు గుంజడమెలా అన్నది కేంద్రం చేస్తున్న ఆలోచన.. జిఎస్టీతో ప్రజలు అల్లాడుతున్నా..పన్నులు కట్టలేక చస్తున్నా..పెట్రోల్ ధరలతో దాడులు చేస్తున్నా.. పట్టించు కోని ప్రధాని మోడీ రాష్ట్రాలు వ్యాట్ తగ్గించాలని గతంలో చేసిన సూచనలు ప్రజలంతా గమనిస్తున్నారు. మోడీ వచ్చాక వివిధ రూపాల్లో జిఎస్టీ వసూళ్లు లక్షల కోట్లలో పెంచుకుంటున్నారు. కానీ ప్రజలపై పడుతున్న భారాలపై మాట్లాడడం లేదు. నిజానికి మోడీ రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకుని ఏ అంశం పైనా చర్చించడం లేదు. ప్రజలను విస్మరించి చేస్తున్న పాలన కారణంగా ప్రజలు నానా యాతన పడుతున్నారు. ప్రజలు ఈ అంశాలపై చర్చించాలి. పాలకుల నిజ స్వరూపాన్ని నిగ్గదీయాలి. అప్పుడే పాలకులు దారికొస్తారు.

# పెట్రోల్‌పై ఎక్సైజ్, వ్యాట్ ధరలు

- వాటిని తగ్గిస్తే కొంతమేరకుమేలు
- అప్పడే సామాన్యులకు ఊరట



**న్యూఢిల్లీ,ఏప్రిల్28( వెలుతురు):** :దేశంలో పెరుగుతున్న దరల కారణంగా పెట్రో ధరలను కంట్రోల్ చేస్తే..ఇతరత్రా రవణా ఛార్జీలు తగ్గుతాయి. ఆ మేరకు సరుకులపైనా ధరలు తగ్గుతాయి. ఈ తరహా ఆలోచన చేయడం లేదు. గత ఐదారేళ్లుగా పెట్రో ధరలపై ప్రధాని అవాస్తవాలు చెబుతున్నారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. నిజానికి చమురు కంపెనీలు గనుక ఈ విధంగా ధరలను పెంచిన్నటైతే, అది అక్కడితో ఆగిపోదు. మొత్తం ఆర్థిక వ్యవస్థలో అనేక వస్తువుల ధరలు దాని ఫలితంగా పెరుగుతాయి. కాంగ్రెస్ హయాంలో పెట్రో ధరలపై విరుచుకు పడ్డ మోడీ ఇప్పుడా విషయం మరచిపోయినట్లు ఉన్నారు. ధరల పెరుగుదాల, జిఎస్టీపైనా గుజరాత్ సిఎంగా విమర్శలు గుప్పించిన విషయం ప్రజలు ఇంకా మరచి పోలేదు. నిజానికి కేంద్రంపెట్రోల్‌పై ముందుగా ఎక్సైజ్ డ్యూటీ తగ్గించివుంటే బాగుండేది. ఆ తర్వాత వ్యాట్ తగ్గించమని రాష్ట్రాలకు చెప్పివుంటే మోడీ నిజాయితీగా ఉన్నాడని అనుకునే వారం. మోడీ అధికారంలోకి వచ్చాక లీటర్ పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని రూ.18 కిపైగా పెంచారని కాంగ్రెస్ నేతలు పదేపదే చెబుతూనే వచ్చారు. యూపీఏ హయాంలో లీటర్ పెట్రోల్‌పై రూ.9.84 ఎక్సైజ్ డ్యూటీ ఉండగా.. మోడీ దాన్ని రూ.27.90కు, లీటర్ డీజిల్‌పై రూ.3.56గా ఉన్న సుంకాన్ని రూ.21.80కు పెంచారు. వ్యాట్ తగ్గించమని రాష్ట్రాలను కోరే ముందు ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించి చిత్తశుద్ధి చాటుకుంటే బాగుండేది. ఇదిలా ఉంటే సెంట్రల్ ఎక్సైజ్ ట్యాక్స్ రూపంలో లక్షల కోట్లు ఆదాయం వస్తున్న విషయాన్ని ప్రధాని ప్రజలకు చెప్పడం లేదు. ఎక్సైజ్ సుంకం ద్వారా కేంద్రానికి రూ.26 లక్షల కోట్ల ఆదాయం వచ్చిన విషయాన్ని ప్రధాని ఎక్కడా ప్రస్తావించడంలేదు. జీఎస్టీ వసూళ్లలో రాష్ట్రాల వాటాను సకాలంలో చెల్లించడం లేదు. కేంద్రం ఎక్సైజ్ సుంకాన్ని..ఆ తర్వాత రాష్ట్రాలు వ్యాట్ తగ్గించాలి. అప్పుడే పెట్రో ధరలు తగ్గి రవాణా ఛార్జీలు తగ్గుతాయి. దీంతో సరకు రావాణా భారం కూడా తగ్గుతుంది. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయని, అక్కడి ప్రభుత్వాలు విలువ ఆధారిత పన్ను వ్యాట్ తగ్గించకపోవడమే ఇందుకు కారణమని బిజెపి నేతలు నీతులు వల్లిస్తున్నారు. ఓ రకంగా పెట్రో ధరలపై రాష్ట్రాలను అప్రతిష్టపాలు చేయాలన్న ఆలోచన తప్ప నిర్మాణాత్మక ఆలోచన మాత్రం చేయడం లేదు. సామాన్య ప్రజలకు ఊరట కలిగించడానికి, దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పెట్రో ఉత్పత్తులపై ఎక్సైజ్ డ్యూటీ,వ్యాట్ తగ్గించాల్సిందే. అప్పుడు ప్రభుత్వం కూడా తన వ్యయాన్ని ఆ మేరకు పెంచవలసి వుంటుంది. ఆ విధంగా అదనపు వ్యయం చేయాలంటే అందుకోసం ప్రభుత్వం తన ఆదాయాన్నీ పెంచుకోవాలి, అందుకు ప్రభుత్వం పెట్రో ఉత్పత్తుల మీద తనకు వచ్చే పన్ను ఆదాయాన్ని పెంచు కోవాలి. ప్రభుత్వం మాదిరిగానే పెట్రో ఉత్పత్తులను వినియోగించే ప్రతీ సంస్థ ఆర్‌టిసి, ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలువంటివి కూడా తమ సేవల రేట్లు పెంచవలసి వుంటుంది. ఇదంతా కలిసి ద్రవ్యోల్బణాన్ని పెంచుతాయి. ఇంతటితోనే ఇది ఆగదని, రాబోయే రోజుల్లో ఇదే విధమైన వడ్డింపులు మరిన్ని రానున్నా యని నిపుణులు హెచ్చరిస్తూనే ఉన్నారు. అటు కంపెనీలూ చమురు పెరుగుదల భారాన్ని భరించడానికి సిద్ధంగా లేవు. ఇటు ప్రభుత్వమూ పెరిగే ధరల ద్వారా తనకు లభించే అదనపు ఆదాయాన్ని వదులు కోడానికి సిద్ధంగా లేదు. భారమంతా వినియోగదారులపైనే పడేయడం ద్వారాచేతులు దులుపుకోవాలన్న ధోరణిలో పాలకులు ఉన్నారు.

# ప్రజలను మభ్య పెట్టే యత్నంలో కెసిఆర్

- తెలంగాణకు ఏం చేశారో చెప్పలేని స్థితి
- బిఆర్ఎస్ మరితం పతనం ఖాయమన్న బండి



**హైదరాబాద్,ఏప్రిల్28( వెలుతురు):** బిఆర్ఎస్ వజ్రోత్సవ సభవల్ల దేశానికి, రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మళ్లీ అధికారం÷–లోకి వస్తామని, గెలుస్తామని ప్రకటించడం ద్వారా ప్రజల్లో గందరగోళం సృష్టించడం తప్ప మరోటి లేదన్నారు. కేవలం మభ్య పెట్టే యత్నాల్లో కెసిఆర్ ఉన్నారని విమర్శించారు. బిఆర్ఎస్ తన పాలనలో ఆ పార్టీ ఏం చేసిందో, ఏం చేయలేదో చెప్పుకోలేక పోయిందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రజలకే ఏమీ చేయలేని ముఖ్యమంత్రి దేశానికి ఏం చేస్తారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ కాకపోతే.. అంతర్జాతీయ రాష్ట్ర సమితి పెట్టుకోవాలని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో తెరాస పతనం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వాన్ని తిట్టడానికి, భాజపాను విమర్శించడానికి, ప్రజలను తప్పుదోవ పట్టించడానికే వజ్రోత్సవ సభ నిర్వహించిందని సంజయ్ విమర్శించారు. 9ఏళ్ల పాలనలో తెరాస ఏం చేసిందో, భవిష్యత్తులో ఏం చేయబోతుందో చెప్పకుండా భాజపా లక్ష్యంగానే సమావేశాలు నడిచాయని అన్నారు. రాష్ట్రంలో తెరాస పతనం మరింత ప్రారంభమైందని అభిప్రాయపడ్డారు. ఆ తీర్మానాల వల్ల రాష్ట్రానికి, దేశానికి ఎలాంటి ప్రయోజనం లేదని అభిప్రాయపడ్డారు. మోదీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థపై విమర్శలు చేసిన కేసీయార్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థను అప్పులపాలు చేసిందినిజం కాదా అని ప్రశ్నించారు. మోడీ విధానాల్ని ఇతర దేశాల అధినేతలు ప్రశంసించిన విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఈఎస్ఐ, సహారా కుంభకోణాలు వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. భాజపా మతతత్వ పార్టీ అన్న కేసీఆర్ విమర్శలపై బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. దేశానికే ఎంఐఎం పార్టీ క్యాన్సర్ లాంటిదని, అలాంటి క్యాన్సర్ గొంతులో వేసుకున్నది కెసిర్ అని ఎదురుదాడికి దిగారు. ఎంఐఎం మతపార్టీ కాదా అని ప్రశ్నించారు. అవకాశమిస్తే కేసీఆర్ ముస్లింలకు 20శాతం రిజర్వేషన్లు కూడా అమలు చేస్తారని విమర్శించారు. కాంగ్రెస్– తెరాస ఒకటేనన్న సంజయ్.. కాదని చెప్పినా జనం నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. భాజపాను ఒంటరిగా ఎదుర్కోలేక భాజపాయేతర పక్షాలు ఒక్కటవుతున్నాయని, ఎన్ని కూటములు ఏర్పడినా..తెలంగాణలో తదుపరి భాజపాదే అధికారమని స్పష్టం చేశారు. మహిళా గవర్నర్‌కు రాష్ట్రంలో కనీస గౌరవం దక్కడం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వ నిధులతోనే ఆయా గ్రామాలు అభివృద్ధి చెందాయని, అవార్డులు పొందాయని గుర్తు చేశారు. లక్షల కోట్ల అప్పులున్న తెలంగాణ ధనిక రాష్ట్రమా. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలిచ్చే పరిస్థితి లేదు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి కేసీఆర్ కుటుంబం సంపాదించుకుందని బండి సంజయ్ విమర్శించారు.

# తిరుమలలో చెప్పల తిప్పలకు చెక్

- ర్యాక్ నంబర్ ఆధారంగా చెప్పలు భద్రం
- టిటిడి అదనపు ఇవో వెంకయ్య చౌదరి

**తిరుమల,ఏప్రిల్28( వెలుతురు):** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్ళే భక్తులు ఎవరూ చెప్పులు ధరించరు. తిరు మాఢ వీధులలో కూడా భక్తులు చెప్పులు వేసుకుని నడవరు. శ్రీవారి ఆలయ పరిసరాలు, అన్నదానం ప్రాంతాలను భక్తులు అంత పవిత్రంగా భావిస్తారు. దీంతో తిరుమల వచ్చిన భక్తులకు చెప్పులు ఎక్కడ వదలాలి అన్నది పెద్ద టాస్క్ అని చెప్పాలి. అందుకోసం తిరుమలలోని పలు రద్దీ ప్రాంతాలలో టీటీడీ చెప్పుల స్టాండ్లు ఏర్పాటు చేసింది. రాంబగీచా, అన్నదానం, ఏటీసీ సర్కిల్, కళ్యాణకట్ట తదితర ప్రాంతాలలో చెప్పుల స్టాండ్?లు ఉన్నాయి. అయినా తిరుమలలో చాలా ప్రాంతాలలో చెప్పులు కుప్పలు కుప్పలుగా కనిపిస్తుంటాయి. చెప్పుల స్టాండ్లు చూస్తే అదో పద్మవ్యూహాన్ని తలపిస్తుందని చెప్పడంలో అతిశయోక్తి కాదేమో. అక్కడ చెప్పులు వదలడమేగాని తిరిగి వాటిని మనం కనుక్కోవడం అసాధ్యం. దీంతో.. ఈ చెప్పుల సమస్యపై టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి దృష్టి సారించారు. చెప్పుల సమస్యకు శాశ్వత పరిష్కారం ఆలోచించారు. ప్రస్తుతం టీటీడీ ఉచిత లగేజి కౌంటర్‌లో ఉపయోగించే ఆర్ఎఫ్ఐడి సిస్టం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్టుగా ఏటీసీ సర్కిల్‌లో ఒక కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. కౌంటర్ పనితీరును అధికారులతో కలిసి పరిశీలించారు. భక్తుల చెప్పులు వదిలి వెళ్లేటప్పుడు వారి ఫోటోతోపాటు మొబైల్ నెంబర్ ఫీడ్ చేసి స్లిప్ ఇస్తారు. చెప్పులను ఆర్ఎఫ్ఐడి ఉన్న బ్యాగ్ లో వేసి ర్యాక్ నెంబర్ ఆధారంగా స్కాన్ చేసి భద్రపరుస్తారు. భక్తులు దర్శనం అయ్యాక తిరిగి వచ్చి స్లిప్ చూపిస్తే స్కాన్ చేసి కౌంటర్‌లో, ఏ వరుసలో ఏ ర్యాక్‌లో ఆనంబర్ గల చెప్పులు ఉన్నాయో ఈజీగా గుర్తించి భక్తులకు తిరిగి అందిస్తున్నారు సిబ్బంది. అటు భక్తులను, ఇటు టీటీడీ సిబ్బంది నుంచి అదనపు ఈఓ వెంకయ్య చౌదరి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. 98 శాతం మంది భక్తులు తమ చెప్పులను తిరిగి తీసుకువెళుతున్నామని చెప్పారు. దీంతో నూతన విధానం విజయవంతంగా అమలవుతోందని, మరో నాలుగు ప్రాంతాలలో ఇదే తరహాలో చెప్పుల కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి తెలిపారు.



(ఆధ్యాత్మిక చింతన )

# అదృష్టం బజారు వస్తువు కాదు!

**తిరుమల,ఏప్రిల్28( వెలుతురు):** ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి వెళ్ళాలి. ముందుకు పయనించాలి. అభ్యుదయం వైపు సాగిపోవాలి. ప్రగతిశీలమైన ఆలోచనలు చేయాలి. ధీర చిత్తులై విజయపథాన పురోగమించాలి' అని అధర్వవేదం మనకు దిశానిర్దేశర చేస్తోంది. దిగులుపడుతూ కూర్చుంటే లాభంలేదు. ఎవరిని వారు నిందించుకుని ఉపయోగం లేదు. అదృష్ట భాగ్యమనేది విపణిలో లభించే వస్తువు కాదు. మనకున్న వనరులతో, మన శక్తియుక్తుల్ని వినియోగించి దక్కించుకునేవారే జీవితంలో విజేతలవుతారు. ఏ జన్మలో ఏ పాపం చేశానో, ఇప్పుడిలా అనుభవిస్తున్నాను– అని భావిస్తూ నిషక్యాపర్వతని అవలంబిస్తే ఫలితం శూన్యం. ఏ పని చేపట్టినా, ముందుగా తార్కిక విశ్లేషణ అవసరం. గతం, వర్తమానం, భవిష్యత్తు అంశాల ప్రాతిపదికన జీవన వ్యవహారాల్ని తీర్చిదిద్దుకోవాలి. గతానుభవాలు నేపథ్యంగా వర్తమాన వ్యవహార శైలిని మలచుకోవాలి. అప్పుడు భవిష్యత్తు ఆశామయంగా, ఆనంద యుతంగా భాసిల్లుతుంది. ఈ క్రమానుగత ప్రణాళికనే 'విజయ దర్శనం'గా శ్రీరాముడితో వసిష్ఠుడు పేర్కొన్నాడు.



# గొర్రెల దొంగలను కఠినంగా శిక్షించాలి

## తుర్కయాంజాల్ మున్సిపాలిటీ బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ



**వెలుతురు,తుర్కయంజాల్**

తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కోహెడ గ్రామంలో తెల్లవారు జామున 3 గంటలకు రాసూరి శ్రీశైలం కురుమ గొర్రెల మంద వద్ద వారి కుమారుడు రాసూరి నవీన్,అల్లుడు రావుల శ్రీకాంత్ లు మంద వద్ద కాపలాగా నిద్రిస్తుండగా గుర్తు తెలియని దుండగులు బొలెరో వాహనం లో 10 మంది వచ్చి కత్తులతో దాడిచేసి సుమారుగా 60 నుండి 70 గొర్రెలను ఎత్తుకెళ్లారు.ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్ రాసూరి నవీన్ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు,ఇదే గ్రామంలో వారం రోజుల క్రితం కోశిక నరసింహ 30 గొర్రెలను ఎత్తుకెళ్లడం గమనార్హం ఇలా వరుస సంఘటనలు జరుగుతున్న పోలీస్ ల నిర్లక్ష్యం స్పష్టంగా కనపడుతుంది. ఇప్పటికైనా దోషులను తొందరగా పట్టుకొని శిక్షించి పోలీస్ వ్యవస్థ పైన సామాన్యులకు విశ్వాసం కలిగించే విధంగా రక్షణ కలిగించాలని, అలాగే బాధితులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లపంగి రాజు, కోహెడ సెక్టార్ అధ్యక్షులు శీలం అంగదు కుమార్, 2 వార్డు అధ్యక్షులు ఏర్పుల రవి కుమార్, సీనియర్ నాయకులు డా. యడవల్లి శ్యామ్,ఆలె మల్లేష్, సుబ్బురి రాఘవేందర్,నెలకంటి ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**వెలుతురు,తుర్కయాంజల్**

రైతులు పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూర్ గ్రామంలో జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం ఆధ్వర్యంలో వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు క్వింటాల్ కు 500 బోనస్సు అందజేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టెస్కాబ్ వైస్ చైర్మన్,డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య,గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,వైస్ చైర్మన్ సీహెచ్ భాస్కర్ చారి,మండల మాజీ వైస్ ఎంపీపీ మల్ రెడ్డి యాదిరెడ్డి, PACS చైర్మన్ చామ కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్, కొంతం వెంకట్ రెడ్డి,తుర్కయంజాల్ సహకార సంఘం సభ్యులు కృష్ణా రెడ్డి,చాపల యాదగిరి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,డీసీఎంఎస్ అధికారులు, నాయకులు ముత్యాల రాజశేఖర్, సంరెడ్డి బలవంత్ రెడ్డి,అనీల్ రెడ్డి,వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించడానికి బీఆర్ఎస్ అధినాయకత్వం సిద్ధమా

- రాష్ట్ర యువజన కాంగ్రెస్ నేత పాలగాని వెంకటేష్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 28:**




ఆదివారం బీఆర్ఎస్ సభ నుండి కేసీఆర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పెద్ద ప్రాజెక్టులు కట్టాము, సంక్షేమ పథకాలు అమలు చేశామని కేసీఆర్ చెప్పుకున్నారు. కానీ ఈ పథకాలు, ప్రాజెక్ట్ల పేరు చెప్పి 7 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసిన విషయాన్ని, వాటి ద్వారా కేసీఆర్ గారి కుటుంబం కమీషన్లు తీసుకున్న విషయాన్ని మాత్రం దాచేశారు. ఇలా కేసీఆర్ గారి కుటుంబం కమిషన్ల రూపంలో దోచుకున్న ప్రభుత్వ సొమ్మును తిరిగి ఖజానాకు రాబట్టగలిగితే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీలను అమలు చేయడానికి నిధులు అవసరం కన్నా ఎక్కువే సమాకూరుతాయి. అసెంబ్లీకి వస్తే, కాంగ్రెస్ సభ్యులు ఈ విషయంపై నిలదీస్తారనే భయంతో.. తప్పించుకు తిరుగు వాడు ధన్యుడు సుమతి అన్నట్లు కేసీఆర్ గారి వైఖరి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వానికి తొత్తులుగా మారి, హద్దులు దాటవద్దని కేసీఆర్ గారు పోలీస్ వారికి వార్నింగ్ ఇవ్వడం చాలా విడ్డూరం. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పోలీసులను తొత్తులుగా వాడుకుని, చట్ట విరుద్ధంగా పోలీసులతో ప్రత్యర్థుల ఫోన్లు టాప్పింగ్ చేయించారు. మీ ఉచ్చులో పడిన కొందరు పోలీసు అధికారులు హద్దులు దాటడం వల్ల, ఇప్పుడు దేశ సరిహద్దులు దాటి, దొంగల మాదిరిగా దాక్కోవాల్సిన దుస్థితి వచ్చింది. బీఆర్ఎస్ హయాంలో వరంగల్ బిడ్డలు శృతి, సాగర్లను కిరాతకంగా ఎన్కౌంటర్ చేయించిన కేసీఆర్ గారు, గద్దర్ గారు కలవడానికి వస్తే ప్రగతిభవన్ గేట్లను కూడా తెరవని కేసిఆర్ గారు... ఇప్పుడు మావోయిస్టులను చర్చలకి పిలవాలని కేంద్రాన్ని డిమాండ్ చెయ్యడం కేవలం అవసరవాదం.పాతికేళ్ళ బీఆర్ఎస్ ప్రస్థానంలో తెలంగాణను అభివృద్ధి చేశామని కేసిఆర్ గారు చెప్తున్నారు ఈ పాతిక సంవత్సరాలలో తెలంగాణ ఆర్థిక అభివృద్ధి కంటే కేసిఆర్ గారి కుటుంబ సభ్యుల ఆర్థిక స్థోమత ఎన్ని వేల రెట్లు పెరిగిందో చర్చించడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధం. బీఆర్ఎస్ పార్టీ పెట్టడానికి ముందు కేసిఆర్ గారి కుటుంబ సభ్యుల ఆస్తులు ఎంత.. ఇప్పుడు ఒకొక్కరి ఆస్తులు ఎన్ని వేలకోట్లకు చేరాయో సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించడానికి బీఆర్ఎస్ అధినాయకత్వం సిద్ధమా...

# భూభారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు

- **ఈ చట్టం వెనుక అందరి కృషి, శ్రమ ఉంది.**
- **ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం ఇది పేదల ప్రభుత్వం.**

**సిద్దిపేట వెలుతురు 28 ఏప్రిల్ 2025:**



సోమవారం వర్గల్ మండలంలోని శాకారం గ్రామంలో భూభారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మరియు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ లతో కలిసి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార సంబంధాలశాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గజ్వేల్ మండలంలోని కోమటిబండ మిషన్ భగీరథ ఆవరణలోని హెలి ప్యాడ్ లో హెలికాప్టర్ దిగిన మంత్రులకు జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి మరియు స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అక్కడి నుండి నేరుగా శాకారం గ్రామంలోని అవగాహన సదస్సు వేదిక వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా జిల్లా కలెక్టర్ భూభారతి చట్టం 2025 పై క్లుప్తంగా వివరించారు.

### ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కామెంట్లు:-



దేశానికి ఒక రోల్ మోడల్ భూభారతి చట్టం 2025. ఈ చట్టం వెనుక అందరి కృషి, శ్రమ ఉంది. సార్వత్రిక ఎన్నికల ముందు ధరణి స్థానంలో భూభారతి చట్టం తీసుకొస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సహా సహచర మంత్రులందరం తెలిపాము. ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం ఇది పేదల ప్రభుత్వం. ఇది ఈ అద్భుతమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చింది ధరణితో ఇబ్బందులు కష్టాలు పడ్డ రైతుల కష్టాలు ఇక తీరుతాయి. నాలుగు గోడల మధ్య తయారు చేసిన ధరణితో రైతులు ఎంతో ఇబ్బంది పడ్డారు. కానీ భూభారతి చట్టాన్ని 18 రాష్ట్రాల్లో పరిశీలించి ప్రజల ముందుకు తీసుకువచ్చి మేధావులు మేధమధనం చేసి, రిటైర్డ్ ఉద్యోగులు, అన్నదాతలు అందరి సలహాలు సూచనలు తీసుకొని అసెంబ్లీలో చర్చించి అద్భుతమైన భూభారతి చట్టాన్ని తీసుకు వచ్చాము. దీనిని పగడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదే. రెవెన్యూ అధికారులు కూడా రైతు కుటుంబాలనుండి వచ్చినవారే రైతులను ఇబ్బంది పెట్టకుండా కార్యాలయాల చుట్టూ తిప్పకుండా ప్రభుత్వ రాజ్యం లక్ష్యం మేరకు మీ మీ స్థాయిలలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెవెన్యూ అధికారులు సమస్యలు పరిష్కరించాలి. అధికారులు తప్పు చేస్తే శిక్షించే అధికారం ఈ చట్టంలో ఉంది. తాసిల్దార్ నుండి కలెక్టర్ వరకు జరిగిన నిర్ణయాలపై ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ నుండి సిసిఎల్ఏకు వరకు ఆపిల్ కు వెళ్లే అవకాశం ఉంది. రాష్ట్రంలో 4 జిల్లాల్లోని 4 మండలాల్లోని అన్ని రెవెన్యూ గ్రామాలలో పైలట్ ప్రాజెక్టుగా భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్నాము. తాసిల్దార్ నేతృత్వంలో రెవెన్యూ టీం గ్రామాలకు వెళ్లి సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ నెల 30 వ తేదీలోగా పూర్తవుతాయి. వచ్చే నెల రెండు మూడు తేదీల నుండి రాష్ట్రంలోని మిగతా 29 జిల్లాల్లో ఒక్కో మండలంలోని అన్ని గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేస్తాం. ఏ ఒక్క రైతు ఆఫీస్ కు కానీ, కోర్ట్ కు గాని, ట్రిబ్యునల్ వెళ్లనవసరం లేదు. భూములు ఉండి అత్యవసరానికి ఎకరం, అరెకరం అమ్ముకుందామన్న ఆనాడు ధరణితో ఇబ్బంది కలిగేది. నాడు సాదా బైనమాలను రెగ్యులర్ చేస్తామంటే 9 లక్షల 26,వేల మంది ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఒకరికి రెగ్యులరైజ్ కాలేదు. కానీ ఇప్పుడు సదా బైనమాలకు మోక్షం లభించనుంది. రాబోవు రోజుల్లో మనిషికి ఆధార్ లాగే రైతుల ఖాతా నెంబర్ ఇస్తాము అదే భూదార్ నెంబర్. ఆనాడు స్వార్థం కోసం రద్దు చేసిన వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థ వలన రైతులు ఆసాములు ఎంతో ఇబ్బంది పడ్డారు. మంచి ఫలితాల కోసం వీఆర్వో వ్యవస్థను మళ్లీ తీసుకు వస్తాము. రెండు, రెండున్నర వారాల్లోనే 10956 గ్రామ రెవెన్యూ అధికారులను నియమిస్తాము. త్వరలోనే భారీ మొత్తంలో సర్వేయర్లను నియమిస్తాము. లైసెన్స్ సర్వేయర్లను 6 వేల మందికి ట్రైనింగ్ మరియు లైసెన్స్ ఇచ్చి సర్వేకు ఉపయోగిస్తాము. 3, 4 రోజుల్లోనే ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను ఇస్తాము. పేదలలో పేదలు ఇల్లు నిర్మించుకోవాలి. చిత్తశుద్ధితో పేదవారి కన్నీళ్లు తుడిచే ఇందిరమ్మ ప్రభుత్వం ఇది ఇందిరమ్మ అంటేనే ఇందిరమ్మ ఇల్లు కాబట్టి మొదటి విడుతలో మంజూరయ్యే ఇండ్లను పేదలలో పేదలు నిర్మించుకోవాలి. ఈ నియోజకవర్గానికి కూడా 3500 ఇండ్లను ఇస్తాము.

### మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ,

ధరణితో రైతులు పడ్డ ఇబ్బందులు, అగచాట్లను చూసి ఇకపై రాష్ట్రంలో భూసమస్య పరిష్కారం కొరకు ఏ రైతు కూడా అవస్థలు పడకుడదని వారికి నూటికి నూరు శాతం న్యాయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పించి, భూభారతి చట్టానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ చట్టాన్ని అమలు చేయడమే కాదు దీనిపై ప్రతి రైతుకు అవగాహన కల్పించడంతో పాటు చట్టంలో అవసరమైన సవరణల కోసం ఒకే సారి కాకుండా ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ గా నియమించడం జరిగిందని తెలిపారు. ప్రజలను ఈ చట్టం గురించి చైతన్యవంతం చేసేందుకు ఇప్పటికే ఈ అవగాహన సదస్సులను నిర్వహించడం జరిగిందని మరియు అనుకున్న స్థాయిలో విజయవంతం కూడా అయ్యాయని అన్నారు , ఈ అవగాహన సదస్సుల ద్వారా రైతుల నుంచి సేకరించిన సమాచారంతో చట్టాన్ని మరింత మెరుగు పర్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గతంలో భూములను అన్యాక్రాంతం చేసుకోవడం, అమ్ముకోవడం వంటివి కోకొల్లలుగా ఉన్నాయని. భూ సమస్యల సమస్యల పరిష్కారం కొరకు రైతులు ఎక్కడికి వెళ్లాలో తెలియక, ఏ చట్టం ప్రకారం ఫిర్యాదు చేయాలో తెలియక వేలాది రూపాయలు పోగొట్టుకుని రైతులు ఆందోళన చెందారన్నారు. ఈ కార్యక్రమంలో ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదని, సమస్యను గురుంచి అధికారుల దృష్టికి తీసుకువెళితే చాలు వారే ఆ సమస్యను పరిష్కరిస్తారని అన్నారు. అధికారులు భూసమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని, ఎక్కడైనా తప్పులు జరిగినట్లు గుర్తిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,

భూమి అంటే ఒక విశ్వాసం, భూమి అంటే ఒక నమ్మకం. అలాంటి భూమికి సరైన పత్రాలు లేక ఆ భూ సమస్యల పరిష్కారం కొరకు అధికారుల చుట్టూ కోర్టుల చుట్టూ తిరుగుతూ అగౌరవ పడి, ఇబ్బందులు పడే స్థితిని భూ స్వాములు, భూ హక్కుదారులు అధిగమించాలని భూభారతి చట్టాన్ని ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. ధరణి తో భూమికి సంబంధించిన చిన్న చిన్న సమస్యలకు సైతం పరిష్కారం లభించక రైతులు అనేక అగచాట్లు పడ్డారని అన్నారు. భూమికి సంబంధించిన చిన్న సమస్యను కూడా పరిష్కరించే అవకాశం లేని ధరణి ని బంగాళాఖాతం లో వేసి భూ ఆసాములను ఎక్కడ అగౌరవ పరచకుండా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే భూభారతి చట్టం 2025 ని నేరుగా, చట్టబద్ధంగా, పారదర్శకంగా అమలు చేయడం జరిగిందని స్పష్టం చేసారు. ఇప్పటికే ఈ చట్టం గురుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు ఈ చట్టం గురించి తెలిసేలా అనేక అవగాహన సదస్సులను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ భూములు, దేవాలయ, బంజరు భూములు కబ్జాకు గురయ్యాయని గుర్తించినట్లైతే ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, గజ్వేల్ ఆర్డీఓ చంద్రకళ, రెవిన్యూ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రంలో నీడ కొరకు పందిరి వేసి రైతులకు, హమలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 28**

మండలంలోని పల్లివాడ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు, హమాలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ధాన్యం కొనుగోలు సెంటర్లో రైతుల నీడ కొరకు పందిరి వేయించి మంచినీళ్లు కూడా పెట్టినారు. ఈ సందర్భంగా రామన్నపేట పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు ఆలస్యం చేయకుండా శుభ్రపరచిన ధాన్యాన్ని సీరియల్ ప్రకారం వెంటనే కాంట వేసి లోడు చేసి పంపాలని ,కాంట పూర్తయిన వెంటనే రైతు యొక్క వివరాలను వెంటనే ట్యాబ్ నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. అకాల వర్షాలు కురుస్తున్నాయి కావున రైతులు మార్కెట్లోని ధాన్యాన్ని తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి రామన్నపేట వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, గంగుల రాజిరెడ్డి, గుత్త నరసింహారెడ్డి, ఎం డి అక్రమ్, ఎం డి రేహాన్, ఎం డి జమీరుద్దీన్, పున్న రమేష్, పృథ్వి తదితర ప్రజాప్రతినిధులు రైతులు మహిళలు పాల్గొన్నారు.

## ఆఖిల భారతీయ స్వర్ణకార సంఘ్ కు ఎన్నికైన పూర్ణాచారి, రవీంద్ర చారి



**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 28:**

బీహార్ రాష్ట్రంలోని బుద్ధగయలో ఆదివారం జరిగిన అఖిల భారతీయ స్వర్ణకార్ సంఘ్ జాతీయ శాఖ అధ్యక్షులు యశ్పాల్ చౌహాన్ అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి రవివర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి పధాధికారులచే ప్రమాణ స్వీకారమహోత్సవం లో స్వర్ణకార సంఘం సౌత్ ఇండియా ఇన్చార్జి జల్లపల్లి పెంటయ్య చారి సమక్షంలో రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షులు వింజమూరి రాఘవాచారి , ప్రధాన కార్యదర్శి చేపూరి వెంకటస్వామి ప్రతిపాదనలో ఉమ్మడి జిల్లా నుండి బ్రహ్మశ్రీ కందుకూరి పూర్ణాచారి జాయింట్ సెక్రెటరీ గా, బ్రహ్మశ్రీ శ్రీరామోజు రవీంద్ర చారి జాతీయ మెంబర్ గా ఎన్నికయ్యారు. వీరందరికీ నియమాక పత్రం అందించి , ప్రమాణస్వీకారం చేయించడం జరిగిందని ఇంచార్జి పెంటయ్యా చారి తెలిపారు. వీరి ఎంపిక పట్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్వర్ణకార సంఘ బాధ్యులు, విశ్వబ్రాహ్మణ సంఘం బాధ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## మన్ననూరు గ్రామంలో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న అమ్రాబాద్ పోలీసులు



**వెలుతురు, అమ్రాబాద్ ఏప్రిల్ 28:**

అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూరు గ్రామంలో అమ్రాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ ఎస్సై రజిత జిల్లాలోని పోలీసు విభాగం నుండి భాస్కర్, వినోద్ రెడ్డి,డబ్ల్యూ పి సి సి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఫూలే సినిమా థియేటర్లలో విడుదల పట్ల హర్షం వ్యక్తం చేసిన బీసీ నేత జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 28:**

ఎన్నో అడ్డంకులను అధిగమించిన తర్వాత భారతదేశం అంతటా కొన్ని సన్నివేశాలకు సంబంధించి బ్రాహ్మణ సంఘాల అభ్యంతరాల మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (CBFC) దాదాపు 30 నిమిషాల సినిమాను తొలగించి ఫూలే సినిమాను విడుదల చేయడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ సంస్కర్త చరిత్ర నిజంగా ప్రశంసించదగినదని వారి కాలంలో జరిగిన సన్నివేశాలను కళ్ళకు కట్టినట్లు చూపించారని దర్శకుడు అద్భుతంగా సినిమాను తీశారని అన్నారు.అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి ఫూలే దంపతులు చేసిన త్యాగం,సహకారం,బాలికల విద్య,అంటరాని పిల్లలకు పాఠశాలలు నెలకొల్పి భారతదేశం లోనే పుణ్య దంపతులుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్తు రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్ ఓయూ జేఏసీ చైర్మన్ బండి నరేష్ మాల మహానాడు అధ్యక్షులు చంద్రమోహన్ రాయ్ బీసీ విద్యార్థి సంఘం నాయకులు రవీందర్ పాల్గొన్నారు

# భారతదేశంలో గర్భవతులకు శ్రీమంతాలు ఒక విశిష్టం స్థానం

### మాజీ తాజా సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 28**

భారతదేశంలో గర్భవతులకు శ్రీమంతాలు ఒక విశిష్ట స్థానం ఉందని, రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ గోదాసు శిరీష, పృథ్వీరాజ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ లో పోషణ పక్వాడలో భాగంగా పట్టణ కేంద్రంలోని గర్భవతులకు సామూహిక శ్రీమంత కార్యక్రమం ను మాజీ సర్పంచ్ గోదాసు శిరీష, పృథ్వీరాజ్ ఏర్పాటు చేసి, గర్భవతులకు శ్రీమంతాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,మన దేశ పూర్వీకులు శ్రీమంతాలు నిర్వహించి తల్లి పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం కొరకు, వివిధ రకాల పండ్లు, పిండి వంటలతో వారికి సంపుష్టి గా అందించి దీవించేవారు. ఇటువంటి కార్యక్రమం అంగన్వాడి కేంద్రాల్లో ఏర్పాటు చేసి పౌష్టిక ఆహార లోపం, రక్తహీనత లేకుండా ప్రభుత్వం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గర్భిణీ స్త్రీలు రేడియేషన్ ప్రభావం లేకుండా సెల్ఫోన్లకు దూరంగా ఉండాలని, ఇది పిల్లల ఎదుగుదలకు ప్రభావం చూపుతుందని అన్నారు. బయటి కలుషిత ఆహార పదార్థాలను తినకుండా పౌష్టిక పదార్థాలు కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలు ,బాలింతలు ఆరోగ్య సిబ్బంది అంగన్వాడి టీచర్లు అందించే సూచనలను సలహాలను పాటిస్తూ, ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందాలని ఆమె సూచించారు. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపాలని ఆమె అన్నారు. ఆటపాటలతో నర్సరీ, ఎల్కేజీ ,యూకేజీ విద్యను అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహిస్తున్నారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పౌష్టికాహార లోపం లేని, రక్తహీనతలేని తరిమి కొట్టి ఆరోగ్యవంతమైన రామన్నపేట ను నిర్మించుకుందామని, ఆమె పిలుపునిచ్చారు. ఎస్ సి



డి పి ఓ మీర్జా సమీరా, వైద్యాధికారులు యశస్విని,అనితలు మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను, అంగన్వాడీల ద్వారా అందిస్తున్న పోషక ఆహారంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బిడ్డ పుట్టిన తర్వాత తల్లిపాలపై అవగాహన వెయ్యి రోజుల సంరక్షణ కార్యక్రమం పై గర్భవతులకు అవగాహన కల్పించారు. లింగ వివక్ష చూపరాదన్నారు. గర్భిణీలు కచ్చితంగా అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికమైన భోజనమును చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సూపర్వైజర్ హేమలత, ఏఎన్ఎం మంజుల, ఉపేంద్ర, అంగన్వాడీ టీచర్లు, గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడుపై కేసీఆర్ వ్యాఖ్యలు సరికావు

- రూ.16వేల కోట్ల.. మిగులు బడ్జెట్ తో ఉన్న ఈ రాష్ట్రాన్ని దాదాపు రూ.10లక్షల వేల కోట్ల అప్పు నేడు
- చంద్రబాబుపై ఆరోపణలు చేసే స్థాయి కేసీఆది ది కాదు
- టిడిపి జాతీయ ప్రచార కార్య దర్శి జె.దశరథ్



**వెలుతురు,హైదరాబాద్ 28ఏప్రిల్ :**

టిడిపి అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పై బిఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ నిన్న జరిగిన బహిరంగ సభలో చేసిన ఆరోపణలు సరికా వని టిడిపి జాతీయ ప్రచార కార్య దర్శి జె.దశరథ్ ఖండించారు. సోమ వారం నల్లకుంటలో ఆయన మాట్లా డుతూ... ఆనాటి అసెంబ్లీలో చంద్ర బాబు నాయుడు తెలంగాణ ప్రత్యే క రాష్ట్రంపై ఉసే మాట్లాడొద్దని అ న్నాడని బహిరంగ సభలో కేసీఆర్ పేర్కొనడం సరికాదని వ్యాఖ్యానిం చారు. మహోన్నతమైన స్థాయిలో ఉన్నటు వంటి చంద్రబాబు నాయు డుపై ఇలాంటి ఆరోపణలు చేయ డం కేసీఆర్ కు తగదని ఆయన హె చ్చరించారు. ఆనాడు సమైక్య తె లంగాణ అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా నారా చంద్రబాబు నా యుడు మాట్లాడుతూ తెలుగు రాష్ట్ర విభజిత సమయంలో నాకు రెండు రాష్ట్రాలు రెండు కండ్లు అని అన్న మాట అసెంబ్లీలో ఆన్ ది రికార్డులో ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ విషయం పై కేసీఆర్ ఆనాటి మాటలను మ రిచిపోయి తెలంగాణ ప్రజలను త ప్పు తోవ పట్టించే విధంగా ప్రసం గించారని ఆయన పేర్కొన్నారు. ఆనాడు సమాఖ్య ఆంధ్రప్రదేశ్ విభజిత సమయంలో తెలంగాణకు మిగులు బడ్జెట్ రూ.16వేల కోట్ల రూపాయలు మిగులు బడ్జెట్ తో ఉన్న ఈ రాష్ట్రాన్ని దాదాపు రూ.10లక్షల వేల కోట్ల అప్పును తెలంగాణ ప్రజలకు ఇచ్చిన చరిత్ర మీది కాదా అని ఆయన ప్రశ్నించా రు. నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మనిషిపై దాదాపు 3 లక్షల నుంచి 4 లక్షల వరకు అప్పు అప్పు చేశారని గణాంకాల లెక్కల ప్రకారం ఉందని వివరించారు. సమైక్య ఆంధ్రప్రదేశ్ సమయంలో చంద్రబాబు నాయు డు చేసిన అనేక అభివృద్ధి పనులు ఒక్కసారి పునః పరిశీలన చేసుకో వాలని, ఆ సమయంలో ప్రజలపై ఏలాంటి అప్పు మోపలేదని, అలాం టి గొప్ప వ్యక్తిపై ఆరోపణలు చేయ డం మానుకోవాలని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు ఎస్ గో పి, భవాని శ్రీనివాస్, నరసింహగౌడ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అధికారం పోయినా అహంకారం తగ్గలేదు

- అధికారం పోయినా అహంకారం తగ్గలేదు
- కెసిఆర్ తీరుపై మండిపడ్డ మంత్రి పొంగులేటి

**గజ్వేల్,ఏప్రిల్28( వెలుతురు):**

అధికారం కోల్పోయినా కెసిఆర్‌కు ఇంకా అహంకారం తగ్గలేదని, కడుపు నిండా విషం నింపుకొని..మంచి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిప్పులు చెరిగారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా, వర్గల్ మండలం, శాకారం టిజిఆర్ గార్డెన్స్‌లో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయనతోపాటు- మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన దేవత సోనియా గాంధీకి సాష్టాంగ ప్రణామం చేసిన కెసిఆర్.. కాలం తిరగబడి ప్రజలు బుద్ధి చెప్పడంతో కాంగ్రెస్‌ను విలన్‌గా చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఖజానాను నిండా ముంచిన కెసిఆర్ కనీసం గ్రామస్థాయి సర్పంచులకు కూడా బిల్లు ఇవ్వకపోగా, తప్పును తమపై నెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో నియంతలా వ్యవహరించిన కెసిఆర్ సొంత పార్టీ ఎంఎల్ఎలను కూడా కలిసేందుకు ఒప్పుకోలేదని వ్యాఖ్యానించారు. ఇపుడు తగుదునమ్మా అంటూ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. రైతులు ఆత్మగౌరవంతో బ్రతికేందుకే తాము భూ భారతి చట్టం తీసుకువచ్చామని, తమ అక్రమాలు బయటపడతా యనే బిఆర్ఎస్ నేతలు గగ్గోలు పెడుతున్నారని వ్యాఖ్యానించారు. తాము రైతులకురూ.2 లక్షల రుణమాఫీ చేసినందుకా, మహిళలు ఉచిత ప్రయాణం చేస్తున్నందుకా, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నందుకా, పేదలకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ ఇస్తున్నందుకా, మీ ఏడుపులు, పెడబొబ్బలు అంటూ కెసిఆర్ ను ప్రశ్నించారు. రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టు-కోగా, గజ్వేల్ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు కేటాయిస్తున్నట్లు- తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మనూ చౌదరి, అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్, ఎంఎల్ఎ నాయిని రాజేందర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ- అధ్యక్షుడు తుకుంట నర్సారెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, నాయకుడు భూమ్ రెడ్డి ఎలక్షన్ రెడ్డి, గజ్వేల్, వంటిమామిడి, కొండపాక మార్కెట్ కమిటీ- ఛైర్మన్లు నరేందర్ రెడ్డి, విజయ మోహన్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్‌డిఓ చంద్రకళ, తహసిల్దార్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## దత్తగిరిలో మహా రుద్రయాగం ప్రారంభం

- యజ్ఞంలో పాల్గొన్న ఝరాసంగం ఎస్ఐ నరేష్
- పీడ విముక్తి అయ్యేంతవరకు యజ్ఞం
- మహా మండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 28:**

దేశాన్ని పట్టి పీడిస్తున్న దుష్ట శక్తుల నుండి విముక్తి కలిగించాలని కోరుతూ మహా రుద్రయాగాన్ని ప్రారంభించినట్లు దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి మహామండలేశ్వర్ డాక్టర్ 1008 సిద్దేశ్వరానందగిరి మహారాజ్, వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ తెలిపారు. సోమవారం వేద మంత్రోచ్ఛారణల మధ్య వైదిక పాఠశాల విద్యార్థులు ఈ మహా రుద్రయాగ క్రతువును ప్రారంభించారు. గణపతి పూజ, గోపూజ, యాగశాల ప్రవేశం, అనంతరం ఉదయం 10:30గంటలకు ప్రారంభమైన యాగం మధ్యాహ్నం 12 గంటలకు పూర్ణాహుతితో ముగిసింది. ప్రతిరోజు యజ్ఞం నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. దేశానికి దుష్ట శక్తుల నుండి విముక్తి లభించే వరకు రుద్ర యజ్ఞం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఝురాసంగం ఎస్సై నరేష్ పాల్గొని పూర్ణాహుతి చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు హాజరయ్యారు.

## సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

- సోనియా గాంధీని విమర్శించడం సిగ్గు చేటు
- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి
- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం




**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 28**

తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత సోనియా గాంధీకే దక్కుతుందని, ఆమెను విమర్శించడం కెసిఆర్ కు సిగ్గుచేటని, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని, సోనియా గాంధీ చిత్రపటానికి ఎమ్మెల్యే వేముల వీరేశం తో కలిసి పాలాభిషేకం చేశారు.ఏ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సోనియా గాంధీ ప్రత్యేక చొరవ వల్లే, రాష్ట్ర ఏర్పాటు జరిగిందని, స్పష్టం చేశారు. రాష్ట్ర ఏర్పాటులో ఆరోజు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కృషిని ఎవరు మరువకూడదని, గుర్తు చేశారు.రాజీవ్ గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణాలు అర్పించిందన్నారు.అధికారం కోల్పోయినా కెసిఆర్ కు ఏమాత్రం అహంకారం తగ్గలేదని అన్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్. మళ్ళారెడ్డి ,టౌన్ ప్రెసిడెంట్. ఎండి. జిమ్మిరుద్దీన్ ,పున్న రమేష్, గోదాసు పృథ్వి రాజ్, వనం చంద్రశేఖర్, ఎండి. రెహన్, , ఎండి.నాసర్, ఎండి.అక్రమ్,కోట, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న రెండు నీటి ట్యాంకి నిచ్చెనలను, తొలగించి నూతన నించెను ఏర్పాటు చేయాలని వినతి పత్రం

- జిల్లా జాయింట్ కలెక్టర్ వీరారెడ్డికి వినతి పత్రం



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 28**

నీర్నెముల గ్రామంలో గ్రామ ప్రజల సౌకర్యార్థం ఉపయోగపడే రెండు మంచి నీటి ట్యాంకుల పైకి వెళ్ళే నిచ్చెనలు శిథిలావస్థలో, ఉన్న వాటి స్థానంలో నూతన నిచ్చెనలు ఏర్పాటు చేపించి సమస్యను పరిష్కరించాలని, నీర్నెముల నుండి కొత్త గూడెం (లక్ష్మాపురం ) వెళ్ళే దారిలో ఆసీప్ నహర్ కాల్వపై (ఆలద్రి)నూతన బ్రిడ్జి నిర్మించి నీర్నెముల గ్రామం నుండి కొత్త గూడెం వరకు బి.టి రోడ్డును ఏర్పాటు చేయగలరని, తలుపుల అవతలి భూములకు వెళ్ళే రైతాంగానికి అనువుగా తలువుల వద్ద నూతన బ్రిడ్జి ఏర్పాటు చేయించగలరని,నీర్నెముల,రామన్నపేట మధ్యలో ఉన్న కుమ్మరి కుంటకు రోడ్డు ఇరువైపులా రక్షణ గోడలు నిర్మించి ప్రమాదాలు జరగకుండా చూడాలనీ, శిథిలావస్థలో ఉన్న పాత పాఠశాల భవనం వద్ద నూతన భవనం నిర్మించి లైబ్రరిని ఏర్పాటు చేయించగలరనీ, శిథిలావస్థలో ఉన్న హాస్పిటల్ స్థానంలో నూతన భవనం నిర్మించి ప్రజలకు వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడగలరని, కోరుతూ సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి కి వినతి పత్రం అందచేయడం జరిగింది.వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్ మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి నాగటి అంజయ్య, సీనియర్ నాయకులు బండ జగన్మోహన్ రెడ్డి, నేమనంది లింగయ్య, నాగటి లక్ష్మణ్, పాల్వాయి చంద్రశేఖర్ రెడ్డి, ఏభూషి రవి తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మహిళా లకు షాది ముబారక్ చెక్కులను అందించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 28:**
సోమవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ షీట్ నెంబర్ 4 ఫరీద్ బస్తీకి చెందిన నసీం సుల్తానా కి హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామానుగౌడ్ ఎమ్మార్వో సంధ్యారాణితో కలిసి షాది ముబారక్ చెక్కులను అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేష్ ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు

# భూభారతితో ధరణి సమస్యలకు చెక్

- నిజాంసాగర్ సదస్సులో జుక్కల్ ఎమ్మెల్యే



**నిజాంసాగర్,ఏప్రిల్28( వెలుతురు):**
రైతుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు తెలిపారు. నిజాంసాగర్ మండల కేంద్రంలో సోమవారం జరిగిన భూభారతి అవగాహన సదస్సుకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఎడ్ల బండిపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ధరణి కంటే భూభారతి రైతులకు ఎంతో ప్రయోజనాన్ని చేకూరుస్తుందని చెప్పారు. ఆనాటి చట్టంలో లొసుగులు కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు, కష్టాలు పడ్డ మాట వాస్తవం అని అన్నారు. దాని వల్ల గత ఎన్నికల్లో ఆనాటి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణమే ప్రజల సమస్యల పరిష్కారానికి, పేదవాడి కన్నీరు తుడిచే విధంగా ప్రజలందరికీ ఉపయోగపడే నిజమైన చట్టాన్ని భూ భారతిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రజలకు అంకితం చేశామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 5 లక్షల 45 వేల దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. భూ సమస్యల కోసం రైతులు అధికారుల చుట్టూ తిరగనవసరం లేకుండా తహశీల్దార్లు ప్రతి గ్రామంలో రెవెన్యూ సభలు నిర్వహించడం ద్వారా దరఖాస్తులను సేకరించి వాటి పరిష్కరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, పిట్లం మార్కెట్ కమిటీ- ఛైర్మన్ మనోజ్ కుమార్, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# పహల్గాం దాడి నేపథ్యంలో కాంగ్రెస్ మార్గదర్శకాలు

- పార్టీ లైన్ దాటి మాట్లాడ వద్దని నేతలకు సూచన



**న్యూఢిల్లీ,ఏప్రిల్28( వెలుతురు):**
పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో విపక్ష కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమవుతోన్నాయి. ఆ నాయకుల వ్యాఖ్యల కారణంగా.. ఆ పార్టీ తీవ్ర విమర్శల ఎదుర్కొవలసి వస్తుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం స్పందించింది. పార్టీ మార్గదర్శకాలను కట్టుబడి ఉండాలని నేతలకు స్పష్టం చేసింది. అందుకు భిన్నంగా వ్యాఖ్యలు చేయవద్దంటూ పార్టీ నేతలకు అధిష్టానం స్పష్టంగా సూచించింది. ఈ మేరకు పార్టీ అధిష్టానం సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్యతోపాటు- ఆయన కేబినెట్‌లోని మరో మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. వీరిద్దరి వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. ఆ క్రమంలో ఈ దాడులపై పార్టీ వైఖరిపై సర్వత్ర గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టానం దిద్దుబాటు- చర్యలకు శ్రీకారం చుట్టింది. అందులోభాగంగా పార్టీ నిర్ణయానికి కట్టు-బడి ఉండాలని నేతలకు స్పష్టం చేసింది. అంతేకానీ.. ఎవరి నిర్ణయాలు వారు బాహటంగా చెప్పకూడదని సూచించింది. పహల్గాం దాడి ఘటనపై భవిషత్తులో పార్టీ చేసే ప్రకటనకు నిబద్ధతో కట్టు-బడి ఉండాలని నాయకులను ఆదేశించింది. ఏప్రిల్ 22వ తేదీన జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఐదు నుంచి ఆరుగురు తీవ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో 26 మంది మరణించారు. ఈ ఉగ్రదాడితో దేశం యావత్తు ఒక్కసారిగా ఉలిక్కి పడింది. ఈ నేపథ్యంలో భారత్ పాకిస్థాన్ మధ్య సంబంధాలు క్షీణించాయి. ఇరు దేశాల మధ్య సంబంధాలు ఉప్పు నిప్పుగా మారాయి. పాకిస్తాన్‌తో యుద్ధం అవసరం లేదని, దీనికి బదులుగా భద్రతా వ్యవస్థను బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కోరారు. ఈ వాఖ్యలు వివాదానికి దారి తీశాయి. దీంతో ఆయన స్పందించారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆరోపించారు. అనివార్యమైతే..పాకిస్థాన్‌పై భారత్ యుద్ధం చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు.

# వి వై ఎం ఎల్ అమృత ధార ట్రస్ట్ సేవా కార్యక్రమాలు అభినందనీయం

- మైనంపల్లి హనుమంతరావు



**మల్కాజిగిరి వెలుతురు ఏప్రిల్ 28:**
మల్కాజిగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జర్నలిస్ట్ మనోహర్ సోదరుడు కీర్తిశేషులు బోడికే నరేష్ 4వ వర్ధంతి సందర్భంగా సోమవారం వి వై ఎం ఎల్ అమృత ధార ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆస్పత్రిలోని రోగులకు పండ్లు,బ్రెడ్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు,ఎం జె ఎఫ్ జాతీయ ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ హాజరయ్యారు.వారి చేతుల మీదుగా నరేష్ కుటుంబ సభ్యులు,స్థానిక నాయకులుతో కలసి రోగులకు బ్రెడ్,పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ ట్రస్ట్,కుటుంబ సభ్యులు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందించదగ్గ విషయమని మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు అందించాలని



సమాజ సేవ చేస్తే అంత మంచే జరుగుతుంద తెలిపారు. అనంతరం తిప్పారపు లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ జర్నలిస్ట్ మనోహర్ కుటుంబ సభ్యులు ఇలాంటి సేవా కార్యక్రమాలు కాకుండా వర్గీకరణ ఉద్యమంలో కూడా ముందున్నారని సమాజంలో కష్టపడే తత్వాన్ని తెలుసుకున్న వారే సేవను చేయగలుగుతారని వారి సేవలు ఉద్యమానికి,ప్రజలకు ముందు మరిన్ని అందించాలని కోరుతున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ సునీత,ఎ ఓ డాక్టర్ సంగీత్ కుమార్,సీనియర్ హైకోర్టు అడ్వకేట్ నజీర్ హైమద్,ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా నాయకులు విజయ రావు మాదిగ, ఎంజీఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి రామకృష్ణ, సీనియర్ జర్నలిస్టు సంగమేశ్వర్,విశాల్ యాదవ్, తేజ,కుమ్మరి



రాజు,మహేందర్ యాదవ్,జ్యోతి కుమార్,తుపాకుల రమేష్, వెంకటరమణ,కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్,కాంగ్రెస్ నాయకులు లక్ష్మి కాంత్ రెడ్డి, వెంకటేష్ యాదవ్,బి కే శ్రీనివాస్,జీడి సంపత్,పిట్టల నాగరాజు, శ్రీనివాస్,మాదాసు ఆంజనేయులు,జన్ను సాగర్, మాదాసు ఇస్తారి,యాది నాతో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయాం

- కాశ్మీర్ అసెంబ్లీలో సీఎం ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యలు
- మృతులకు ఘనంగా నివాళి అర్పించిన అసెంబ్లీ

**శ్రీనగర్,ఏప్రిల్28( వెలుతురు):**
పహల్గామ్ ఉగ్ర దాడిని ఖండిస్తూ జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ తీర్మానం చేసింది. మృతులకు ఘనంగా నివాళి అర్పించింది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆసక్తికర ప్రసంగం చేశారు. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత దేశంలోని ప్రతి ప్రాంతం ఆవేదనకు గురైందన్నారు. ఉత్తరం నుంచి దక్షిణం వరకు.. తూర్పు నుంచి పడమర వరకు ఇలా ప్రతి ప్రాంతం దిగ్భ్రాంతికి గురైందని గుర్తుచేశారు. ఉగ్ర దాడి తర్వాత కాశ్మీర్ అంతా ఐక్యంగా ఉందని గుర్తుచేశారు. ఇక లోయలో ఉగ్రవాదం అంతం కావడం ఖాయమన్నారు. ఇక ఉగ్ర దాడిలో చనిపోయిన 26 మంది పేర్లను సభలో చదివి వినిపించారు. ఈ దాడిలో తండ్రులను కోల్పోయిన పిల్లలకు తాను ఏం సమాధానం చెప్పాలని ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. ప్రభుత్వం బాధ్యతగా పర్యాటకులను ఆహ్వానించింది.. కానీ వారికి భద్రత కల్పించలేకపోయామన్నారు. క్షమాపణ చెప్పడానికి కూడా మాటలు రావడం లేదని.. తండ్రులను కోల్పోయిన పిల్లలకు గానీ.. భర్తలను కోల్పోయిన వితంతువులకు ఏం సమాధానం చెప్పాలన్నారు. తాము ఏం తప్పు చేశామని వాళ్లంతా అడుగుతున్నారని.. సమాధానం చెప్పలేకపోతున్నామని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అతిథులను కాపాడటంలో తాను విఫలమయ్యానని జమ్మూకశ్మీర్‌కు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. కానీ, ఆ 26 మంది ప్రాణాలను అడ్డం పెట్టుకొని తాను రాష్ట్రహోదాను డిమాండ్ చేయబోనని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని జాతి తీవ్ర వేదనల్లో ఉన్నప్పుడు కాకుండా.. మరేదైనా రోజు లేవనెత్తుతానని చెప్పారు. పహల్గాం దాడిపై చర్చించేందుకు అక్కడి అసెంబ్లీ నేడు అత్యవసరంగా



సమావేశమైంది. ఈ సందర్భంగా ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ ఇలాంటి దాడులు గతంలో చాలా చూశాం. కానీ, బైసరన్‌లో ఇంత పెద్ద స్థాయిలో దాడి చేయడం మాత్రం 21 ఏళ్లలో ఇదే తొలిసారి. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఎలా క్షమాపణలు చెప్పాలో కూడా తెలియడం లేదు. రాష్ట్రానికి వచ్చిన పర్యాటకులను సురక్షితంగా తిరిగి పంపాల్సిన బాధ్యత మాదే. నేను ఆ పనిచేయలేకపోయాను. క్షమాపణలు చెప్పేందుకు నా వద్ద మాటలు కరవయ్యాయిపహల్గాం ఘటన తర్వాత ఏ ముఖం పెట్టు-కొని రాష్ట్రహోదాను డిమాండ్ చేయాలి. నా రాజకీయాలు అంత చౌకబారువి కాదు. గతంలో రాష్ట్ర హోదా అడిగాము.. భవిష్యత్తులో కూడా అడుగుతాము. కానీ, 26 మంది చనిపోయారు.. ఇప్పుడు రాష్ట్ర హోదా ఇవ్వండి అని కేంద్రాన్ని అడగడం సిగ్గుచేటన్నారు. ప్రజలు మాకు మద్దతు ఇస్తే.. మిలిటెన్సీ, ఉగ్రవాదం అంతమవుతాయి. ఇది దానికి ఆరంభం. ఈ ఉద్యమానికి హాని కలిగించేది ఏదీ మాట్లాడకూడదు, చేయకూడదు. మేము మిలిటెన్సీని తుపాకులతో అదుపు చేయగలం.. కానీ, మాకు ప్రజల మద్దతు అవసరం అని అబ్దుల్లా అసెంబ్లీలో పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, పర్యాటకశాఖ మంత్రిగా వారి కాపాడలేకపోయానన్నారు. ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలోని బైసరన్ లోయలో సేదతీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఈ క్రమంలో వారి మతం అడిగి మరీ ఈ దారుణానికి ఒడిగట్టడం సంచలనంగా మారింది. ప్రభుత్వ చర్యలకు ప్రతిపక్ష నాయకుడు సునీల్ శర్మ ప్రశంసించారు. అలాగే ఉగ్రవాద దాడిని ఖండించారు. అఖిలపక్ష సమావేశాన్ని పిలిచినందుకు ముఖ్యమంత్రిని, ప్రత్యేక సమావేశాన్ని పిలిచినందుకు అసెంబ్లీ స్పీకర్ అబ్దుల్ రహీం రాథర్‌ను ప్రశంసించారు.

# అంగన్‌వాడీల్లో పిల్లల శాతం పెరగాలి

- నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు పనిచేయాలి
- అధికారులతో సమీక్షలో మంత్రి సీతక్క స్పష్టీకరణ

**హైదరాబాద్,ఏప్రిల్28( వెలుతురు):**
మహిళా శిశు సంక్షేమ శాఖలోని అన్ని విభాగాలు నిర్దిష్ట గడువును నిర్దేశిరచుకుని ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని మంత్రి సీతక్క అన్నారు. చివరి నిమిషంలో నిర్ణయాలు తీసుకోవడం వల్ల శాఖకు కేటాయించిన బడ్జెట్‌ను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోలేకపోతున్నామని చెప్పారు. అందువల్ల ఎప్పటికప్పుడు బడ్జెట్‌ను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి మూడు నెలలకోసారి పూర్తిస్థాయి సమీక్ష సమావేశం నిర్వహిస్తాం. ఈ ఏడాది నిర్దేశిరచుకున్న లక్ష్యాలను పూర్తిచేసే దిశలో పనిచేయాలి. ఆరేండ్లలోపు చిన్నారులంతా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉండేలా చూడాలి. ఈ ఏడాది అంగన్‌వాడీల్లో హాజరు శాతం పెరగాలి. పిల్లల హాజరును మరో 30 శాతం పెంచేలా పెట్టు-కున్న లక్ష్యాన్ని చేరుకోవాలి. తద్వారా చిన్నారుల్లో పోషకార లోపాన్ని నివారించవచ్చు. పిల్లల దత్తత పక్రియను వేగవంతం చేయాలి. దత్తత ఇచ్చేలోపు, పిల్లల సంరక్షణ బాధ్యతను స్వీకరించేందుకు ముందుకు వచ్చే వారిని ప్రోత్సహించాలి. ఆ చిన్నారుల సంరక్షణ బాధ్యతలు చూసుకునే వారికి ఆర్థిక చేయూతనిచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం. దివ్యాంగులకు అత్యవసరమైన సర్జరీలను



ప్రభుత్వమే చేయిస్తుంది. అనుగుణంగా దివ్యాంగులను గుర్తించి అధికారులు సర్జరీ ఏర్పాట్లు- చేయాలి. రాజీవ్ యువ వికాస పథకంలో దివ్యాంగులకు 5 శాతం కేటాయిస్తున్నాం. ఈ అవకాశాన్ని వారు వినియోగించుకోవాలి. కుటు-ంబంలో దివ్యాంగులుంటే వారి పేరు మీదే ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే అంశం పరిశీలనలో ఉంది. అంగన్‌వాడీలకు సరఫరా అయ్యే ఆహార నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు, మరింత రుచి కరంగా మార్చేందుకు ఎన్ఐఎన్, యూనిసెఫ్ వంటి సంస్థలు, నిపుణులతో కమిటీ- వేశాం. వారి నివేదిక ఆధారంగా అంగన్‌వాడీలకు సరఫరా అవుతున్న ఆహారంలో మార్పులు, చేర్పులు చేస్తాం. 14 నుంచి 18 ఏండ్లలోపు కిషోర బాలికలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పల్లిపట్టీ-, చిరుధాన్యాల పట్టీ-లు అందిస్తాం. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఆసిఫాబాద్, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ పథకాన్ని అమలు చేస్తాం. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో 23 మొబైల్ అంగన్‌వాడీ వాహనాలను ఏర్పాటు- చేసి అర్హులందరికీ గుడ్లు, ఆహారం చేస్తున్నాం. టేక్ హోమ్ రేషన్ ఇవ్వడమే కాకుండా.. ఆ ఇండ్లను అంగన్‌వాడీ సిబ్బంది సందర్శించి సరఫరా చేసిన ఆహారాన్ని తీసుకుంటున్నారా లేదా పరిశీలించి అవగాహన పెంచాలి. కిశోర బాలికలతో స్వయం సహాయక బృందాలను ఏర్పాటు- చేస్తున్నాం. వారికి కూడా పౌష్టికాహారంపై అవగాహన పెంచాలి. మహిళల్లో ఎనిమియాను ఐదు శాతం తగ్గించేల చర్యలు చేపట్టాలి. ప్రతి మండలంలో కనీసం 3 అంగన్‌వాడీ భవనాలను నిర్మించే పనులను ప్రారంభించాలని అధికారులకు సూచించారు.

# ఆపరేషన్ కగార్ ఆపాలి

## - ఎమ్మెల్యే నాయిని



**ములుగు,ఏప్రిల్28( వెలుతురు):** కర్రెగుట్టలో ఆపరేషన్ కగార్ ఆపాలని ఎంఎల్ఎ నాయిని రాజేందర్ డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఫామ్‌హౌస్‌లో కేంద్రం సోదాలు చేస్తే కోట్లాది రూపాయలు దొరుకుతాయని ఆరోపణలు చేశారు. కాళేశ్వరం డబ్బులతో సభలు పెడుతున్నారని దుయ్యబట్టారు. వరంగల్ బిఆర్ఎస్ సభలో జయశంకర్ ఫొటో పెట్టకుండా అవమానపరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 10 ఏళ్లలో బిఆర్ఎస్ చేయని అభివృద్ధి 16 నెలల్లో చేసి చూపించామని, బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభ పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని దుయ్యబట్టారు. పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలతో వెయ్యే ఏండ్ల విధ్వంసం చేశారని మండిపడ్డారు.

# మరికొన్ని నామినేటెడ్ పోస్టుల భర్తీ

- డిసిసిబి, డిసిఎంఎస్ చైర్మన్ల నియామకం

**అమరావతి,ఏప్రిల్28( వెలుతురు):** ఏపీలో పలు నామినేటెడ్ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. 10 జిల్లాలకు సహకార బ్యాంకు (డీసీసీబీ), జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాల (డీసీఎంఎస్) ఛైర్మన్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీకాకుళం డీసీసీబీ ఛైర్మన్‌గా శివ్వల సూర్యనారాయణ (తెదేపా), విశాఖ డీసీసీబీ ఛైర్మన్‌గా కోన తాతారావు (జనసే) నియమితులయ్యారు.డీసీసీబీ ఛైర్మన్లుగా నియమితులు అయిన వారిలో విజయనగరం - కిమిడి నాగార్జున (తెదేపా), గుంటూరు - మాకినేని మల్లికార్జునరావు (తెదేపా),కృష్ణా - నెట్టెం రఘురామ్ (తెదేపా), నెల్లూరు - ధనుంజయరెడ్డి (తెదేపా), చిత్తూరు - అమాస రాజశేఖర్‌రెడ్డి (తెదేపా), అనంతపురం - కేశవరెడ్డి (తెదేపా), కర్నూలు - డి.విష్ణువర్ధన్‌రెడ్డి (తెదేపా), కడప - బి.సూర్యనారాయణ రెడ్డి (తెదేపా) ఉన్నారు. డీసీఎంఎస్ ఛైర్మన్లుగా శ్రీకాకుళం - అవినాష్ ఛౌదరి (తెదేపా), విశాఖ - కొట్ని బాలాజీ (తెదేపా), విజయనగరం - గొంప కృష్ణ (తెదేపా), గుంటూరు - వడ్రాణం హరిబాబు (తెదేపా), కృష్ణా - బండి రామకృష్ణ (జనసేన), నెల్లూరు - గొనుగోడు నాగేశ్వరరావు (తెదేపా), చిత్తూరు - సుబ్రమణ్యం నాయుడు (తెదేపా), అనంతపురం - నెట్టెం వెంకటేశ్వర్లు (తెదేపా), కర్నూలు - జి.నాగేశ్వరయాదవ్ (తెదేపా) కడప - యర్రగుండ్ల. జయప్రకాశ్ (తెదేపా) ఉన్నారు.

# ఇప్పుడు గౌతమ్ సవాంగ్ వంతు



**విజయవాడ, ఏప్రిల్ 28, ( వెలుతురు)** వైసీపీ హయాంలో తప్పులు చేశారని.. అవినీతికి పాల్పడ్డారని.. ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు ఐపీఎస్ అధికారులను కూటమిసర్కారు విచారిస్తున్న విషయం తెలిసిందే. వీరిపై కీలక నిర్ణయాలు తీసుకుని జైళ్లకు కూడా పంపిస్తోంది. ఇటీవల గుంటూరుకు చెందిన శ్రీలక్ష్మి బాలాజీ స్టోన్ క్రషర్ యజమా నిని మాజీ మంత్రి విడదల రజనీ బెదిరించి.. రూ.2.2 కోట్ల రూపాయలను గుంజిన వ్యవహారంలో ఐపీఎస్ అదికారి పల్లె జాషువాను విచారించిన విషయం తెలిసిందే. దీనిపై మరింత కూపీ లాగుతున్నారు.ఇక, ముంబైకి చెందిన.. నటి జెత్వానీని అన్యాయంగా ఏపీకి తీసుకువచ్చి.. విజయవాడలో నిర్బంధించి.. ఆమెను, ఆమె కుటుంబాన్ని వేధించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ ఐపీఎస్.. సీతారామాంజ నేయులును కూడా.. పోలీసులు అదుపులోకి తీసుకోవడం.. జైలుకు తరలించడం తెలిసిందే. ఇలా.. అప్పట్లో దూకుడుగా వ్యవహరించిన ఐపీఎస్‌ల ను కూటమి సర్కారు తనదైన శైలిలో విచారిస్తుంది. ఇక, ఈ పరంపరలో మరో పేరు తెరమీదికి వచ్చింది.అదే.. గౌతం సవాంగ్. వైసీపీ హయాంలో ఏపీడీజీపీగా పనిచేసిన గౌతం సవాంగ్.. అనేక ఆరోపణలు ఎదు ర్కొన్నారు. ముఖ్యంగా డీజీపీగా ఉన్న సమయంలో చంద్రబాబుపై రాళ్లదాడి జరిగినప్పుడు.. టీడీపీ ఆఫీసుపై వైసీపీ నాయకులు దాడులు చేసినప్పుడు ఆయన రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని టీడీపీ నేతలు చెబుతున్నారు. రాళ్ల దాడిని ప్రజాస్వామ్యంలో భావ ప్రకటన కింద చూడాలని ఆయన వ్యాఖ్యలు చేసిన విషయాన్ని చెబుతున్నారు. అదేవిధంగా సీఎం చంద్రబాబు ఇంటిపై దాడి చేసేందుకు ప్రయత్నించిన.. మాజీ మంత్రి జోగి రమేష్ ఉదంతాన్ని కూడా ఆయన లైట్ తీసుకున్నారు.మరీ ముఖ్యంగా విశాఖలో మత్తు వైద్య నిపుణుడు.. డాక్టర్ సుధాకర్‌పై పోలీసులు ప్రదర్శించిన దాష్టీకం పై కూడా.. అప్పటి డీజీపీగా సవాంగ్ ఖండించకపోవడాన్ని గుర్తు చేస్తున్నారు. కట్ చేస్తే.. ఈ విషయాలు ఎలా ఉన్నా.. తాజాగా.. ఏపీపీ ఎస్సీలో వైసీపీ పాలనలో జరిగిన అక్రమాలను .. అవినీతిని ప్రభుత్వం వెలికి తీస్తోంది. డీజీపీగా ఉన్న సవాంగ్‌ను అనూహ్యంగా జగన్.. ఏపీపీఎస్సీ ఛైర్మన్‌ను చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే గ్రూప్-1 పరీక్ష సహా.. నియామకాలపై పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి.ఈ క్రమంలోనే కోట్ల రూపాయల ముడుపులు చేతులు మారినట్టు కూడా.. వార్తలు వెలువడ్డాయి. తాజాగా ఈ విషయాలపై కూడా.. సర్కారు దృష్టి పెట్టింది. మొత్తంగా.. ఇప్పుడు గౌతం సవాంగ్ వంతు వచ్చిందని.. పోలీసు వర్గాలు చెబుతున్నాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి. ప్రస్తుతం గౌతం సవాంగ్ తన సొంత రాష్ట్రంలో అస్సాంలో ఉంటున్నారు.

# ఉగ్రదాడికి నిరసనగా నేడు పెద్దపల్లి బంద్

**పెద్దపల్లి ఏప్రిల్ 26 ( వెలుతురు):** ఈనెల 22న కాశ్మీర్ అనంతనాగ్ జిల్లా పహల్గామ్ లో యాత్రికులపై పాకిస్థాన్ ఉగ్రవాదుల దాడి చేసి 28 మందిని చంపిన ఘటనను పెద్దపల్లి ఛాంబర్ ఆఫ్ కామర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కమల్ కిషోర్ శారడ, సయ్యద్ మస్రత్, కోశాధికారి కొమురవెల్లి జయప్రకాష్ ఖండించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉగ్రవాదుల చర్యలను నిరసిస్తూ ఈనెల 29 న మంగళవారం పెద్దపల్లి బందుకు పిలుపునిస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బందులో పాల్గొనాలని కోరారు. లారీ అసోసియేషన్, ఆటో యూనియన్, కూరగాయల మార్కెట్, ఆటోలు, వ్యాన్ అసోసియేషన్, ఇతర ఇండస్ట్రీ సంస్థలు బందుకు మద్దతు ప్రకటించారని తెలిపారు. మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు బందు పాటించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాడూరి వినోద్ కుమార్, దేవరకొండ రాజు, వనపర్తి శ్రీనివాస్, కొత్తపల్లి సత్యనారాయణ, తాహెర్ ఖాన్, లక్ష్మీనారాయణ, అఖిల్, ఖరీం, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా కొత్త లోగో రెడీ

**హైదరాబాద్, ఏప్రిల్ 28, ( వెలుతురు)** హైదరాబాద్ నగరంలోని ప్రభుత్వ స్థలాలు, చెరువుల పరిరక్షణ, ప్రకృతి విపత్తుల నిర్వహణకు ఏర్పాటు చేసిన హైడ్రా ఇకపై కొత్త లోగోతో కార్యకలాపాలను కొనసాగించనుంది. ఇప్పటి వరకూ ఈవీడీఎం లోగోతోనే పనిచేసిన హైడ్రా లోగో మార్చింది. హైదరాబాద్ నగరాన్ని సూచించేలా హెచ్ అక్షరంపై నీటి బొట్టు ఉన్న లోగోను రూపొందించారు. చెరవులను కాపాడుకుంటూ, జల సంరక్షణ చేపడుతూ హైదరాబాద్ ను విపత్తుల నుంచి రక్షించుకుందామనే సూచకంగా కొత్త లోగోను తీర్చిదిద్దారు.కొత్త లోగోను హైడ్రా కమిషనర్ రంగనాథ్ అధికారికంగా ఆమోదించారు. హైడ్రా కార్యకలాపాలు, సిబ్బంది యూనిఫామ్, వాహనాలపై నూతన లోగోను ముద్రించనున్నారు. హైడ్రా అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో కొత్త లోగోను అప్డేట్ చేశారు.

### బతుకమ్మ కుంటలోనే బతుకమ్మ ఉత్సవాలు

వచ్చే బతుకమ్మ ఉత్సవాల నాటికి బతుకమ్మ కుంటను సిద్ధం చేస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు. బతుకమ్మ కుంటకు సంబంధించిన కోర్టు వివాదం మంగళవారం పరిష్కారమయ్యిందన్నారు. బుధవారం హైడ్రా కమిషనర్ అంబర్ పేటలోని బతుకమ్మ కుంటను సందర్శించారు. స్థానికుల సమక్షంలో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను వేద మంత్రిచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు.యుద్ధ ప్రాతిపదికన ఈ చెరువు పునరుద్ధరణ, అభివృద్ధి, సుందరీకరణ పనులు జరగాలని అధికారులను ఆదేశించారు. ఈ చెరువును పునరుద్ధరిస్తే పరిసరాలన్నీ ఆహ్లాదకరంగా మారుతాయని అన్నారు. పనులకు సహకరించాలని స్థానికులను కోరారు. ఈ కార్యక్రమానికి స్థానికులు పెద్దయెత్తున హాజరయ్యారు. అభివృద్ధి పనులకు పూర్తి సహకారం అందిస్తామని స్థానికులు కమిషనర్‌కు హామీ ఇచ్చారు.ఫిర్యాదు స్వీకరించిన 24 గంటల్లోనే మురుగు సమస్యకు హైడ్రా పరిష్కారం చూపింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మండలం మల్లంపేటలోని రామచంద్రయ్య కాలనీకి మురుగు ముప్పును తొలగించింది. చెన్నం చెరువు నుంచి రేళ్లకుంటకు వెళ్లే కాలువకు మధ్యలో ఆటంకాలు సృష్టించడంతో రామచంద్రయ్య కాలనీలో కొంత భాగం మురుగు ముప్పును ఎదుర్కొంది.మీటరుకు పైగా ఇళ్లు మురుగులో మునిగిపోవడంతో అక్కడి నివాసితులు ఇళ్లను ఖాళీ చేయాల్సి వచ్చింది. మురుగు నీటిలో మా ఇళ్లు నీట మునిగాయని.. నెల రోజులుగా ఇళ్లు ఖాళీ చేసి బయట తలదాచుకుంటున్నామని రామచంద్రయ్య కాలనీ వాసులు హైడ్రా ప్రజావాణిలో సోమవారం ఫిర్యాదు చేశారు.

### మురుగు నీటి సమస్య

దుండిగల్ మున్సిపాలిటీలోని చెన్నం చెరువుకు నిజాంపేట మున్సిపాలిటీ మురుగు నీరు వచ్చి చేరుతోందని.. ఆ నీరు బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని రేళ్లకుంటకు చేరాల్సి ఉండగా ఆటంకాలు ఏర్పడ్డాయని స్థానికులు ఫిర్యాదు చేశారు. రామచంద్రయ్య కాలనీకి పక్కన లే ఔట్ వేసిన వారు కాలువను మూసేయడంతో ఈ ఇబ్బంది తలెత్తిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. సంబంధిత అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయిందని వాపోయారు.ఈ ఫిర్యాదును గూగుల్ మ్యాప్స్‌తో పాటు శాటిలైట్ ఇమేజీలలో పరిశీలించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం హైడ్రా అధికారులు అక్కడకు చేరుకుని మురుగు కాలువను పునరుద్ధరించారు.దీంతో రామచంద్రయ్య కాలనీలో నిలిచిన మురుగు నీరు బయటకు వెళ్లింది. ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితిలో హైడ్రాకు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా 24 గంటలలోపే పరిష్కారం లభించడం పట్ల రామచంద్రయ్య కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# ఐటి గురించి మాట్లాడితే ఆశ్చర్య పోయారు

ప్రమోట్ చేశా.. ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నా. ఒకప్పుడు ప్రభుత్వ అటెండర్ ఉద్యోగానికి కూడా డిమాండ్ ఉండేది. ఇప్పుడు కలెక్టర్ పోస్టు కంటే ఐటీ ఉద్యోగానికే డిమాండ్ ఎక్కువగా ఉంది. విట్ అమరావతిలో 95 శాతం ప్లేస్‌మెంట్లు వస్తున్నాయి. మీరు ఉద్యగంలో సంతృప్తి చెందవద్దు.. కొత్త సంస్థలు స్థాపించండి. సిలికాన్ వ్యాలీలో కంపెనీల సీఈవోలంతా తెలుగోళ్లు, భారతీయులే. తీవ్రవాదం సమస్యలు భారత్‌ను ఏమీ చేయలేవు‘ అని చంద్రబాబు అన్నారు. వచ్చేనెల 2న ప్రధాని మోడీ అమరావతికి వస్తున్నారు. ప్రధాని రాక కోసం పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తోంది ఏపీ ప్రభుత్వం .. లక్షలాదిగా రైతులు, ప్రజలు తరలి రావడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.. సెక్రటేరియట్ వెనుక స్థలంలో అతిపెద్ద సభ ఏర్పాటు చేస్తున్నారు.. ఆ ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు..అమరావతి పునర్నిర్మాణానికి ప్రధాని మోడీని సీఎం స్వయంగా ఆహ్వానించారు.. సభకు ప్రధాని మోడీ, మధ్యాహ్నం 3:25కి వస్తారు.. 3:32కి వేదిక మీదకు వస్తారు.. 3:50కి 11 నిముషాల అమరావతి పనుల వీడియో ప్లే అవుతుంది.. 4:05 నుంచి 40 నిముషాలు ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తారు.. ఆ తరువాత ప్రధాని నరేంద్ర మోడీ బయల్దేరి వెళ్తారు? అయితే? మోడీ రాక సమయంలో భారీ బందోబస్తు ఏర్పాట్లు ఉంటాయి.. అలాగే రైతులు చేరుకోవడానికి కావాల్సిన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని సీఎం ఆదేశించారు. ఇకపై ప్రధాని మోడీ పర్యటన పూర్తయ్యే వరకు ప్రతీరోజూ సీఎం సమీక్షలు నిర్వహించనున్నారు..ఈ సందర్భంగా మహాత్మా గాంధీ బ్లాక్, వి.వి.గిరి బ్లాక్, దుర్గాబాయి దేశముఖ్ బ్లాక్ నూతన భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడికెళ్లినా భారతీయులుంటారని, అందులో అగ్రస్థానంలో తెలుగువారు ఉంటారని అన్నారు. తెలుగువాళ్ల జనాభా 5 శాతమే.. ఐఐటీల్లో సీట్లు మాత్రం 20 శాతం మనోళ్లవే అని వ్యాఖ్యానించారు.

# కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట

దళాలు గుర్తించాయి. అక్కడి నుంచి వారు జారుకొన్నాక కొకెర్నాగ్‌లో లొకేషన్ బయటపడింది. వారు ప్రస్తుతం ఈ ప్రాంతం చుట్టు-పక్కలే ఉండొచ్చని చెబుతున్నారు. ఒక గ్రామంలోని ఇంట్లో వారు రాత్రి భోజనానికి వెళ్లగా అక్కడికి దళాలు చేరుకోవడంతో.. ఆహారం తీసుకొని వారు పారిపోయినట్లు- సైనికాధికారి వెల్లడించారు. ప్రస్తుతం ఉగ్రవాదులు తమకు అవసరమైన నిత్యావసరాల సేకరణలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా వీరు గ్రామాల సమీపంలోకి వెళ్లినప్పుడు అక్కడ ఉండే స్థానిక సహాయకులను సంప్రదించి అడవుల్లోకి ఆహారం తెప్పించుకొంటారు. ఆ సమయంలో దళాలకు హ్యూమన్ ఇం-టె-లిజెన్స్ లభిస్తుంది. కానీ వీరు చాలా అప్రమత్తంగా ఉన్నారని అధికారులు చెబుతున్నారు. ఉగ్రవాదులు కిష్ట్‌వార్ ప్రాంతంలోకి ప్రవేశిస్తే.. భద్రతా దళాలకు సమస్యలు రావొచ్చని భావిస్తున్నారు. ఇక్కడి పర్వతాలు పహల్గాం వైపు శిఖరాలతో కలిసి ఉంటాయి. తక్కువ మంచు ఉండటంతో.. ఉగ్రవాదులు అక్కడి నుంచి వారు చిక్కటి అడవులు ఉన్న జమ్మూ ప్రాంతంలోకి ప్రవేశించడానికి అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు పహల్గాం చుట్టు-పక్కల అడవులను జల్లెడ పడుతున్నారు. ఉగ్రవాదులు బైసరన్ లోయలో కొందరు సందర్శకుల నుంచి మొబైల్ ఫోన్లు లాక్కొన్నారు. తమ వారితో మాట్లాడేందుకు వాటిని వాడొచ్చన్న అనుమానాలు ఉండటంతో టె-క్నికల్ ఇంటెలిజెన్స్ బృందాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి. పహల్గాం ఉగ్రదాడితో భారత్- పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భారత్ తగిన సమాధానం ఇచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో పీవోకేలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను పాకిస్థాన్ సైన్యం ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. వారిని ఆర్మీ షెల్టర్లు, బంకర్లకు తరలించడం ప్రారంభించింది. ఈ మేరకు నిఘా వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనం ప్రచురితమైంది. భారత భద్రతా సంస్థలు క్రియాశీలకంగా ఉన్న పలు లాంచ్‌ప్యాడ్‌లను గుర్తించిన నేపథ్యంలో పాక్ ఈ చర్యలు తీసుకుంటు-న్నట్లు- తెలుస్తోంది. పీఓకేలోని కెల్, సర్ది, దుధ్నియల్, అత్ముఖం, జురా, లిపా, పచ్చిబన్, ఫార్వర్డ్ కహుతా, కొట్లి వంటి పలు ప్రాంతాల నుంచి ఉగ్రవాదులను తరలిస్తున్నట్లు- నిఘా వర్గాల సమాచారం. ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లోకి చొరబడటానికి ముందు వారు నివసించే కీలక కేంద్రాలుగా ఈ లాంచ్‌ప్యాడ్స్ పనిచేస్తాయి. వీటిలో 150 నుంచి 200 మంది శిక్షణ పొందిన ఉగ్రవాదులు ఉన్నారని, వారంతా చొరబాటుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నాయి. పహల్గాం లో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో భారత్, పాక్‌ల ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కింది.

# కొండల్లో, గుట్టల్లో జల్లెడ పడుతున్నారు

**వరంగల్ , ఏప్రిల్ 26 ( వెలుతురు)** కర్రెగుట్టల్లో భద్రతా దళాల కూంబింగ్ ఆరో రోజూ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కొత్త కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా జవాన్లు భారీ సొరంగాన్ని గుర్తించారు. మావోయిస్టులు ఇన్నాళ్లు ఇక్కడే తలదాచుకున్నట్టు అనుమానిస్తున్నారు. హిడ్మా తప్పించుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులోని కర్రెగుట్టల్లో ఆరో రోజూ కూంబింగ్ కొనసాగుతోంది. మావోయిస్టుల కోసం బ్లాక్ హిల్స్ అడవుల్లో ముమ్మరంగా గాలింపు చేపట్టారు. ఈ గుట్టలను అన్నివైపుల నుంచి భద్రతా బలగాలు చుట్టుముట్టారు. ఈ నేపథ్యంలో కొత్త విషయం వెలుగులోకి వచ్చింది. భద్రతా బలగాలు భారీ సొరంగాన్ని గుర్తించాయి. దాదాపు వెయ్యి మంది వరకు తలదాచుకునేందుకు వీలుగా దీని నిర్మాణం ఉందిగుట్టలో పెద్ద మైదానంతో విశాలంగా ఉన్న సొరంగాన్ని జవాన్లు గుర్తించారు. ఇందులో నీటి వసతి, ఇతర సౌకర్యాలున్నట్లు తెలుస్తోంది. కొన్ని నెలల పాటు మావోయిస్టులు ఈ సొరంగంలోనే ఉన్నట్లు భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి. అటు ఈ గుట్టల్లో పెద్ద సంఖ్యలో ఉన్న మావోయిస్టులు కూడా డీహైడ్రేషన్‌కు గురయ్యారని, వారి పరిస్థితి విషమంగా మారుతోందని భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి.నిరంతరం జరుగుతున్న ఈ ఆపరేషన్ కారణంగా.. మావోయిస్టులు ఆహారం కోసం ఇబ్బందులు పడుతూ ఉండొచ్చని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. మావోయిస్టులు ప్రస్తుతం దాక్కున్న అన్ని కొండలను చుట్టుముట్టే వరకు.. ఈ ఆపరేషన్ కొనసాగించాలని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. ములుగు జిల్లా వెంకటాపురం సరిహద్దును కేంద్రంగా చేసుకొని ఛత్తీస్‌గఢ్‌లోని కొత్తపల్లి మొదలుకొని భీమారంపాడు, కస్తూరిపాడు, చినఉట్లపల్లి, పెదఉట్లపల్లి, పూజారికాంకేర్, గుంజపర్తి, నంబి, ఎలిమిడి, నడిపల్లి, గల్గంలో ప్రధానంగా ఆపరేషన్ కొనసాగుతోంది.ఎంతో కష్టపడి కొంతమేరకు ఎక్కగలిగిన బలగాలు.. మావోయిస్టులు తలదాచుకున్నట్లు భావిస్తున్న సొరంగాన్ని గుర్తించాయి. ఇప్పటి వరకు ముగ్గురు మహిళా మావోయిస్టుల మృతదేహాలను, ఆయుధాలను, పెద్దఎత్తున పేలుడు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని



పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే శనివారం భారీ సంఖ్యలో మావోయిస్టులు మృతిచెందినట్లుగా ప్రచారం జరిగింది. కానీ అధికారిక ప్రకటన వెలువడలేదు.మరోవైపు కర్రిగుట్టల నుంచి మోస్ట్ వాంటెడ్ హిడ్మా సహా.. మావోయిస్టు దళాలు తప్పించుకున్నట్టు తెలుస్తోంది. భద్రతా బలగాల రాకను పసిగట్టి మకాం మార్చినట్లు సమాచారం. ఈ ఆపరేషన్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మహిళా మావోయిస్టులు తప్ప మరెవరూ చనిపోలేదని.. పోలీసు వర్గాల ద్వారా తెలిసింది. ఎండలు మండుతున్న వేళ ఆపరేషన్ చేపట్టిన బలగాలు కూడా నీరసించిపోతున్నాయి. రోజుల తరబడి నడకతో 100 మందికి పైగానే జవాన్లు వడదెబ్బ, డీహైడ్రేషన్‌కు గురయ్యారని తెలుస్తోంది. ములుగు జిల్లా వెంకటాపురం సరిహద్దును కేంద్రంగా చేసుకొని.. ఛత్తీస్‌గఢ్‌లోని కొత్తపల్లి మొదలుకొని భీమారంపాడు, కస్తూరిపాడు, చినఉట్లపల్లి, పెదఉట్లపల్లి, పూజారికాంకేర్, గుంజపర్తి, నంబి, ఎలిమిడి, నడిపల్లి, గల్గంలో ప్రధానంగా ఆపరేషన్ కొనసాగుతోంది.రుద్రారం వరకు 90 కిలోమీటర్ల పొడవున ఉన్న కర్రెగుట్టలను తమ అధీనంలోకి తెచ్చుకునేందుకు.. బలగాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. దట్టమైన అడవులను జల్లెడ పడుతూ కొండలపైకి చేరుకునే ప్రయత్నం చేస్తున్నాయి.భద్రతా బలగాలు అతి కష్టం మీద శనివారం సాయంత్రం కొంతమేరకు గుట్టలపైకి ఎక్కగలిగాయి. మావోయిస్టులు తలదాచుకున్నట్లు భావిస్తున్న సొరంగాన్ని గుర్తించాయి.ఈ ప్రాంతంలో ఆపరేషన్ ప్రారంభించిన తర్వాత.. ఇప్పటి వరకు ముగ్గురు మహిళా మావోయిస్టుల మృతదేహాలను, ఆయుధాలను, పెద్దఎత్తున పేలుడు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని పోలీసులు చెబుతున్నారు.కూంబింగ్ జరుగుతుండగా.. శనివారం భారీ సంఖ్యలో మావోయిస్టులు మృతిచెందినట్లుగా ప్రచారం జరిగింది. కానీ.. ఇటు తెలంగాణ, అటు ఛత్తీస్‌గఢ్ పోలీస్ ఉన్నతాధికారులు నిర్ధారించలేదు.కర్రెగుట్టల అభయారణ్యంలో ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్‌ల ఏర్పాటు వేగంగా సాగుతున్నట్లు తెలుస్తోంది. నక్సల్స్‌కు కంచుకోటగా ఉన్న అబూజ్‌మడ్‌ను వీటితోనే ఛిన్నాభిన్నం చేశారు. అదే తరహాలో ఇక్కడా ఎఫ్ఓబీలు నెలకొల్పి మావోయిస్టులను నిలువరించాలని ప్రణాళిక రూపొందించినట్లు తెలుస్తోంది.బ్లాక్ హిల్స్ సమీపంలో ఇప్పటికే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీమారంపాడు, పూజారికాంకేర్, నంబి, గల్గం, తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూసుగుప్పలో బేస్ క్యాంపులు కొనసాగుతున్నాయి.ప్రస్తుతం కర్రెగుట్టల కు అనుబంధంగా ఉన్న పామునూరు, తడపల, పెనుగోలు ప్రాంతాల్లో వాటి ఏర్పాటు ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ క్యాంపుల్లో దాని పరిధికి అనుగుణంగా 500 నుంచి 1000 మంది జవాన్లతో భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ ఆపరేషన్‌లో.రక్షణ దళానికి చెందిన అత్యాధునిక హెలికాప్టర్లు కీలక భూమిక పోషిస్తున్నాయి. నిత్యం గుట్టలపై చక్కర్లు కొడుతున్నాయి. మావోయిస్టులు బంకర్లలో దాక్కున్నారన్న అనుమానంతో వారిని బయటకు రప్పించేందుకు పెద్దఎత్తున బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్‌లను వినియోగిస్తున్నట్లు సమచారం.డజన్ల సంఖ్యలో అధునాతన డ్రోన్లతో బ్లాక్ హిల్స్‌ను నిశితంగా పరిశీస్తున్నారు. ఈ ఆపరేషన్ మరో వారంపాటు కొనసాగనున్నట్లు తెలుస్తోంది. బలగాలకు అందుకు సరిపడా సామాగ్రిని సిద్ధం చేసి పంపారు. ఈ ఆపరేషన్‌తో సమీప గిరిజన గ్రామాలు వణికిపోతున్నాయి.

# కూటమి ఖాతాలో తుని మున్సిపాలిటీ

- చైర్‌పర్సన్‌గా నార్ల భువన సుందరి ఎన్నిక




**కాకినాడ, ఏప్రిల్28( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత.. రాష్ట్రంలోని పెద్దదైన గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మొదలు..పలు మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు.. కూటమి ఖాతాలో పడిపోతున్నాయి.. ఇప్పుడు కాకినాడ జిల్లా తుని మున్సిపాలిటీని టీడీపీ కైవసం చేసుకుంది.. ఎన్నికల అధికారి సమక్షంలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరిగింది.. ఎన్నికకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి టీడీపీలో చేరిన 17 మంది హాజరు అయ్యారు.. వైసీపీలో ఉన్న 11 మంది కౌన్సిలర్లు ఎన్నికకు దూరంగా ఉన్నారు.. దీంతో, చైర్‌పర్సన్ గా నార్ల భువన సుందరిని, వైస్ చైర్మన్ గా ఆచంట సురేష్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సభ్యులు.. ఎన్నిక అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం చేశారు.. ఎమ్మెల్యే యనమల దివ్య సమక్షంలో బాధ్యతలు చేపట్టిన చైర్మన్ భువన సుందరి, వైస్ చైర్మన్ ఆచంట సురేష్.. కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధిని చూసి కౌన్సిలర్లు టీ–డీపీలో చేరారని పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే కూటమి లక్ష్యం అని.. చైర్మన్ ఆధ్వర్యంలో పారిశుధ్యాన్ని మెరుగుపర్చి అభివృద్ధి దిశగా కృషి చేస్తామని అన్నారు తుని ఎమ్మెల్యే యనమల దివ్య.

# కుప్పంలో మారిన సమీకరణాలు

- టిడిపి వశమైన మున్సిపాలిటీ
- మున్సిపల్ చైర్మన్‌గా సెల్వరాజు ఎన్నిక





**చిత్తూరు, ఏప్రిల్28( వెలుతురు):**
చిత్తూరు జిల్లా కుప్పం మున్సిపాలిటీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి షాక్ తెలుగుదేశం పార్టీ ఇచ్చింది.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతినిథ్యం వహిస్తోన్న కుప్పం నియోజకవర్గం పరిధిలో ఉన్న కుప్పం మున్సిపాలిటీని టీడీపీ తన ఖాతాలో వేసుకుంది .. చివరి నిమిషంలో చోటు–చేసుకున్న అనూహ్య పరిణామాలతో టీడీపీ ఖాతాలోకి కుప్పం మున్సిపల్ చైర్మన్ పీఠం చేరిపోయింది.. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక చివరి నిమిషంలో.. వైసీపీ నుండి టీడీపీ గూటికి చేరుకున్నారు నలుగురు కౌన్సిలర్లు.. దీంతో.. టీడీపీకి మద్దతు తెలిపిన సభ్యుల సంఖ్య 15 మందికి చేరింది.. 6 వార్డు నుంచి ప్రానిథ్యం వహిస్తోన్న వన్నియకుల క్షత్రియ సామాజికవర్గానికి చెందిన సెల్వరాజు మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికయ్యారు.. కుప్పం మున్సిపాలిటీ– తమ ఖాతాలో పడడంతో.. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సంబరాలు చేసుకున్నారు కూటమి నేతలు.. కుప్పం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వేళ చివరి నిమిషంలో వైసీపీకి షాక్ ఇచ్చారు కౌన్సిలర్లు.. వైసీపీ నుండి టీ–డీపీలో చేరారు నలుగురు కౌన్సిలర్లు.. టీ–డీపీకి 14 మంది కౌన్సిలర్లు మద్దతు తెలపగా.. వైసీపీ నుండి ఎనిమిది మంది కౌన్సిలర్లు మాత్రమే హాజరు అయ్యారు.. మొత్తం 14 కౌన్సిలర్లు.. ఎమ్మెల్సీ ఓటు– కలసి 15 ఓట్లతో కుప్పం మున్సిపాలిటీ– చైర్మన్ ఎన్నికలో విజయం సాధించింది టీ–డీపీ.. 5వ వార్డుకు చెందిన వన్నియకుల క్షత్రియ సామాజికవర్గానికి చెందిన సెల్వరాజు మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికయ్యారు.. దీంతో.. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సంబరాలు చేసుకున్నారు కూటమి నేతలు.

# వాహనాలు అడ్డుకోవడం దారుణం

- అధికారుల తీరుపై మండిపడ్డ పెద్ది



**హన్మకొండ, ఏప్రిల్28( వెలుతురు):**
హన్మకొండ జిల్లా అధికారులపై నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆదివారం బిఆర్ఎస్ సభకు వచ్చే వాహనాలను అడ్డుకున్న ఆర్‌టిఎ అధికారులు తీరు సిగ్గు మాలిన చర్య అని ఆయన ఆరోపించారు. నా లాంటి వాడు అక్కడ ఉంటే బట్టలు ఊడతీసి కొట్టేవాణ్ని అని ఆయన వ్యాఖ్యానించారు. పోలీసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ప్రవర్తించారని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలకు తొత్తు లాగా పోలీసులు వ్యవహరించారని ఆయన మండిపడ్డారు, ప్రజలను కావాలనే భారీకేట్లు– పెట్టి అడ్డుకున్నారని, నిన్న బీఆర్ఎస్ సభ వద్ద పోలీసులు అసలు డ్యూటీనే చేయలేదన్నారు పెద్ది సుదర్శన్ రెడ్డి. బీఆర్ఎస్ పార్టీ సభకు సహకరిస్తామని చెప్పి పోలీసులు మా దగ్గర డబ్బులు తీసుకున్నారని, ఒక రాజకీయ పార్టీ నుండి మొట్టమొదటిసారిగా డబ్బులు తీసుకున్న చరిత్ర పోలీసులకే దక్కుతుందని తీవ్రంగా ఆరోపించారు. పోలీసులు కుట్రపూరితంగా సభను చెడగొట్టే ప్రయత్నం చేశారని ఆయన మండిపడ్డారు.

# బొబ్బిలి మున్సిపాలిటీపైనా అవిశ్వాసం

- నేడు అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్

**బొబ్బిలి, ఏప్రిల్28( వెలుతురు):**
వరుసగా మున్సిపాలిటీలు, కార్పోరేషన్లను కైవస చేసుకుంటున్న కూటమి నేతలతు విజయనగరం జిల్లా బొబ్బిలి పురపాలక సంఘం పైనా కన్నేశారు. తాజాగా ఛైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావుపై అవిశ్వాస తీర్మానం ఖరారైంది. మంగళవారం ప్రవేశపెట్టనున్న అవిశ్వాస తీర్మానానికి ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కౌల్సిలర్లు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ సమాచారం అందించారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు– చేస్తున్నారు. బొబ్బిలి కౌన్సిల్‌కు మొత్తం 31 మంది సభ్యులు ఎన్నిక కాగా.. ఒకరు మృతి చెందారు. ప్రస్తుతం కొనసాగుతున్న 30 మంది సభ్యుల్లో 10 మంది తెదేపా, మిగిలిన 20 మంది వైకాపా కౌన్సిలర్లు ఉన్నారు. వైకాపా కౌన్సిలర్లలో 10 మంది ఆ పార్టీపై అసంతృప్తితో ఉన్నారు.ఈ నేపథ్యంలో ప్రస్తుత ఛైర్మన్ మురళీ కృష్ణారావుకు వ్యతిరేకంగా వీళ్లంతా ఓటింగ్‌కు సిద్ధమయ్యారు. వైకాపా అసమ్మతి వర్గం మద్దతుతో కూటమి సంఖ్యా బలం 20కి చేరింది. దీంతో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు కూటమి సిద్ధమైంది. ఈ నెల 2న జిల్లా కలెక్టర్ అంబేద్కర్‌కు అవిశ్వాస తీర్మాన నోటీ–సు అందజేశారు. అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ నిర్వహించనున్న నేపథ్యంలో మంగళవారం ఉదయం ప్రత్యేక శిబిరాల నుంచి వైకాపా, కూటమి కౌన్సిలర్లు పురపాలక కార్యాలయానికి రానున్నారు.

# అర్జీల పరిష్కారంలో స్పష్టతకు ప్రాధాన్యత

- పునరావృతం కాకుండా అర్జీలకు పరిష్కారం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, ఏప్రిల్28( వెలుతురు):**
స్పష్టమైన సమాచారంతో పునరావృతం కాకుండా అర్జీదారుడు సంతృప్తి చేందేలా అర్జీలను పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన ఆర్జీలకు సంబంధించి క్రింది స్థాయి అధికారులు సిబ్బంది నుండి స్పష్టమైన సమాచారం తీసుకుని అర్జీలు పునరావృతం కాకుండా సమస్యలను పరిష్కరించి అర్జిదారులను సంతృప్తి పరచడమే లక్ష్యంగా అధికారులు పని చేసి ప్రభుత్వ లక్ష్యం నేరవేర్చాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమం పై ప్రజలు అనేక ఆశలు పెట్టుకున్నారన్నారు. సమస్యలను జిల్లా



అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారం లభిస్తుందనే ఆశతో ప్రజలు ఎండ వేడిమిని సైతం లెక్కచేయక సుదీర ప్రాంతాల నుండి తరలి వచ్చి సమస్యలపై ఆర్జీలను సమర్పిస్తున్నారన్నారు. వారి ఆశలను నేరవేర్చి సమస్యలకు పరిష్కారం చూపడంలో జవాబుదారితనంతో అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు.

రెవెన్యూ శాఖకు సంబంధించి 29, పోలీస్ శాఖకు 21, పురపాలక పట్టణాభివృద్ధి శాఖకు 8, పంచాయతీరాజ్ 7, సర్వే 6, డిఆర్‌డిఏ 6, వైద్య 6, జలవనరులు 5, విద్య 4, స్కిల్ డవలంప్‌మెంట్ 4, కోఆపరేటివ్ 3, మెయిన్స్ 3, ఉపాధి కల్పన 2, విద్యుత్ 2, విభిన్న ప్రతిభావంతులు 2, వ్యవసాయం 2, ఆర్‌డబ్ల్యుఎస్, బిసి వెల్ఫేర్, పౌరసరఫరాలు, మార్కెటింగ్, రిజిస్టేషన్, రైల్వే, లీగల్ సర్వీస్, సమగ్ర శిక్ష, అటవీ , రవాణ, ట్రైబల్ వెల్ఫేర్, బ్యాంకుకు సంబంధించిన ఒక్కొక్క అర్జీతో కలిపి మొత్తం 122 అర్జీలను స్వీకరించడం జరిగిందని ఇందులో 32 అర్జీలను స్వయంగాను 90 అర్జీలను అన్‌లైన్ ద్వారా స్వకరించిన్నట్లు కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు.అర్జీల స్వీకరణలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వి నాంచారరావు గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# రెండు రాష్ట్రాల బలగాల మోహరింపు

**హైదరాబాద్, ఏప్రిల్28( వెలుతురు):**
మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా సాగుతున్న ఆపరేషన్ ను ఆపేందుకు ప్రాణాలు కాపాడుకునేందుకు మావోయిస్టులు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. శాంతి చర్చలకు పిలవాలని.. కోరుకుంటూ లేఖలు విడుదల చేస్తున్నారు. తాజాగా రూపేష్ పేరుతో లేఖను మావోయిస్టులు విడుదల చేశారు. బీజాపూర్ తెలంగాణ సరిహద్దులో వందల కొద్దీ బలగాలు 'సీజ్ ఎరాడికేషన్ మిలటరీ ఆపరేషన్'ను ను నిర్వహిస్తున్నాయని మావోయిస్టులు ఆరోపిస్తున్నారు. ఈ ఆపరేషన్ వెంటనే ఆపాలని మావోయిస్టులు పిలుపునిచ్చారు. శాంతియుత చర్చల ద్వారా సమస్య పరిష్కారం కావాలని అందరూ కోరుకుంటున్నారని.. మా పార్టీ ఎల్లప్పుడూ శాంతి చర్చలకు సిద్ధంగా ఉంటుందని కేంద్ర కమిటీ తరఫున ఓ సందేశాన్ని మీడియా ద్వారా పంపించారు. కేంద్ర కమిటీ కూడా శాంతి చర్చలకు సంబంధించి లేఖలు జారీ చేసిందని కానీ ప్రభుత్వ ఉద్దేశ్యం వేరేలా కనిపిస్తోందని మావోయిస్టు నేత ఆరోపిస్తున్నారు. శాంతియుత చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకునే అవకాశం ఉన్నప్పటికీ, ప్రభుత్వం అణచివేత , హింసను ఉపయోగించి సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తోందని ఆరోపిస్తున్నారు. బీజాపూర్–తెలంగాణ సరిహద్దులో పెద్ద ఆపరేషన్ ప్రారంభమైంది. కీలక మావోయిస్టు హిడ్మాను బలగాలు చుట్టుముట్టినట్లుగా ప్రచారం జరుగుతోంది. మావోయిస్టులకు కేంద్రంగా ఉన్న కర్రెగుట్టలను అటునుంచి చత్తీస్‌గఢ్ పోలీస్ బలగాలు ఇటువైపు నుంచి తెలంగాణ పోలీస్ బలగాలు చుట్టుముట్టాయి. కర్రెగుటల్లో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకోనుందన్న ప్రచారం



జరుగుతోంది. ఇరు రాష్ట్రాల సంయుక్త ఆపరేషన్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగలనుంద ని చెబుతున్న సమయంలో శాంతి చర్చలకు మావోయిస్టులు పిలుస్తున్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా భారతదేశంలో నక్సలిజం ను అంతం చేయడానికి మార్చి 31, 2026 నాటికి గడువు పెట్టుకున్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు, భద్రతా బలగాలు పనిచేస్తున్నాయి. బస్తర్ డివిజన్‌లో 2024 జనవరి నుండి 310 మంది మావోయిస్టులు హతమయ్యారు, 2021 నుండి మొత్తం 385 మంది హతమయ్యారు. ప్రస్తుతం బస్తర్‌లో కేవలం 400 మంది సాయుధ క్యాడర్‌లు మాత్రమే మిగిలి ఉన్నారని బస్తర్ ఐజీ పి. సుందర్‌రాజ్ ప్రకటించారు. మావోయిస్టు సెంట్రల్ కమిటీ కూడా బలహీనపడింది, కేవలం 12–14 మంది కమాండర్‌లు మాత్రమే చురుకుగా ఉన్నారు. 2024లో చత్తీస్‌గఢ్‌లో 287 మావోయిస్టులు హతమయ్యారు, 1000 మంది అరెస్టయ్యారు, 837 మంది లొంగిపోయారు. 2025 ఏప్రిల్ 19న, సుక్మా మరియు బీజాపూర్ జిల్లాల్లో 33 మావోయిస్టులు లొంగిపోయారు, దీంతో సుక్మాలోని బడేసెట్టి గ్రామం నక్సల్–రహితంగా ప్రకటించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో రోడ్లు, విద్య, విద్యుత్, ఆరోగ్య సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా స్థానికుల మద్దతు సంపాదించే ప్రయత్నం జరుగుతోంది. నక్సల్–రహిత గ్రామాలకు రూ.1 కోటి అభివృద్ధి నిధులు కేటాయిస్తున్నారు. షా చత్తీస్‌గఢ్, ఒడిశా, జార?ండ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తూ, నిధులు, ఆర్థిక మూలాలను అడ్డుకోవడం, ఇంటెలిజెన్స్ బలోపేతం చేయడంపై దృష్టి పెట్టారు. ఈ కారణంగా మావోయిస్టుల శాంతి చర్చలను కేంద్రం పట్టించుకునే పరిస్థితుల్లో లేదు.

# దాడి పై డీ కోడింగ్ చేసే పనిలో ఎన్ ఐఏ

- కోకర్నాగ్ అడవుల నుంచి ట్రెక్కింగ్


**శ్రీనగర్, ఏప్రిల్28( వెలుతురు):**
పహల్గామ్‌లోని బైసరన్ లోయలో టూరిస్టులపై ఉగ్ర ముష్కరులు విరుచుకుపడి అత్యంత దారుణంగా కాల్పులు జరిపారు. టూరిస్టులకు అత్యంత దగ్గరగా వచ్చిన టెర్రరిస్టులు.. వారిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. మతాన్ని అడిగి.. వెతికి, గుర్తు పట్టి మరీ కాల్పులు జరిపిన హేయమైన చర్య దిగ్భ్రాంతికి గురిచేసింది. జమ్ముకశ్మీర్ కనీవినీ ఎరుగని వికృతమైన ఉగ్రవాద దాడిలో మొత్తం 28 మంది చనిపోయారు.. ఈ ఘాతుకంపై అందరూ ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.. దీంతో భారత్ పాకిస్తాన్ కు వ్యతిరేకంగా చర్యలు చేపట్టడంతోపాటు.. ఉగ్రవాదులను ఏరివేసేందుకు ముమ్మరంగా చర్యలు తీసుకుంటోంది.. అంతేకాకుండా.. పహల్గామ్ ఉగ్ర దాడి పై దర్యాప్తును కూడా ముమ్మరం చేసింది. పహల్గామ్ ఉగ్ర దాడి ఎలా జరిగింది. ఉగ్రవాదులు అక్కడకు ఏ రూట్‌లో వచ్చారు? లోకల్‌గా వాళ్లకు ఎలాంటి సహకారం అందింది? ఇలా అన్ని విషయాలపై ఎన్ఐఏ (జాతీయ దర్యాప్తు సంస్థ) వివరాలను సేకరిస్తోంది.. అయితే.. బైసరన్ వ్యాలీలోకి టెర్రరిస్టులు ఎలా చొరబడ్డారో దర్యాప్తులో తేలింది. దాడికి ముందు ముష్కరుల కదలికలపై కీలక సమాచారం సేకరించారు.ఈ ప్రాంతంలోని జిప్ లైన్ ద్వారా ఇద్దరు ఉగ్రవాదులు వ్యాలీలోకి చొరబడ్డారని దర్యాప్తు




సంస్థలు తేల్చాయి. ఈ జిప్ లైన్ మీద ఓ టూరిస్ట్ వచ్చినట్లే ఆ ఇద్దరు టెర్రరిస్టులు బైసరన్ లోయలోకి చొరబడ్డారు. అంతకుముందు కోకర్నాగ్ అడవుల నుంచి ట్రెక్కింగ్ చేసుకుంటూ వచ్చి, బైసరన్‌కు ఉగ్రమూకలు చేరుకున్నాయి. ఇద్దరు షాపుల్లోనుంచి, మరో ఇద్దరు జిప్ లైన్ నుంచి, టూరిస్టులపై విరుచుకుపడ్డారు. ఈ కాల్పుల్లో ముగ్గురు పాక్ ఉగ్రవాదులు, ఒక స్థానిక ఉగ్రవాది పాల్గొన్నట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. పహల్గామ్ దాడి చేయడానికి ముందు ఉగ్రవాదులు కష్టతరమైన మార్గాల్లో.. 20–22 గంటలు నడిచినట్లు పేర్కొంటున్నారు. AK–47, M–4 అసాల్ట్ రైఫిల్స్‌తో కాల్పులు జరిపిన టెర్రరిస్టులు, బాధితుల నుంచి రెండు మొబైల్ ఫోన్లను లాక్కున్నారు. ఈ ఉగ్ర దాడిలో ప్రధాన నిందితుడిని ఆదిల్ అహ్మద్ తోకర్‌గా గుర్తించారు. ఇక ఈ ఉగ్ర దాడులకు సహకరించిన లోకల్ టెర్రరిస్టులను గుర్తించారు. వీరిలో 6 జిల్లాలకు చెందిన 14మంది ఉన్నారు. వీళ్లలో లష్కరే తోయిబాకు చెందిన 8మంది, జైషే, హిజ్బుల్‌కు నుంచి ముగ్గురు ఉగ్రవాదుల చొప్పున ఆర్మీ హిట్ లిస్ట్‌లో ఉన్నారు.ఓ వైపు ఉగ్రవాదుల కోసం గాలిస్తూనే.. మరోవైపు వాళ్ల ఇళ్లను నేలమట్టం చేస్తున్నాయి భద్రతా దళాలు. మూడు రోజుల్లో 11 మంది ఉగ్రవాదుల ఇళ్లను పేల్చేసిన సైన్యం.. లేటెస్టుగా షోపియాన్ జిల్లాలో టెర్రరిస్ట్ అద్నాన్ షఫీ ఇంటిని పేల్చివేసింది. అంతకుముందు కుప్వారాలో ఫరూఖ్ తీద్వా ఇంటిని బాంబులతో పేల్చివేశారు. షోపియాన్‌లోని చోటిపొరాలో లష్కరే తోయిబా కమాండర్ షాహిద్ అహ్మద్ నివాసాన్ని భద్రతా దళాలు కూల్చేశాయి. కుల్గాంలోని మతాలం ప్రాంతంలో మరో టెర్రరిస్ట్ జాహిద్ అహ్మద్ ఇంటిని ధ్వంసం చేశారు. ఇదే జిల్లాలో లష్కరేకు చెందిన మరో ఉగ్రవాది ఇషాన్ అహ్మద్ షేక్ నివాసాన్ని పేల్చేశారు. ముర్రాన్ ప్రాంతంలో హసన్ ఉల్ హక్ ఇంటిని బాంబులతో కూల్చారు. పుల్వామాలోని కాచిపొరాలో హారీస్ అహ్మద్ ఇంటిని బాంబులతో నేలమట్టం చేశారు. ఉగ్రవాదుల వేటలో వేగం పెంచింది సైన్యం..

# కావ్య పాప... టీంతో.. ప్లాన్

**హైదరాబాద్, ఏప్రిల్28( వెలుతురు):**
గత ఏడాది అదిరిపోయే పెర్ఫార్మెన్స్ తో దుమ్మురేపిన సన్ రైజర్స్ హైదరాబాద్ ఈ సారి మాత్రం బొక్క బోర్లా పడింది. ఏదైతే తమ బలంగా భావించిందో అదే సన్ రైజర్స్ కొంపముంచింది. బ్యాటింగ్ వైఫల్యంతో ఏకంగా ఆరు మ్యాచ్ లలో ఓడిపోయింది. కానీ ప్లే ఆఫ్ అవకాశాలు సంక్లిష్టంగా మారిన టైమ్ లో మళ్ళీ చెన్నైపై గెలిచి ఆశలు నిలుపుకుంది. సీఎస్కేను ఓడించినా కూడా సన్ రైజర్స్ ఖచ్చితంగా ప్లే ఆఫ్స్ చేరుతుందని చెప్పలేం.. మిగిలిన జట్ల రన్ రేట్,. మ్యాచ్ ఫలితాలు కూడా కలిసి రావాలి. మిగిలిన ఐదు మ్యాచ్ లనూ గెలవాల్సి ఉంటుంది.చెన్నై సూపర్ కింగ్స్ జట్టుపై గెలుపు అనంతరం%ొ% హైదరాబాద్ ప్లేయర్లు చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టుపై 12 సంవత్సరాల తర్వాత వాళ్ల సొంత గడ్డపై విజయం సాధించిన నేపథ్యంలో%ొ% సన్రైజర్స్ హైదరాబాద్ ప్లేయర్లు చిల్ అవుతున్నారు. చెన్నై నుంచి నేరుగా మాల్దీవులకు వెళ్లిపోయారు హైదరాబాద్ ప్లేయర్లు. అక్కడ ప్రస్తుతం ఎంజాయ్ చేస్తున్నారు. పార్టీలు అలాగే పబ్బులు అంటూ%ొ% తెగ తిరుగుతున్నారు సన్రైజర్స్ హైదరాబాద్



ప్లేయర్లు. తమ కుటుంబ సభ్యులను కూడా మాల్దీవుల ట్రిప్పుకు తీసుకువెళ్లారు. దీనికి సంబంధించిన ఫోటోలు అలాగే వీడియోలు వైరల్ గా మారాయిప్లే ఆఫ్ రేసులో నిలవాలంటే మిగిలిన ఐదు మ్యాచ్లు కచ్చితంగా గెలవాల్సిందే. దీని కోసం ప్రాక్టీస్ లో చెమటోడ్చాల్సిందే. కానీ సీజన్ మధ్యలో ఆరెంజ్ ఆర్మీ మాత్రం మాల్దీవులకు వెకేషన్ వెళ్ళడంపై దారుణంగా విమర్శలు వస్తున్నాయి. అసలు కావ్య పాపా వాళ్ళని అక్కడికి ఇలా పంపించింది.. ఆమెకు తెలియకుండానే హైదరాబాద్ ప్లేయర్లు మాల్దీవులకు వెళ్లిపోయారా.. అనే ప్రశ్న కూడా వేధిస్తోంది. వాస్తవానికి.. హైదరాబాద్ జట్టుకు కాస్త రిలీఫ్ ఇచ్చేందుకే సన్రైజర్స్ హైదరాబాద్ ఓనర్ కావ్య పాప ఈ నిర్ణయం తీసుకుందని సమాచారం. వాళ్లు రిలాక్స్ గా ఉంటే తర్వాత మ్యాచ్ లో దూకుడుగా ఆడతారనే ఉద్దేశంలోనే మాల్దీవులకు పించినట్లు తెలుస్తోంది. ఆమె చెన్నైలోనే ఉంటూ వాళ్లను పంపించింది. తర్వాతి మ్యాచ్ బెంగళూరు తో జరగనున్న నేపథ్యంలో.. ఈ టూర్ ప్లాన్ చేసిందని జట్టు వర్గాలు తెలిపాయి. ఈ టూర్ వెళ్లిన తర్వాత ఐదు మ్యాచ్లకు 5 గెలవాల్సిందేనని కండిషన్ కూడా పెట్టారని వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో మాల్దీవుల్లో ఫుల్లుగా రిలాక్స్ వచ్చి గ్రౌండ్ లో దుమ్మురేపేందుకు ఎస్ఆర్ హెచ్ టీమ్ రెడీ అవుతోంది.

# మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్

- రెండు వారాలకు వాయిదా వేసిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ,ఏప్రిల్28( వెలుతురు):**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.. అయితే, దీనిపై విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది సుప్రీంకోర్టు.. తదుపరి విచారణ వరకు మిథున్ రెడ్డికి మధ్యంతర రక్షణ కొనసాగనున్నట్టు– సుప్రీంకోర్టు పేర్కొంది.. తదుపరి విచారణ వరకు మిథున్ రెడ్డికి గతంలో ఇచ్చిన మధ్యంతర రక్షణ కొనసాగనుంది.. కాగా, ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు సంచలనంగా మారిన లిక్కర్ కేసులో ముందస్తు బెయిల్ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించారు ఎంపీ మిథున్ రెడ్డి.. మరోవైపు సుప్రీంకోర్టులో కౌంటర్ దాఖలు చేసింది ఏపీ సీఐడీ.. దీంతో, సీఐడీ దాఖలు చేసిన కౌంటర్ ను పరిశీలించి రీజైండర్ దాఖలు చేసేందుకు సమయం కోరారు మిథున్ రెడ్డి తరఫు న్యాయవాది.. ఇక, లిక్కర్ కేసులో మిథున్ రెడ్డి సీఐడీ ముందు విచారణకు హాజరయ్యారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీ .. మిథున్ రెడ్డి విచారణ సందర్భంగా సరిహద్దుల్లో ఉన్న ఉద్రిక్త పరిస్థితులు కనిపించాయని పేర్కొన్నారు అభిషేక్ సింఘ్వీ.. ఎంపీ మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్‌పై విచారణను సుప్రీంకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఇప్పటికే ఎంపీ మిథున్ రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించిన విషయం విదితమే.. మద్యం స్కామ్ కేసులో మిథున్ రెడ్డిని 8 గంటల పాటు– విచారించారు సిట్ అధికారులు.. మిథున్ రెడ్డి స్టేట్‌మెంట్ రికార్డు చేసి, సంతకాలు తీసుకున్నారు.. విచారణలో సిట్ కీలక సమాచారం రాబట్టినట్లుగా తెలుస్తోంది. లిక్కర్ పాలసీ రూపకల్పన, ఈ వ్యవహారంలో మిథున్ రెడ్డి పాత్ర, అదాన్ డిస్టిలరీ నుంచి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ మద్యం కొనుగోళ్లపై మిథున్ రెడ్డిని ప్రశ్నించినట్లు– సమాచారం.. అయితే, ఇదంతా ఓ కట్టు–కథ, గతంలో కూడా అనేక ఆరోపణలు చేశారని సిట్ విచారణ తర్వాత పేర్కొన్నారు మిథున్ రెడ్డి.. గనుల్లో అవకతవకలు జరిగాయన్నారు, ఏ ఒక్క ఆరోపణ కూడా ఇప్పటి వరకు ప్రూవ్ కాలేదన్నారు. తమ సొంత భూమిని అటవీభూమి అంటూ ఆరోపణలు చేశారని ఎంపీ మిథున్‌రెడ్డి ఫైర్ అయిన విషయం విదితమే.. మద్యం కేసు కూడా రాజకీయ వేధింపుల్లో ఒక భాగమేనన్నారు. ఇక, బెయిల్ పిటిషన్ కోర్టులో ఉన్నందున, ఈ వ్యవహారంలో ఇంకేమీ మాట్లాడలేనని ఎంపీ మిథున్‌రెడ్డి పేర్కొన్నారు.

# పరీక్షల్లో ఫెయిల్‌అవుతానన్న భయం


- ఉరేసుకుని టెన్త్ విద్యార్థి బలవన్మరణం



**హైదరాబాద్,ఏప్రిల్28( వెలుతురు):**
నగరంలోని అల్వాల్, వెస్ట్ వెంకటాపురంలో విషాదం చోటుచేసుకుంది. పరీక్షల్లో విఫలమవుతాననే భయం ఓ లేత ప్రాణాన్ని బలితీసుకుంది. వర్గల్ ప్రభుత్వ బాలుర వసతి గృహంలో పదో తరగతి చదువుతున్న సంజయ్ కుమార్ (15), ఫలితాల వెల్లడికి ముందే తీవ్రమైన ఆందోళనకు గురయ్యాడు. ఇటీవలే టెన్త్ పరీక్షలు ముగియడంతో సంజయ్ సెలవుల కోసం ఇంటికి వచ్చాడు. అయితే, మరో రెండు రోజుల్లో ఫలితాలు రానున్నాయనే వార్త అతని మనసులో భయాన్ని నింపింది. స్నేహితులు చెప్పిన మాటలు మరింత కలవరపెట్టడంతో, పరీక్షల్లో తప్పకుండా ఫెయిల్ అవుతాననే నిర్ణయానికి వచ్చేశాడు. ఈ భయంతోనే ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకుని తన జీవితాన్ని ముగించాడు. చిన్న వయసులోనే సంజయ్ తీసుకున్న ఈ తీవ్రమైన నిర్ణయం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. మార్కులు, ఫలితాలు కేవలం ఒక అంచనా మాత్రమేనని, జీవితం వాటికి ఎంతో అతీతమైనదని చెప్పే ప్రయత్నం చేయడంలో సమాజం ఎక్కడో విఫలమైందని ఈ ఘటన గుర్తుచేస్తోంది. విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి, ఫలితాల భయం ఎంత తీవ్రంగా ఉంటుందో ఈ ఉదంతం కళ్లకు కడుతోంది. సంజయ్ మరణం అతని కుటుంబ సభ్యులకు తీరని శోకాన్ని మిగిల్చింది. ఈ దుఃఖ సమయంలో వారిని ఓదార్చడం ఎవరి తరమూ కాదు. ఇలాంటి విషాదాలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. విద్యార్థుల్లో మానసిక ధైర్యాన్ని నింపడం, పరీక్షలను కేవలం ఒక మైలురాయిగా చూడటం నేర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# శామీర్ పేట పోలీస్ స్టేషన్‌పై ఎసిబి దాడి

**మేడ్చల్,ఏప్రిల్28( వెలుతురు):**



మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పై ఎసిబి దాడులు చేసింది. హైదరాబాద్ నగర శివారు ఉప్పల్ ప్రాంతంలోని ఫ్రీడం ఆయిల్ కంపెనీ గోదాం నుంచి నూనె చోరికి గురైంది. చోరికి గురైన ఆయిల్ తనిఖీల్లో బాగంగా షామీర్ పేట పోలీసులు పట్టుకున్నట్లు తెలుస్తోంది. అయితే పట్టుబడిన ఆయిల్ ను రికవరీ చేసి ఇవ్వడానికి ఆయిల్ పట్టుకున్న పోలీసు డబ్బులు డిమాండ్ చేయగా మొదటి విడతగా కొన్ని డబ్బులు ఇచ్చి మిగతా డబ్బులు ఇస్తుండగా ఎసిబి అధికారులు పట్టుకున్నారు. రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన వారిలో ఎస్సై పరశు రాములు ఉండగా మరికొందరు పోలీసు అధికారులు కూడా ఉన్నట్లు– తెలుస్తోంది. ఇంకా పోలీస్టేషన్ లో దర్యాప్తు కొనసాగుతోంది. ఫ్రీడమ్ ఆయిల్ యజమాని నుండి 2లక్షలు రూపాయలు డిమాండ్ చేయగా యజమాని 22 వేలు రూపాయలు పోలీసులకు ఇస్తుండగా ఎసిబి అధికారులు పట్టు–కున్నారు.

# సీఎం రేవంత్ భయానికే అసెంబ్లీకి కెసిఆర్ డుమ్మా

- కాంగ్రెస్‌ను పొగిడి..ఇప్పుడు విమర్శలా
- మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి



**సంగారెడ్డి,ఏప్రిల్28( వెలుతురు)**
గాంధీ కుటుంబంపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి తిప్పికొట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి భయానికే కేసీఆర్ అసెంబ్లీకి పోవడం లేదని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. కేసీఆర్‌ను కడిగేస్తాడు అని భయం పట్టుకుందన్నారు. అది తప్పించు కోవడానికి అసెంబ్లీకి పోవడం లేదన్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్‌పై మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అంటే నాకు గౌరవం. పరిపూర్ణత చెందిన నాయకుడి అని నేను భావిస్తా. కేసీఆర్ పదేళ్లు సీఎంగా పని చేశారు... చాలా అనుభవజ్ఞులు అని జగ్గారెడ్డి అన్నారు. కానీ.. రేవంత్, కేసీఆర్ సభలో ఎదురు పడండి తెలంగాణ శాసనసభ ఎట్లా ఉంటాదొ చూద్దాని సవాల్ విసిరారు. నిన్న రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలపై జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు. గాంధీ కుటు–ంబం కోసం నెలలు నెలలు వెయిట్ చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చే వరకు గాంధీ కుటు–ంబం హీరో అని కొనియాడారు. తెలంగాణ ఇచ్చిన తర్వాత డబ్లికేట్ గాంధీలు అయ్యారా? అని ప్రశ్నించారు. ప్రజల పట్ల కాంగ్రెస్ హీరో అని.. ప్రతిపక్షానికి విలన్ అన్నారు. బీఆర్ఎస్ ఉనికి కాపాడుకునే పనిలో సభలో జరిగిందన్నారు.. కేసీఆర్ పదేళ్లు సీఎంగా పని చేశారు... చాలా అనుభవజ్ఞులని జగ్గారెడ్డి అన్నారు. ఇప్పుడు గతాన్ని మర్చిపోయి మాట్లాడారని.. డుబ్లికెట్ గాంధీలు అనడం ఆశ్చర్యం అనిపించిందని జగ్గారెడ్డి చెప్పారు. కేసీఆర్ తెలంగాణ నినాదం నుంచి వెనక్కి తగ్గాలని అనుకున్న సమయంలో ఆయన్ని లేపింది కాంగ్రెస్ నేతలే అని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర విభజన జరగాలి అని మా పార్టీ నేతలే వెనక నిలబడి నడిపించారన్నారు. కాంగ్రెస్ నాయకత్వం వెనకాల లేకుంటే కేసీఆర్ దీక్ష జరిగేది కాదు.. ఇది వాస్తవం విమర్శ కోసం చెప్పడం లేదు. రాహుల్ గాంధీ పై కేసీఆర్ మాట జారాడు. మీ మాట పై మీకే విలువ లేదా..? సోనియా గాంధీ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదు అని చెప్పింది నువ్వే కదా..? రాహుల్ గాంధీ తెలంగాణ ఇచ్చేయండి అని చెప్పిన తర్వాతే ... ప్రక్రియ మొదలైంది. అప్పుడేమో.. రాహుల్..సోనియా గాంధీ దేవుళ్ళు అన్నావు. ఇప్పుడు కేసీఆర్ కడుపు నిండి ఉన్నది కాబట్టి దయ్యాలు అయ్యారా ఇవాళ. కేసీఆర్ అనవసరంగా మాట తూలుతున్నారు. నీ పార్టీకి నువ్వు ఎట్లా ప్రచారం చేశావో.. మా పార్టీకి రాహుల్ గాంధీ ప్రచారం చేశారు. రాహుల్ గాంధీ గురించి మాట్లాడిన మాటలకు క్షమాపణ చెప్పాలి. బేషరతుగా క్షమాపణ చెప్పాలి. కేసీఆర్ అంటే నాకు గౌరవం. పరిపూర్ణత చెందిన నాయకుడి అని నేను భావిస్తా. కానీ ఈ వయసులో ఇంత దిగజారి మాట్లాడుదు అవసరమా..? ఎథిక్స్ తో రాజకీయాల్లో ఉన్న కుటుంబం కేవలం రాహుల్ గాంధీ కుటుంబమే. బ్రిటిష్ పాలన లో కూడా లక్షల కోట్లు– ఆస్తులు ధారాదత్తం చేసిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం. బీఆర్ఎస్ ఢిల్లీకి సంచులు మోయలేదా..? ఢిల్లీ.. ఒరిస్సా.. పంజాబ్.. కర్ణాటక.. తమిళనాడు.. డబ్బులు పంపింది నువ్వు కాదా..? ఆరేడు రాష్ట్రాలకు సంచులు పంపింది కేసీఆర్ కాదా..?అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.

# జీవీఎంసీ మేయర్‌గా పీలా ఏకగ్రీవం

- ఎన్నికను బహిష్కరించిన వైసిపి



**విశాఖపట్టణం,ఏప్రిల్28( వెలుతురు):**
గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ జీవీఎంసీ మేయర్‌గా టీడీపీకి చెందిన పీలా శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. శ్రీనివాసరావు పేరును జనసేన ప్రతిపాదించగా.. బీజేపీ బలపరిచింది.. పీలా అభ్యర్థిత్వాన్ని ముక్తకంఠంతో ఆమోదించింది కౌన్సిల్.. ఇక, మేయర్ ఎన్నికలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బహిష్కరించింది.. నూతన మేయర్ పీలా శ్రీనివాసరావుతో ప్రమాణం చేయించారు విశాఖపట్నం జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్.. దీంతో, ఏపీలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్ జీవీఎంసీపై జెండా ఎగరేయాలన్న టీ–డీపీ కల ఎట్టకేలకు నెరవేరింది. ఏడాది కాలపరిమితి కోసం జరుగుతున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయం సాధించారు.. మేయర్ అభ్యర్థిగా ఎ÷–లోర్ లీడర్ పీలా శ్రీనివాస్ పేరును టీ–డీపీ అధిష్టానం ఖరారు చేసింది. పార్టీ బీఫార్మ్ ను పీలాకు అందజేశారు నగర పార్టీ అధ్యక్షుడు గండిబాబ్జీ. ఈ రోజు కౌన్సిల్ ప్రత్యేక సమావేశం జరిగింది.. 98 వార్డులతో వున్న మహా విశాఖ నగర పాలక పీఠం దక్కించుకోవడం రాజకీయ పార్టీలు కీలకంగా భావిస్తాయి. 8 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో విస్తరించి వున్న స్టీల్??? సిటీ– పై పట్టు–సాధించాలంటే మేయర్ పీఠం కీలకం. తెలుగుదేశం పార్టీకి మొదటి నుంచి విశాఖ కంచుకోటే అయినప్పటికీ స్థానిక సంస్థలపై ఆజిమాయిషీ చేసే ఛాన్స్ లభించలేదు. 2011లో జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 58 వార్డులు గెలుచుకుని మేయర్ పీఠం దక్కించుకుంది. నలుగురు ఎమ్మెల్యేల బలం వుండి కూడా టీ–డీపీ 28 స్థానాలకు పరిమితం అయింది. ఇక, రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత లోకల్ బాడీస్ నాయకత్వం మార్పు అనివార్యం అయింది. ఆ జాబితాలో జీవీఎంసీ చేరగా అనూహ్యమైన రాజకీయ పరిణామాలు, క్యాంప్ రాజకీయాలు జరిగాయి. వైఎస్సార్సీపీ, కూటమి పార్టీలు అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించడంతో హై–టె–న్షన్ వాతావరణం నెలకొంది. మ్యాజిక్ ఫిగర్ 74 కోసం ఆఖరి నిముషం వరకు ఊగి సలాట కొనసాగడంతో ఫలితం తీవ్ర ఉత్కంఠకు గురిచేసింది. మాజీమంత్రి అవంతి శ్రీనివాస్ కుమార్తె, 6వ వార్డు కార్పోరేటర్ లక్ష్మి ప్రియాంక ఓటు–తో కూటమి గ–÷–టటె–క్కింది. అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో నాలుగేళ్ల గ్రేటర్ విశాఖ మేయర్ గా పనిచేసిన గొలగాని హరివెంకటకుమారి పదవిని కోల్పోయారు. ఇక, డిప్యూటీ–మేయర్ జియ్యాన్ని శ్రీధర్ పైన నో కాన్ఫిడెన్స్ మోషన్ సక్సెస్ చేసింది కూటమి. దీంతో మేయర్, డీప్యూటీ– మేయర్ స్థానాలు ఖాళీ అయ్యాయి. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ముందుగా మేయర్ ఎలక్షన్ జరుగుతుంది. మొదటి నుంచి ప్రచారంలో వున్న పీలాశ్రీనివాస్ పేరును అధిష్టానం ఖరారు చేసింది. ఉత్త రాంధ్ర పర్యటనలో ముఖ్యమంత్రి దగ్గరకు పీలాను తీసుకు వెళ్లిన ఎమ్మెల్యేలు ఆయన అభ్యర్థిత్వానికి ఆమోదం లభింపజేసుకున్నారు. ఈ రోజు పీలా శ్రీనివాసరావును ఏకగ్రీవంగా మేయర్‌గా ఎన్నుకున్నారు.

# టిడిపి ఖాతాలో పడ్డ గుంటూరు మేయర్

- మేయర్‌గా కోవెలమూడి రవీంద్ర ప్రమాణం



**గుంటూరు,ఏప్రిల్28( వెలుతురు):**
గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్ గా కోవెలమూడి రవీంద్ర విజయం సాధించారు.. టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి అభ్యర్థిగా మేయర్ ఎన్నికల బరిలోకి దిగిన కోవెలమూడి రవీంద్ర.. 34 ఓట్లతో గెలుపొందరు.. కోవెలమూడి రవీంద్రకు అనుకూలంగా 34 ఓట్లు– రాగా.. వైసీపీ తరపున పోటీకి దిగిన అచ్చాల వెంకట రెడ్డికి 27 ఓట్లు మాత్రమే వచ్చాయి.. దీంతో.. గుంటూరు మేయర్ ఎన్నిక కోసం నిర్వహించిన ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో.. మేయర్ గా కూటమి అభ్యర్థి కోవెలమూడి రవీంద్ర ఎన్నికయ్యారు.. మేయర్ ఎన్నిక సందర్భంగా కార్పొరేషన్ వద్ద భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కౌన్సిల్ లో మొత్తం 63 మందిలో 32 ఓట్లు సాధిస్తే మేయర్ పీఠం దక్కించుకోవచ్చు. కానీ, కూటమి అభ్యర్థిగా 34 ఓట్లు– వచ్చాయి.. దీంతో టీ–డీపీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంది.. ఆ తర్వాత కోవెలమూడి రవీంద్రతో మేయర్‌గా ప్రమాణస్వీకారం చేయించారు.. గుంటూరు మేయర్ ఎన్నికపై కృష్ణా– గుంటూరు జిల్లా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. ప్రత్యేక సమావేశం ద్వారా జీఎంసీ కొత్త మేయర్ గా టీ–డీపీకి చెందిన కోవెలమూడి రవీంద్ర ఎన్నికవడం సంతోషంగా ఉంది అన్నారు.. టీ–డీపీలో మొదటినుంచి కష్టపడిన వ్యక్తి కోవెలమూడి.. అలాంటి వ్యక్తి మేయర్ అవకాశం పార్టీ ఇవ్వడం అందరికీ ఆనందంగా ఉందన్నారు.. టీ–డీపీ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు అందరూ కలిసికట్టు–గా పనిచేశారని అభినందించారు ఆలపాటి రాజేందప్రసాద్.. మరోవైపు.. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మేయర్ గా కోవెలమూడి రవీంద్ర గెలవడం ఆనందంగా ఉందన్నారు.. గత ఇరవై ఏళ్లుగా కోవెలమూడి పార్టీకోసం కష్టపడ్డారు. నిజమైన కార్యకర్తకు పదవి లభించింది. అభివృద్ధిలో ముందుకువెళ్లాలన్నదే మా లక్ష్యం. అందులో భాగంగానే ఈ మార్పు. ఎమ్మెల్యేలు, ఎంపీ, కార్పోరేటర్లు అందరం కలిసి గుంటూరు అభివృద్ధికి కలిసిమెలిసి పనిచేస్తామని వెల్లడించారు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్..

# ధాన్య కొనుగోళ్లు చేపట్టండి


- కొనుగోలు కేంద్రాల్లో పేరుకుంటున్న ధాన్యం

**నిజామాబాద్,ఏప్రిల్28( వెలుతురు):**
సకాలంలో ధాన్యం కొనుగోళ్లు జరగక పోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. రోజుల తరబడి రైతులు తమ ధాన్యంతో పడిగాపులు కాస్తున్నా, పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. అకాల వర్షాలు వారిని ఆందోళనకు గురిచేస్తోంది. లారీ కాంట్రాక్టర్లు కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. నిజామాబాద్ జిల్లాలో అన్నదాతలు పండించిన బంగారం కుప్పలు తెప్పలుగా కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయింది. ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ ధాన్యం రాశులు కళ్లెదుటే క్షీణిస్తుంటే రైతుల గుండెలు మాత్రం ఆందోళనతో కొట్టుకుంటున్నాయి. దీనికి కారణం లారీల కొరత.. ధాన్యాన్ని తరలించేందుకు లారీలు అందుబాటులో లేకపోవడంతో కొనుగోలు కేంద్రాలు ధాన్యం కుప్పలతో నిండిపోయాయి. ధాన్యం తరలింపునకు వినియోగించాల్సిన లారీలను నల్ల మట్టి, ఇసుక వంటి ఇతర వ్యాపారాలకు మళ్లిస్తుండటంతోనే ఈ పరిస్థితి తలెత్తిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కష్టాన్ని, నష్టాన్ని ఏ మాత్రం పట్టించుకోకుండా అధికారులు చోద్యం చూస్తున్నారని మండిపడుతున్నారు. ఒక్కో గింజను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, ఎన్నో కష్టనష్టాలకోర్చి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు పడుతున్న బాధ వర్ణనాతీతం. సమయానికి ధాన్యం తరలింపు జరగకపోవడంతో నాణ్యత తగ్గిపోతోంది. మరోవైపు అప్పులు తెచ్చి వ్యవసాయం చేసిన రైతులు వాటిని తీర్చలేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు– చేసింది బాగానే ఉంది. కానీ, ధాన్యం తరలింపునకు సరైన వ్యవస్థ లేకపోతే ఈ కేంద్రాలు రైతులకు ఏ విధంగా ఉపయోగపడతాయి..? లారీ కాంట్రాక్టర్ల స్వార్థపూరిత చర్యలకు అడ్డుకట్ట వేయకపోతే, రైతుల కష్టాలు ఇలాగే కొనసాగుతాయి. ఇప్పటి–కై–నా అధికారులు స్పందించి, తక్షణమే లారీలను అందుబాటు–లోకి తెచ్చి ధాన్యం తరలింపునకు చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటు–న్నారు. లేదంటే, పండించిన పంట కళ్లెదుటే మట్టిపాలై, వారి జీవితాలు మరింత దుర్భరంగా మారే ప్రమాదం ఉంది.



# యాదాద్రి పవర్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం

**నల్లగొండ,ఏప్రిల్28( వెలుతురు):**



జిల్లాలోని యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో రాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ప్లాంట్‌లోని మొదటి యూనిట్‌లో ఈ ప్రమాదం జరిగింది. బాయిలర్ నుండి ఆయిల్ కారుతుండగా, దాని కింద వెల్డింగ్ పనులు జరుగుతుండటంతో మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. ఈ సమయంలో యూనిట్ ట్రయల్ రన్ కోసం సిద్ధమవుతోంది. అదృష్టవశాత్తు, ప్రాణ నష్టం జరగలేదు, కానీ ఆస్తి నష్టం సంభవించి ఉండవచ్చని భావిస్తున్నారు. ఘటన జరిగిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ జరుపుతున్నారు. ట్రయల్ రన్‌లో ఉండగానే ఇలాంటి ఘటన జరగడం ఆందోళన కలిగిస్తోంది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# రావిడపూడి-చిరు సినిమాపై భారీ అంచనాలు

## చిరుకు జోడీగా నయనతార అంటూ వార్తలు

మెగాస్టార్ చిరంజీవి, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావుపూడి కాంబినేషన్ ఓ మూవీ రాబోతున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఈ సినిమా పూజాకార్యక్రమాలు కూడా పూర్తి చేసుకుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ రూమర్ నెట్టింట వైరల్ అవుతోంది. అదేంటంటే.. ఈ చిత్రంలో చిరు సరసన మరోసారి నయనతార నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. నయనతార తోపాటు ఇందులో బాలీవుడ్ నటి పరిణితి చోప్రా కూడా కీలక పాత్రలో నటిస్తారని సినీ వర్గాల టాక్. ఇప్పటికే నయనతార..చిరుకు జోడీగా సైరా సినిమా చేసిన విషయం తెలిసిందే. అయితే, అందులో సాంగ్స్ కు గానీ, రొమాన్స్ కు గానీ పెద్దగా స్కోప్ లేకపోవడంతో ఫ్యాన్స్ నిరుత్సాహపడ్డారు. ఇక, గాడ్ ఫాదర్ లో చెల్లిగా నటించినా.. ఇద్దరి మధ్య డైలాగ్స్ లేవు. ఈ క్రమంలో అనిల్ తెరకెక్కించబోయే సినిమాలో చిరు, నయన్ కలిసి నటిస్తే.. ఫ్యాన్స్ కు పండగనే చెప్పాలి. ఈ సినిమా కామెడీ, మాస్ ఎంటర్ టైనర్ గా రూపొందనుంది. ఇందులో అనిల్.. వింటేజ్ మెగాస్టార్ ను చూపించనున్నట్లు తెలుస్తోంది. దీంతో చిరు–నయన్ మధ్య రోమాన్స్, సాంగ్స్ చూసి అభిమానులు ఎంజాయ్ చేసే అవకాశం ఉంది. కాగా, ఈ మూవీ షూటింగ్ త్వరలోనే ప్రారంభించనున్నారు. టాలీవుడ్ లో వరుస విజయాలు అందుకున్న దర్శకులో అనిల్ రావిపూడి ఒకరు. రీసెంట్ గా 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. . ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి కోసం ఓ స్క్రిప్ట్ రెడీ చేస్తున్నారు. ఇప్పటికే వీరి మధ్య కథా చర్చలు కూడా పూర్తయ్యాయి. వైజాగ్ లో అనిల్ రావిపూడి తన టీమ్ తో కలిసి స్క్రిప్ట్ వర్క్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సినిమా కథ గురించి మాట్లాడుకుంటే.. ఇది పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రమని, ఈ మూవీ షూటింగ్ కోసం తాను ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను అని, ఇంతకు ముందు చిరంజీవి పలు ఇంటర్వ్యూలలో ఇప్పటికే చెప్పేశారు. ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవి కి సిస్టర్ రోల్ ఉందని..ఈ పాత్రలో సీనియర్ హీరోయిన్ జ్యోతిక నటించబోతుందని టాక్ నడుస్తోంది. మరి ఈ వార్తలో ఎంతవరకు నిజం ఉందో తెలియదు, కానీ ఈ న్యూస్ వైరల్ అవుతుంది. ఇంతకు ముందు చిరు ఇంకా జ్యోతిక 'ఠాగూర్' మూవీలో జంటగా నటించారు. అప్పట్లో ఈ జోడికి మంచి మార్కులు కూడా పడ్డాయి. ఇక ప్రజంట్ జ్యోతిక కూడా ఫుల్ ఫామ్‌లో ఉంది.. వరుస సినిమాలు అలాగే పలు హిందీ సిరీస్‌లో కూడా నటిస్తోంది.




# సమంత శుభం ట్రైలర్ విడుదల

హీరోయిన్ సమంత నిర్మిస్తున్న తొలి మూవీ 'శుభం'. అంత కొత్తవారితో తెరకెక్కిస్తున్న ఈ సినిమాకు 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. ఇందులో మల్గిరెడ్డి, శ్రియ కొంతం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్ కీలక పాత్రల్లో నటించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్ ను సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు సమంత. ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచింది. ఇందులో సామ్ కూడా కీ రోల్ లో నటించారు. కామెడీ, హర్రర్ నేపథ్యంలో రూపొందించిన ఈ సినిమా మే 9న విడుదల కానుంది.







# బెల్లంకొండ మూవీ కిష్కింధపురి

బెల్లంకొండ సాయి శ్రీనివాస్.. ప్రజంట్ వరుస సినిమాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఈ చిత్రాల్లో 'భైరవం' ఇంకా 'టైసన్ నాయుడు' చిత్రాల షూటింగ్ దాదాపు ఫినిషింగ్‌కి రాగా. ఇక ఈ సినిమాలు కాకుండా సాయి శ్రీనివాస్ కెరీర్ తన 11వ సినిమా కూడా రాబోతుంది. దర్శకుడు కౌశిక్ పగళ్ళపాటి తెరకెక్కిస్తున్న ఈ చిత్రంతో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, నిర్మాత సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక గ్రిప్పింగ్ హర్రర్–మిస్టరీ బ్యాక్ డ్రాప్‌లో రాబోతున్న ఈ సినిమా గురించి..తాజాగా మేకర్స్ ఇప్పుడు అఫీషియల్‌గా సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ ప్రాజెక్ట్ కి 'కిష్కింధపురి' అనే టైటిల్‌ను ఫిక్స్ చేయగా, ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ఎక్సయిటింగ్ ఎక్స్ ప్రెషన్స్‌తో కనిపిస్తున్నారు. చేతుల్లో జ్వాలలు పట్టుకుని, బెల్లంకొండ శ్రీనివాస్ , అనుపమ ఇద్దరు అడవిలో ఏదో వెతుకుతున్నట్లు కనిపించారు. బ్యాక్ డ్రాప్‌లో ఒక బంగ్లా కనిపించడం థ్రిల్లింగ్ వైబ్‌ని తీసుకొచ్చింది. మొత్తానికి టైటిల్, పోస్టర్ రెండూ మూవీ పై అంచనాలు పెంచగా, ఫస్ట్ లుక్ పోస్టర్ ద్వారా మేకర్స్ ఏప్రిల్ 29న సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేస్తామని ప్రకటించారు.

# పెళ్లెప్పుడు...త్వరలోనే చేసుకుంటా

## నటుడు విశ్వక్‌సేన్ మనసులో మాట

టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. మంచి టాలెంట్ ఉన్న విశ్వక్ సేన్ ఎందుకో సూపర్ హిట్స్ అందుకోలేకపోతున్నాడు. చివరిగా 'లైలా' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఘోర పరాజయం పొందింది. ఈ సినిమా కోసం విశ్వక్ సేన్ చాలా కష్టపడ్డాడు. ప్రమోషన్స్ కూడా గట్టిగానే చేశాడు. అయిన ఫలితం మారలేదు. ఈ సారి మాత్రం గట్టి హిట్ కొట్టాలనే కసి మీద ఉన్నాడు. లైలా సినిమా ఫెయిల్యూర్ తర్వాత విశ్వక్ సేన్ పెద్దగా కనిపించింది లేదు. తాజాగా నేచురల్ స్టార్ నాని నటించిన 'హిట్ 3' చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి హజరై అదిరిపోయే స్పీచ్ ఇచ్చాడు. హిట్ ఫ్రాంచైజీ ఫస్ట్ పార్ట్‌లో విశ్వక్ సేన్ నటించిన నేపథ్యంలో హిట్ 3 ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి ఆహ్వానించారు. ఆయన్ను సుమ సరదాగా ఇంటరాగేషన్ చేశారు. ఆఫీసర్‌నే ఇంటరాగేషన్ చేస్తారా? అంటూ సుమను ప్రశ్నించాడు విశ్వక్.. ఇప్పుడు ఆఫీసర్ అర్జున్ సర్కార్ కదా.. అని సుమ అనడంతో దీనికి 'మా తెలంగాణ బ్రాంచ్‌లో నేనే కదా ఆఫీసర్‌ను' అని విశ్వక్ సరదాగా కామెంట్ చేశారు. 'అర్జున్ సర్కార్, విక్రమ్‌లో లేని క్వాలిటీ ఏంటి అని మీరు అనుకుంటున్నారు.' అన్న ప్రశ్నకు విశ్వక్.. 'ఫిట్టింగ్ ఇది. ఇద్దరిలో ఉండే ప్రశాంతత. కామ్ నెస్ అంటూ సమాధానం ఇచ్చారు. ఈ మధ్యే నా వయస్సు 30కి చేరుకుందని , ఇప్పుడు కాస్త స్పీడ్ తగ్గించి కూల్ గా ఉండేందుకు ప్రయత్నిస్తున్నాను. ఊరికే అటు ఇటు పరిగెడుతూ ఉన్నా.. ఇప్పటి నుంచి అది తగ్గిపోతుందని అని చెప్పారు. నాని, అడివి శేష్ నుంచి కూల్ గా ఉండటం నేర్చుకుంటున్నాను అని చెప్పారు. ఇక మీరు పెళ్ళెప్పుడు చేసుకోవాలనుకుంటున్నారు?' అని సుమ అడగ్గా.. మా అమ్మకు సంబంధాలు చూడమని మొన్ననే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాను. సో.. ఎప్పుడు దొరికితే అప్పుడు చేసుకుంటాను అని విశ్వక్ చెప్పడంతో త్వరలో మనోడు కూడా పప్పు అన్నం పెట్టించబోతున్నాడని ఫ్యాన్స్ సంబరపడిపోతున్నారు.






# అమెరికాలో కన్నప్ప ప్రచారం

## మే 8వ తేదీ నుంచి వరుస ప్రచార కార్యక్రమాలు

మంచు విష్ణు కీలక పాత్రలో రూపొందుతున్న చిత్రం 'కన్నప్ప' ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహించారు. ప్రీతి ముకుందన్ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పనులు పూర్తిచేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈక్రమంలో మంచు విష్ణు ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. గత కొన్నేళ్లుగా తెలుగు సినిమాలకు అమెరికాలో మంచి ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో అక్కడి మార్కెట్‌పైనా దృష్టిపెట్టారు. ఇందులోభాగంగానే 'కన్నప్ప' మూవీకి సంబంధించి పలు ఈవెంట్‌లను ప్లాన్ చేశారు. మే 8వ తేదీ నుంచి వరుసగా ప్రచార కార్యక్రమాలు జరగనున్నాయి. అలాగే రోడ్‌షోలను కూడా నిర్వహిస్తున్నారు. న్యూజెర్సీ ఇందుకు వేదిక కానుంది. డల్లాస్, లాస్ ఏంజిల్స్ సహా అమెరికాలోని పలు ప్రాంతాల్లో 'కన్నప్ప'ను ప్రచారం చేయనున్నారు. 'కన్నప్ప' ప్రచారం విషయంలో మంచు విష్ణు మంచి ప్లానింగ్‌తో ముందుకువెళుతున్నారు. మే నెల మొదటి 15 రోజుల్లో అమెరికాలో ప్రచారం పూర్తి చేసి, తిరిగి వచ్చిన తర్వాత భారత్‌లో అందుకు సంబంధించిన ఈవెంట్‌లను నిర్వహించనున్నారు. జూన్ 27న విడుదల నేపథ్యంలో నెల రోజుల పాటు వివిధ నగరాల్లో ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. అమెరికా పర్యటన పూర్తయిన తర్వాత దీనికి సంబంధించిన షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. ఇక్కడ ప్రచారంలో సినిమాలో కీలకపాత్రలు పోషించిన నటీనటులు కూడా పాల్గొననున్నారు. మోహన్‌బాబు, శరత్‌కుమార్, ముకేశ్ రుషి, రఘుబాబు, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్, మోహన్‌లాల్, కాజల్, అక్షయ్‌కుమార్ అతిథి పాత్రల్లో కనిపించనున్నారు. ఏవీఏ ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ పతాకంపై మోహన్‌బాబు నిర్మిస్తున్న ఈ మూవీకి విష్ణునే కథ, స్క్రీన్‌ప్లే అందించారు. దాదాపు రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ మూవీని తీర్చిదిద్దారు.

# ఏంటి.. కియారా అద్వాని కవలలకి జన్మనివ్వనుందా.. అలాంటి హింట్ ఇచ్చిందా?

బాలీవుడ్ బ్యూటీ కియరా అద్వాని గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ ముద్దుగుమ్మ తెలుగులో భరత్ అనే నేను సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత రామ్ చరణ్‌తో వినయ విధేయ రామ అంటూ సందడి చేసింది. ఆ తరువాత మళ్లీ బాలీవుడ్ మీదే ఎక్కువగా ఫోకస్ పెట్టింది. అక్కడ వరుస సినిమాలు చేస్తూ సందడి చేసిన ఈ ముద్దుగుమ్మ ఇటీవల గేమ్ ఛేంజర్ చిత్రంతో తెలుగులో పలకరించింది. ఈ చిత్రం కూడా బాక్సాఫీస్ వద్ద పరాజయం చెందింది. దీంతో రామ్ చరణ్ కియారా కాంబోకి ఫెయిల్యూర్ కాంబో అనే ముద్ర పడిందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఇక కియారా సిద్ధార్థ్ మల్హోత్రాని ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. వీరి జంట చూడ ముచ్చటగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇక పెళ్లైన కొద్ది రోజులకి ఈ జంట గుడ్ న్యూస్ చెప్పారు. సిద్దార్థ్ మల్హోత్ర, కియారా అద్వానీలు తమకు పండండి బిడ్డ పుట్టబోతోన్నారని చిట్టి సాక్సులను షేర్ చేశారు. ఇక ఇలా గుడ్ న్యూస్ చెప్పారో లేదో.. నెటిజన్లు, సెలెబ్రిటీలు వీరికి శుభాకాంక్షలు తెలియజేశారు. సమంత, రకుల్, రియా కపూర్, ఇషాన్ కట్టార్, హ్యూమా ఖురేషి వంటి వారు కూడా విషెస్ తెలియజేశారు. ఫిబ్రవరి 28వ తేదీ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ వేదికగా ప్రెగ్నెన్సీ గురించి చెప్పారు. రాజస్థాన్‌లోని సూర్యగఢ్ ప్యాలెస్ లో 2023 ఫిబ్రవరి 7వ తేదీ వీరిద్దరూ వివాహం చేసుకున్నారు. కియారా అద్వాని త్వరలో పండంటి బిడ్డకి జన్మనివ్వబోతుండగా, ఆమెకి కవలలు పుట్టబోతున్నారని అంటున్నారు. ఓ ఇంటర్వ్యూలో తనకి కావల్సింది ఇద్దరు ఆరోగ్యవంతులైన పిల్లలు, ఒక అమ్మాయి, అబ్బాయి అని చెప్పుకురావడంతో దీనిపై నెటిజన్స్ కియారాకి కవలలు పుట్టబోతున్నారని చెప్పుకొస్తున్నారు. మరి చూడాలి రానున్న రోజులు కియారా తన అభిమానులకి ఎలాంటి గుడ్ న్యూస్ అందిస్తుందనేది.

## తిరుపతి జిల్లాలో ఘోరరోడ్డు ప్రమాదం

- ఘటనా స్థలంలో ఐదుగురు దుర్మరణం




**తిరుపతి,ఏప్రిల్28( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్‌లో మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.. తిరుపతిలో జిల్లాలో జరిగిన ఈ ప్రమాదంలో అక్కడిక్కడే ఐదుగురు మృతిచెందారు.. ఈ ఘటనలో మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి.. పూతలపట్టు- నాయుడుపేట జాతీయ రహదారిపై పాకాల మండలం తోటపల్లి దగ్గర ఘోరు ప్రమాదం చోటు చేసుకుంది.. కం-టైనర్ వాహనం కిందకు దూసుకెళ్లింది కారు.. ఈ ఘటనలో ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు.. ప్రమాదంలో మరో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా.. వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.. మృతుల్లో ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు, 9 ఏళ్ల బాలుడు ఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు.. అందరూ ఒకే కుటుంబానికి చెందిన వారిగా గుర్తించారు.. ప్రమాదానికి గురైన వాహనం.. తమిళనాడు రిజిస్ట్రేషన్ నంబర్ కలిగి ఉండడంతో.. మృతులు కూడా ఆ రాష్ట్రానికి చెందినవారిగానే అనుమానిస్తున్నారు..

## పహల్గాం దాడిపై అనుచిత పోస్ట్

- బోజ్‌పురి గాయనిపై కేసు నమోదు



**లక్నో,ఏప్రిల్28( వెలుతురు):**
ప్రపంచ నేతలు, ప్రపంచ పౌరులు పహల్గాం దాడిని నిర్ద్వందంగా ఖండిస్తుంటే, భోజ్‌పురి గాయని..నేహా సింగ్ రాథోడ్ మాత్రం భద్రతా వైఫలంయం అంటూ పోస్ట్ చేసింది. 26 మంది పౌరుల ప్రాణాలను బలిగొన్న ఇటీ-వలి పహల్గామ్ ఉగ్రవాద దాడి, ప్రభుత్వం, నిఘా, భద్రతా వైఫల్యం అని పేర్కొంటూ పోస్టులు పెట్టింది. దేశానికి తమ వంతు అండగా ఉండాల్సి భారత పౌరురాలు, గాయని అయి ఉండీ కూడా ఏ మాత్రం సిగ్గులేకుండా నిస్సిగ్గుగా మోడీ ప్రభుత్వంపై రాజకీయం చేస్తూ.. సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. పహల్గాం దాడి పేరుతో ప్రధాని మోడీ ఇప్పుడు బీహార్‌లో ఓట్లు- అడుగుతారని ఆమె చేసిన వీడియోను పాకిస్తాన్ జర్నలిస్టుల బృందం నిర్వహిస్తున్న హ్యాండిల్ తిరిగి పోస్ట్ చేయడంతో లక్నోలోని హజ్రత్‌గంజ్‌లో నేహాపై కేసు నమోదైంది. ఈ గాయని గతంలో కూడా ఇలాంటి సోషల్ మీడియా తప్పుడు మాటలు, తప్పుడు పోస్టులు చేసి వివాదాల్లో చిక్కుకుంది. అయినా ఈమెకు తెలిసిరాక, మళ్లీ దేశం మీద తెగబడింది.


## ఐదేళ్లు వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిన వైకాపా: నిమ్మల




**ఏలూరు,ఏప్రిల్28( వెలుతురు):**
ఏపీలో ఐదేళ్లపాటు వ్యవసాయ రంగాన్ని మూతవేసిన వైసీపీ వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. సోమవారం పాలకొల్లు మండలం లంకలకోడేరు, వెంకటాపురం గ్రామాల్లో కాలవగట్లను రహదారులుగా మార్చే పనులకు మంత్రి నిమ్మల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడారు. ఐదేళ్ల పాలనలో రైతులను పూర్తిగా విస్మరించిన జగన్‌కు, ఆ పార్టీకి రాజకీయాల్లో ఉండే అర్హత లేదని అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రైతుల రహదారుల కోసం ఒక్క తట్ట కంకర వేయలేదని మండిపడ్డారు. కాల్వల్లో ఒక తట్ట పూడిక మట్టి తీసింది లేదని చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్రానికి వైసీపీ అవసరం లేదని.. ఆ పార్టీకి ఓట్లు- అడిగి అర్హత లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శలు చేశారు.

## చెత్త సేకరణకు అధిక ప్రాధాన్యం

- మంత్రి నారాయణ వెల్లడి




**విజయవాడ,ఏప్రిల్28( వెలుతురు):**
చెత్త సేకరణకు మున్సిపల్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి నారాయణ తెలిపారు. సోమవారం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో కెపాసిటీ-బిల్డింగ్, బిహేవియరల్ చేంజ్‌పై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. వర్క్ షాప్‌నకు మంత్రి నారాయణ, కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. మున్సిపాలిటీల్లో సాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్ తొలగించడం ఎంతో సవాల్‌తో కూడినదని అన్నారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో 6500 టన్నుల సాలిడ్ వేస్ట్ ప్రతి రోజూ వస్తుందని చెప్పారు. ఏరోజు కారోజు ఈ చెత్తనంతా తొలగించాలని అన్నారు. గత జగన్ ప్రభుత్వం 80 లక్షల టన్నుల చెత్తను వదిలి వెళ్లిందని మంత్రి నారాయణ అన్నారు.

# ఉద్రిక్తతల నివారణకు దౌత్యమే శరణ్యం

- సోదరుడు షహబాజ్‌కు నవాజ్ సూచన

**ఇస్లామాబాద్,ఏప్రిల్28( వెలుతురు):**
పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో భారత్, పాక్ మధ్య పెరిగిన ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. భారత్ ఎలాంటి తీవ్ర చర్యలు తీసుకుంటుందో అన్న భయాందోళనలు నెలకొన్నాయి. ప్రపంచదేశాలు సైతం పాక్‌ను దుమ్మెత్తి పోస్తున్నాయి. ఈ క్రమంలో ఈ పరిస్థితులను దౌత్య మార్గం ద్వారా పరిష్కరించుకోవాలని పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. రెండు అణ్వాయుధ దేశాల మధ్య శాంతిని పునరుద్ధరించేందుకు అందుబాటులో ఉన్న అన్ని దౌత్య మార్గాలను వినియోగించుకోవాలని తన సోదరుడు, ప్రస్తుత ప్రధాని షెహబాజ్‌కు సూచించినట్లు వార్తలు వచ్చాయి. నవాజ్ నివాసంలో వీరి మధ్య సమావేశం జరిగింది పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో భారత్, పాక్‌ల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు- పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కింది. సిమ్లా ఒప్పందంతోపాటు- మిగిలిన ద్వైపాక్షిక ఒప్పందాలను పక్కనబెడుతున్నట్లు ప్రకటించింది. తమ గగనతలంలో భారత్‌కు చెందిన విమానాలకు అనుమతిని నిలిపేస్తున్నట్లు వెల్లడించింది. ఈ దాడి తర్వాత పాక్ నేతలు ప్రేలాపనలు





చేస్తున్నారు. భారత్‌పై దాడి చేసేందుకే 130 అణుబాంబులు సిద్ధంగా ఉంచినట్లు- పాకిస్థాన్ మంత్రి హనీఫ్ అబ్బాసీ బహిరంగ బెదిరింపులకు దిగారు. మతం, ఆచారాలు, సంప్రదాయాలు, ఆలోచనలు, ఆకాంక్షల్లో హిందూ, ముస్లింలు వేర్వేరు. వీటి ఆధారంగానే రెండు దేశాలు ఉండాలనే భావన ఏర్పడింది. పాకిస్థాన్ ఏర్పాటుకు పూర్వీకులు ఎన్నో త్యాగాలు చేశారు. వాటిని ఎలా కాపాడుకోవాలో మనకు తెలుసని పాక్ ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. పాక్ మాజీ విదేశాంగ మంత్రి, పాక్ పీపుల్స్ పార్టీ చీఫ్ భిలావల్ భుట్టో జర్దారీ నోరు పారేసుకుకున్న సంగతి తెలిసిందే. సింధూ నదిలో నీరు పారకపోతే.. రక్తం పారుతుందంటూ ఆయన రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. సింధూ నది తమదేనని, ఆ నాగరికతకు నిజమైన సంరక్షకులం తామేనంటూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కిన సంగతి తెలిసిందే. ఈ తరుణంలో నవాజ్ స్పందన వచ్చింది.

# భారత్‌పై విషం కక్కుతున్న పాక్ యూట్యూబ్ చానెళ్లు

- డాన్, జియో న్యూస్ వంటి యూట్యూబ్ చానెళ్లపై నిషేధం
- పహల్గామ్ దాడిపై బిబిసి వార్తకు కూడా ఖండన

**న్యూఢిల్లీ,ఏప్రిల్28( వెలుతురు):**
భారత్ గురించి 'తప్పుడు, రెచ్చగొట్టే, మతపరంగా సున్నితమైన అంశాలను' ప్రసారం చేస్తున్నాయనే ఆరోపణపై 16 పాకిస్తానీ యూట్యూబ్ చానెళ్లను కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. అదే సమయలో పహల్గామ్ దాడిపై బిబిసి ప్రసారం చేసిన వార్తకు కూడా కేంద్రం తీవ్ర స్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేసిందని అధికారులు సోమవారం వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్‌లోని పర్యాటక పట్టణం పహల్గామ్ మైదాన ప్రాంతంలో ఈ నెల 22వ ఉగ్ర దాడి నేపథ్యంలో కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖ సిఫార్సు మేరకు ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నది. ఆ దాడిలో పర్యాటకులతో సహా 26 మంది వ్యక్తులు హతులైన విషయం విదితమే. ఉగ్రవాదులను తీవ్రవాదులుగా పేర్కొన్న బిబిసి ప్రసారం చేసే వార్తలను విదేశాంగ మంత్రిత్వశాఖ పర్యవేక్షించనున్నదని అధికారులు తెలిపారు. కేంద్రం నిషేధించిన పాక్ యూట్యూబ్ చానెళ్లు డాన్ న్యూస్, ఇర్షాద్ భట్టి, సమా టివి, ఎఆర్‌వై న్యూస్, బిఒఎల న్యూస్, రఫ్తార్, ది పాకిస్తాన్ రెఫరెన్స్, జియో న్యూస్, సమా స్పోర్ట్స్, జిఎన్ఎన్, ఉజెయిన్ క్రికెట్, ఉమర్ చీమా ఎక్స్‌క్లూజివ్, ఆస్మా షిరాజి, మునీబ్ ఫారూఖ్, సునో న్యూస్, రజీ నామా. 'జమ్మూ కాశ్మీర్‌లో పహల్గామ్ ఉగ్ర దాడి ఘటన నేపథ్యంలో భారత్‌పైన, దాని సైన్యం, భద్రతా సంస్థలపైన రెచ్చగొట్టే, మతపరంగా సున్నితమైన అంశాలను. అసత్య, తప్పుదోవ పట్టించే కథనాలను ప్రసారం చేస్తున్నందుకు పాకిస్తానీ యూట్యూబ్ చానెళ్లను హోమ్ మంత్రిత్వశాఖ సిఫార్సులపై కేంద్ర ప్రభుత్వం నిషేధించింది' అని అధికారులు వివరించారు. పహల్గామ్‌లో ఇటీవలి భీకర ఉగ్ర దాడికి సంబంధించి ప్రముఖ అంతర్జాతీయ వార్తా సంస్థ బిబిసి ప్రచురించిన ఒక కథనంపై భారత ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం




వ్యక్తం చేసింది. ఆ దాడిని 'తీవ్రవాదుల దాడి'గా అభివర్ణించడాన్ని కేంద్రం ఆక్షేపిస్తూ, బిబిసి పక్షపాత ధోరణిని ప్రదర్శిస్తోందని ఆరోపించింది. విదేశాంగ శాఖ ఈ మేరకు బిబిసి భారత్ విభాగం అధిపతి జాకీ మార్టిన్‌కు లేఖ రాసింది. 'కాశ్మీర్‌లో దాడి తరువాత భారతీయులకు వీసాలనే పాకిస్తాన్ రద్దు చేసింది' అనే శీర్షికతో బిబిసి ప్రచురించిన కథనంలో పహల్గామ్ ఘటనను ఉగ్రవాద చర్యగా పేర్కొనడానికి బదులు 'మిలిటెంట్ దాడి' అని ప్రస్తావించడంపై కేంద్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది వాస్తవాలను వక్రీకరించడమేనని, బాధితుల పట్ల అగౌరవాన్ని సూచిస్తుందని కేంద్రం తన లేఖలో పేర్కొన్నది. ఉగ్ర దాడి తీవ్రతను తగ్గించి చూపే యత్నం చేశారని ప్రభుత్వం విమర్శించింది. వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవాలని బిబిసికి సూచిస్తూ, ఈ నెల 22న పహల్గామ్‌లో జరిగిన దాడికి సంబంధించిన పూర్తి వివరాలను కూడా విదేశాంగ శాఖ తన లేఖతో పాటు- పంపింది. 'ఉగ్రవాదులను తీవ్రవాదులుగా పేర్కొనడంపై బిబిసికి ఒక లేఖ పంపడమైంది. ఎంఇఎ విదేశీ ప్రచార విభాగం బిబిసి వార్త పంపే తీరును పర్యవేక్షించనున్నది' అని అధికారి ఒకరు తెలియజేశారు. ఆ రోజు పట్టపగలు, రద్దీగా ఉన్న ప్రాంతంలో ఉగ్రవాదులు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఆ ఘటనను ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి కూడా.

# గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరు పోర్టు

- పోర్టు పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు
- మార్చి 2026 నాటికిపూర్తి చేసేలా లక్ష్యం
- మచిలీపట్లనం పోర్టు పనులు పరిశీలించిన మంత్రులు

**మచిలీపట్నం,ఏప్రిల్28( వెలుతురు):**
గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరు పోర్టు మారేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని మంత్రులు అన్నారు. ఇన్లాండ్ వాటర్ వేస్ అభివృద్ధి చేయడం ద్వారా అమరావతి నిర్మాణంలో కూడా పోర్టు భాగస్వామిగా మారబోతోందన్నారు. పోర్టు పనులు త్వరగా పూర్తి చేయడం ద్వారా పోర్ట్ బేస్డ్ ఇండస్ట్రీలు కూడా ఎక్కువగా మచిలీపట్నంలో ఏర్పడేందుకు అవకాశాలు ఉంటా యన్నారు. మచిలీపట్నంలో పోర్టు పనులను మంత్రులు కొల్లు రవీంద్ర , బీసీ జనార్దన్ రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా పోర్టు నిర్మాణ స్థితిని మంత్రులకు కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ క్రమంలో సోమవారం మంత్రులు కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..



ఇప్పటి వరకు నాలుగు బెర్తుల పనులు, రోడ్డు పనులు, విజయవాడకు అనుసంధానించే పనులు 40 శాతం పూర్తయ్యాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పోర్టు పనులపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నారని, మరోవైపు బందరులో టూరిజం హబ్ ఏర్పాటు పనులు చేస్తున్నామని, సర్క్యూట్ టూరిజం అభివృద్ధి చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రులు కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. మార్చి 2026 నాటికి మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పూర్తి చేయాలనే లక్ష్యంతో కాల పరిమితి పొడిగింపు చేశాం అని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వంలో ఫిషింగ్ హార్బర్ పనులు నిలిచిపోయాయని, హార్బర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనే ఆలోచనతో దాదాపు రూ.422 కోట్లతో నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే దాదాపు 57 శాతం పనులు పూర్తయ్యాయి కానీ కీలకమైన పనుల్లో జాప్యం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాతే ఫిషింగ్ హర్బర్ పనులు వేగంగా ముందుకు కదులుతున్నాయని మంత్రి చెప్పుకొచ్చారు. మచిలీపట్నం ఫిషింగ్ హర్బర్ పనులను మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్ పర్యవేక్షించారు. మార్చి 2026 నాటికి ఫిషింగ్ హార్బర్‌ను పూర్తి చేయాలనే లక్షయంతో 2వ సారి కాలపరిమితి పొడిగింపు చేశాం. దాదాపు రూ.3500 కోట్లతో ఈ 9 ఫిషింగ్ హార్బర్లు అన్ని పూర్తి చేస్తున్నాం. ఫిషింగ్ హార్బర్ పూర్తయిన తర్వాత ఈ ప్రాంతాన్ని టూరిజం హాబ్‌గా తీర్చిదిద్దాలని మంత్రి కొల్లు రవీంద్ర కృషి చేస్తున్నారని మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాతే ఫిషింగ్ హార్బర్ పనులు వేగంగా ముందుకు కదులుతున్నాయి. పోర్టులు, ఫిషింగ్ హార్బర్‌ల పురోగతిపై మేము ప్రతీ నెలా సమీక్షలు చేస్తున్నాం. స్థానిక మంత్రి, కలెక్టర్ ఆధ్వర్యంలో సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం. మార్చి 2026కు ఫిషింగ్ హార్బర్‌ను పూర్తి చేసి, ప్రజలకు అంకితం చేస్తాం. సీ మౌత్ సమస్యపై టెక్నికల్‌గా పరిష్కరించేందుకు చెన్నైకి పంపించాం. అది వచ్చే 45 రోజుల్లో వస్తోంది, వచ్చిన తర్వాత సీ మౌత్‌ను కూడా పూర్తి చేస్తాం' అని మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి చెప్పారు.



Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com